ఈనాడు శ్రీకాకుళం

గురువారం 17 ఆగస్టు 2017 16 పేజీలు

చెక్కుల చిక్కులు!!



చేతికి చెక్కులొచ్చాయన్న ఆనందం కంటే ఆవేదనే వీరి కళ్లల్లో ఎక్కువగా కనిపిస్తోంది. వంశధార నిర్వాసిత గ్రామమైన కొత్తూరు మండలం ఇర పాడు యువతకు 'యూత్ ప్యాకేజీ' చెల్లింపులో తాత్సారం చేస్తున్నారని పలువురు ఆవేదన వ్యక్తం చేశారు. తమ గ్రామంలో దాదాపు 47 మందికి చెక్కులు ఇవ్వగా..కొన్నింటిని బ్యాంకులు అంగీకరించటం లేదన్నారు. చెక్కులపై రాసిన పేర్లలో తేడాలు ఉండటం వల్లే ఈ ఇబ్బందులని చెబుతున్నారు. తక్షణం తమ అసలు పేర్లతో ఇవ్వాలని కోరేందుకు పలువురు బుధవారం కలెక్టరేట్‌కు వచ్చారు.

– కలెక్టరేట్(శ్రీకాకుళం), న్యూస్‌టుడే

ప్రతిఘటన

అటు రైతులు...ఇటు పోలీసులు
వారి చేతిలో కర్రలు...వీరి చేతిలో లాఠీలు
పనులు అడ్డుకోవటానికి వారు
పనుల కొనసాగించాలనే లక్ష్యంతో వీరు
పోలాల్లోకి దిగిన ప్రజలు
వారిని అదుపులోకి తీసుకునేందుకు రంగంలోకి దిగిన బలగాలు
ఆపై...బురద నేలలో పరుగులు
తప్పించుకోవాలని కొందరు
వారిని పట్టుకునేందుకు ఇంకొందరు
ఈ క్రమంలో ఇరువర్గాల మధ్య వాదులాట..
ఓ సమయంలో రాళ్లుకూడా విసరటంతో...
క్రమంగా పరిస్థితి ఉద్రిక్తతకు దారి తీసింది
భారీగా వచ్చిన బలగాలు పలువురిని
అదుపులోకి తీసుకున్నాయి!

-ఇదీ వంశధార జలాశయం నిర్మాణ పనుల వద్ద బుధవారం నాటి పరిస్థితి. తమకు దక్కాల్సిన పరిహారం ఇచ్చిన తరువాతే పనులు చేసుకోవాలనే ప్రధాన డిమాండుతో నిర్వాసితులు ఆందోళన చేస్తున్నారు.

-న్యూస్‌టుడే, హిరమండలం

- 'వంశధార' జలాశయపనులను అడ్డుకున్న నిర్వాసితులు
- ఉద్రిక్తతకు దారితీసిన ఆందోళన
- పొలాల్లో...బురదలో పరుగులు
- ఓ దశలో మోహరించినట్లు...ఇరువర్గాలు
- ఆపై అదుపులోకి పరిస్థితి



పొలాల్లో పనులు అడ్డుకునేందుకు వచ్చిన స్థానికులు

-వివరాలు 6లో



పోలీసు బలగాల రాకతో పొలాల్లో పరుగులు పెడుతున్న స్థానికులు

కవిటి ఎంపీపీపై విచారణకు ఆదేశం



కిరణకుమారి

శ్రీకాకుళం నగరం, కవిటి, న్యూస్‌టుడే: కవిటి ఎంపీపీ బెందాళం కిరణకుమారిపై వచ్చిన ఫిర్యాదుల మేరకు విచారణ చేసి నివేదిక అందించాలని జిల్లా పరిషత్తు ముఖ్య కార్యనిర్వహణాధికారి బి.నగేష్‌ను ప్రభుత్వం ఆదేశించింది. ఈ మేరకు రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ నుంచి సీఈవోకు బుధవారం ఉత్తర్వులు జారీ అయ్యాయి. కిరణకుమారిపై ఆ మండలానికి చెందిన కొందరు పలు ఆరోపణలు చేస్తూ ప్రభుత్వానికి ఫిర్యాదు చేశారు. దీంతో ప్రభుత్వం విచారణ చేపట్టాలని నిర్ణయించింది. ఉత్తర్వులు వచ్చిన విషయం వాస్తవమేనని, సమగ్ర విచారణ చేసి నివేదిక అందించనున్నట్లు సీఈవో బి.నగేష్ తెలిపారు.

రసకందాయకంలో కవిటి రాజకీయం: 2014లో జరిగిన మండల పరిషత్ ఎన్నికల్లో తెదేపా స్పష్టమైన మెజార్టీ సాధించి ఎంపీపీ పీఠాన్ని కైవసం చేసుకుంది. మొత్తం 22 ఎంపీటీసీ స్థానాలకుగాను 14 చోట్ల జయకేతనం ఎగురవేసింది. ప్రతిపక్ష వైకాపా 4 స్థానాలు, స్వతంత్రులు మిగతా చోట్ల గెలుపొందారు. ఎంపీపీ పదవి కోసం బి.కిరణకుమారితోపాటు కరపాడు ఎంపీటీసీ సభ్యుడు భీమారావు తీవ్రంగా పోటీపడ్డారు. చివరకు పార్టీపెద్దలు జోక్యం చేసుకుని ఇరువురికి చెరో రెండున్నరేళ్లు (మిగతా 6వ పేజీలో)

ఇసుకాసురులపై కన్నెర్ర!

ఇసుకాసురుల ఆగడాలు సాగుతూనే ఉన్నాయి. అయితే అధికారులు ఈ సారి కాస్త కన్నెర్ర చేశారు. నరసన్నపేట మండలం పోతయ్యవలస వద్ద భారీగా నిల్వలు పట్టుకున్నారు. వాహనాలూ సీజ్ చేశారు. శ్మశానవాటిక వద్ద ఇసుక నిల్వలను చిత్రంలో చూడొచ్చు.

– న్యూస్‌టుడే, నరసన్నపేట - 3లో



ఎంత తేలిగ్గా చెప్తున్నారో!!



- వచ్చినప్పుడు...సొమ్ములిస్తారంట! • పనులు చేసినా పస్తులేనా!
- 60 రోజులుగా నిలిచిపోయిన చెల్లింపులు
- కార్యాలయాల చుట్టూ ఉపాధిహామీ వేతనదారుల ప్రదక్షిణలు

న్యూస్‌టుడే, రాజాం

ఆ...ఇస్తాం
మంజూరైనప్పుడు
తప్పక ఇచ్చేస్తాం...
నిధులు వచ్చినప్పుడు
ఖాతాలకు జమ చేసేస్తాం...
డబ్బులొచ్చినప్పుడు...

– ఇలా చెబితే ఎవరికైనా ఎలా ఉంటుంది. కాస్త ఆవేదన...కోపం...ఆగ్రహం...అసహనం తన్నుకొస్తాయి. కానీ...ఇవి అందాల్సిన వారంతా పేదలు. ఇలాంటి మాటలు వింటే వారి కడుపు మండిపోతుంది. ఎందుకంటే...ఉపాధి హామీ పనులు చేసి నెలలుగా వాటి కోసం కళ్లు కాయలు కాసేలా ఎదురు చూస్తున్నారు కనుక!!

వారంతా రెక్కాడితే గానీ డొక్కాడనివారు. మండుటెండల్లోనూ చెమటోడ్చారు. వేతనాలు అందుతాయి... అయిదు వేళ్లూ నోట్లోకి వెళ్తాయని ఆశించారు. రోజులు.. వారాలు..నెలలు గడిచిపోతున్నాయి. వేతనాల ఊసే లేదు. బకాయిలు పెరిగిపోతున్నా పట్టించుకునేవారు లేరు. కొన్ని కుటుంబాలకు పస్తులే గతి అవుతోందన్న ఆందోళన వ్యక్తమవుతోంది. వేతన బకాయిలు ఎప్పటికి విడుదలవుతాయో తెలియని పరిస్థితి నెలకొంది. నిధులు మంజూరైతే తప్ప తామేమీ చేయలేమని అధికారులు చేతులెత్తేస్తుండడంతో ఇక మాకు దిక్కెవరంటూ వారంతా (మిగతా 6వ పేజీలో)

మొత్తం బకాయిలు	వేతన రూపంలో	మెటీరియల్
రూ.36.02 కోట్లు	రూ. 34.87	రూ.1.15

బ్యాంకు ఉద్యోగుల ధర్నా

పాత శ్రీకాకుళం, న్యూస్‌టుడే: బ్యాంకుల విషయంలో కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న వ్యతిరేక విధానాలను నిరశిస్తూ బ్యాంకు సంఘాల సమాఖ్య(యూఎఫ్‌బీయూ) ఆధ్వర్యంలో బుధవారం సాయంత్రం నగరంలోని స్టేట్ బ్యాంక్ ప్రధాన కార్యాలయం వద్ద బ్యాంకు ఉద్యోగులు కొద్దిసేపు ధర్నా నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వ తీరును నిరశిస్తూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా యూఎఫ్‌బీయూ జిల్లా కన్వీనర్ కె.సిహచ్. వెంకటరమణ మాట్లాడుతూ బ్యాంకులను నిర్వీర్యం చేసే విధానాలకు వ్యతిరేకగా ఈ నెల 22న జరపతలపెట్టిన సమ్మెను విజయవంతం చేయాల్సిన బాధ్యత ప్రతి బ్యాంకు ఉద్యోగి, అధికారి పైనా ఉందన్నారు. ఆందోళనలో బ్యాంకు సంఘాల నాయకులు బి.శ్రీనివాసులు, కె.మోహనరావు, రాజేష్‌బాబు, రాంజీ, శ్రీనివాస్, రమేష్, కృష్ణంరాజు, తదితరులు పాల్గొన్నారు.

ఆదిత్య దర్శనం

★ అరసవల్లి శ్రీసూర్యనారాయణస్వామికి గురువారం తెల్లవారుజామున 5 గంటలకు సుప్రభాత సేవ అనంతరం ఉషఃకాలార్చన, మంత్రపుష్పం, బాలభోగం, నిత్యార్చనలు. ★ 6 గంటల నుంచి భక్తులకు సర్వదర్శనం ★ 7.30 నుంచి 11.30 గంటల వరకు అష్టోత్తర శతనామార్చన, సహస్ర నామార్చన ★ ఆలయ పరివార దేవతల్లో ఒకరైన కాలభైరవ స్వామికి ప్రత్యేక పూజలు, అర్చనలు ★ నవగ్రహ మంటపంలో నవగ్రహాలకు నిత్యార్చనతో పాటు గురుగ్రహానికి ప్రత్యేక పూజలు, అర్చనలు ★ మధ్యాహ్నం 12 గంటల నుంచి నిత్యాన్నదానం ★ ఒంటి గంట నుంచి స్వామికి మహారాజ భోగం. ★ మధ్యాహ్నం రెండు గంటల నుంచి 3.30 గంటల వరకు స్వామివారి పవళింపు సేవ ★ సాయంత్రం 6 గంటలకు మంత్రపుష్పం, మహా హారతి ★ రాత్రి 8 గంటలకు స్వామికి పవళింపు సేవ.

– న్యూస్‌టుడే, అరసవల్లి

ఏకీకృతం కాలేమా..!

- ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఉపాధ్యాయుల అభ్యర్థన
- రాష్ట్రపతి ఉత్తర్వులు పట్టించుకోని ప్రభుత్వం
- కాదంటే పోరుబాటేనని హెచ్చరిక

(న్యూస్‌టుడే– పలాస పట్టణం)

ఏకీకృత గంట మోగింది. ఈక్రమంలో నాలుగు దశాబ్దాల క్రితం రాష్ట్రపతి ఉత్తర్వుల మేరకు రాష్ట్రప్రభుత్వం రూపొందించిన ఉత్తర్వులలో లోకల్ క్యాడరైజేషన్ తమకు ఇచ్చినా ఇప్పటివరకూ ఆ ఫలాలు అందలేదని గిరిజన సంక్షేమశాఖ ఉపాధ్యాయులు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. ఇటీవల పంచాయతీరాజ్ ఉపాధ్యాయులకు లోకల్ క్యాడర్‌కు సంబంధించి రాష్ట్రపతి ఉత్తర్వులొచ్చాయి. దీని ఆధారంగా రాష్ట్రప్రభుత్వం సర్వీసు రూల్స్ రూపొందించనుంది. ఇందులోనైనా తమను ప్రభుత్వ విద్యాశాఖ పరిధిలోని ఉపాధ్యాయులతో సమానంగా పరిగణించాలని ప్రభుత్వ గిరిజన సంక్షేమశాఖ ఉపాధ్యాయులు కోరుతున్నారు. లేకుంటే ఉద్యమబాట పట్టేందుకు సిద్ధమవుతున్నారు. ఇటీవల రాష్ట్ర వ్యాప్తంగా ఐటీడీఏ కేంద్రాల వద్ద జరిగిన ధర్నాలో భాగంగా మన జిల్లాలోని సీతంపేటలో నిర్వహించిన కార్యక్రమంలో పెద్దఎత్తున ఉపాధ్యాయులు పాల్గొని నిరసన తెలిపారు.

సిక్కోలులో ఆశ్రమ పాఠశాలలు

- ★ మొత్తం ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలు: **47**
- ★ ఇక్కడి విద్యార్థులు: **10,114**
- ★ ప్రభుత్వ గిరిజన సంక్షేమ ప్రాథమిక పాఠశాలలు: **222**
- ★ వీటిలో విద్యార్థులు: **3,490**
- ★ మొత్తం ఉపాధ్యాయులు: **810**

1975లో రాష్ట్రపతి ఉత్తర్వుల ప్రకారం రాష్ట్రప్రభుత్వం విద్యాశాఖ, గిరిజన సంక్షేమశాఖ ఉపాధ్యాయులకు లోకల్ క్యాడర్ ఉత్తర్వులు జారీచేసింది. ఆనేపథ్యంలో పంచాయతీరాజ్ ఉపాధ్యాయులకు మాత్రం ఇందులో స్థానం కల్పించలేదు. అదేవిషయం 15 ఏళ్లుగా న్యాయస్థానంలో ఉండగా, గతేడాదే దానిపై సుప్రీంకోర్టు తీర్పు వెలువరించింది. ఆప్రకారం 1975 రాష్ట్రపతి ఉత్తర్వుల ఆధారంగా ప్రభుత్వ ఉపాధ్యాయులకు అనుకూలంగా తీర్పు ఇస్తూనే, పంచాయతీరాజ్ ఉపాధ్యాయులకు ఉద్యోగోన్నతుల విషయమై చొరవ తీసుకోవలసిన బాధ్యత రాష్ట్రప్రభుత్వానికి ఉందని తీర్పు ఇచ్చింది. ఈనేపథ్యంలోనే ఇటీవల పంచాయతీరాజ్ ఉపాధ్యాయులకు లోకల్ క్యాడరైజేషన్ విషయమై రాష్ట్రపతి ఉత్తర్వులు వెలువడ్డాయి. ఈ ఉత్తర్వుల ఆధారంగా రాష్ట్రప్రభుత్వం పంచాయతీరాజ్ ఉపాధ్యాయులకు లోకల్ క్యాడర్ ఉత్తర్వులను వెలువరించింది. అయితే ఈవిషయంలో ఇప్పటివరకూ తమకు ఎలాంటి ఫలాలు అందలేదని గిరిజన సంక్షేమశాఖ ఉపాధ్యాయులు వాపోతున్నారు.



సీతంపేటలో ఇటీవల గిరిజన సంక్షేమశాఖ ఉపాధ్యాయుల ధర్నా (దాచినచిత్రం)

వెల్లడైన ఉత్తర్వులివి....

★ 2-2-1988లో రాష్ట్రప్రభుత్వ ఉత్తర్వు 32 ప్రకారం ప్రభుత్వ సంస్థ అంటే విద్యాశాఖ, సాంఘిక సంక్షేమ, గిరిజన సంక్షేమశాఖ అని, ప్రభుత్వ ఉపాధ్యాయుడు అంటే విద్యాశాఖ, సాంఘిక సంక్షేమ గిరిజన సంక్షేమశాఖ ఉపాధ్యాయుడు అని పేర్కొంది. ★ 2005లో గిరిజన సలహామండలి, ఏకీకృత సర్వీసు నిబంధనలలో ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఉపాధ్యాయులకు స్థానం కల్పించాలని తీర్మానించింది. దానికి అప్పటి ముఖ్యమంత్రి ఆమోదం తెలిపారు. ★ ఒకే నామ్నీకరణ, ఒకే క్యాడర్, ఒకే జీతం స్కేలు, ఒకే రిక్రూట్‌మెంట్ విధానంలో నియామకమైన వారందరికీ ఒకేవిధమైన సర్వీసు నిబంధనలు ఉండాలని సుప్రీం కోర్టు గతేడాది స్పష్టంచేసింది. ★ ప్రభుత్వ ఉపాధ్యాయులతో సమాన అర్హతలు కలిగిన గిరిజన సంక్షేమశాఖ ఉపాధ్యాయులకు వారితో సమానంగా ఉద్యోగోన్నతులు కల్పించాలని గిరిజన సంక్షేమశాఖ విద్యాశాఖకు పలుమార్లు లేఖల ద్వారా తెలియజేసింది. ★ పై ఉత్తర్వుల ప్రకారం 1975 నుంచి నేటివరకూ గిరిజన సంక్షేమ ఉపాధ్యాయులు ప్రభుత్వ ఉపాధ్యాయులు అయినా విద్యాశాఖ ఉపాధ్యాయులతో సమానంగా ఎలాంటి ఉద్యోగోన్నతులు లభించలేదు.

గిరిజన సంక్షేమశాఖ ఉపాధ్యాయుడంటే ప్రభుత్వ ఉపాధ్యాయుడే


కొత్తగా ఏర్పడనున్న నిబంధనలలో గిరిజన సంక్షేమశాఖ ఉపాధ్యాయులను కలిపితే మాకు ఎలాంటి అభ్యంతరాలు ఉండవు. ఎందుకంటే 1988లో రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వు 32 ప్రకారం ప్రభుత్వ సంస్థ అంటే విద్యాశాఖ, గిరిజన సంక్షేమశాఖ అని ప్రభుత్వ ఉపాధ్యాయుడు అంటే విద్యాశాఖ, గిరిజన సంక్షేమశాఖ ఉపాధ్యాయుడు అని పేర్కొంది. దీనిప్రకారం గిరిజన సంక్షేమశాఖ ఉపాధ్యాయులంటే ప్రభుత్వ ఉపాధ్యాయులేనని స్పష్టమవుతోంది. రానున్న ఉత్తర్వులలో గిరిజన సంక్షేమశాఖ ఉపాధ్యాయులకు ప్రభుత్వ ఉపాధ్యాయులుగా పేర్కొనాలి.

– వి.మల్లయ్య, ప్రధానోపాధ్యాయుడు, ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాల, జయపురం, నందిగాం మండలం.

ప్రభుత్వం సానుకూలంగా వ్యవహరించాలి

గిరిజన సంక్షేమ ఉపాధ్యాయులంటే ప్రభుత్వ ఉపాధ్యాయులే. గిరిజన సంక్షేమ పాఠశాలలంటే ప్రభుత్వ పాఠశాలలే అని ప్రభుత్వ ఉత్తర్వులు చెబుతున్నాయి. ప్రభుత్వ ఉపాధ్యాయులతో సమానంగా ఒకే పద్దు కింద జీతాలు పొందుతున్నారు. దీనిపై గిరిజన సంక్షేమశాఖ కమిషనరేట్, ఆ శాఖ ముఖ్య కార్యదర్శి నుంచి ప్రభుత్వానికి ఎన్ని దస్త్రాలు పంపినా ఇంకా గిరిజన సంక్షేమశాఖ ఉపాధ్యాయులు అన్యాయానికి గురవుతున్నారు. ఇప్పటికే ఏకీకృత సర్వీసు నిబంధనల విడుదల చాలా ఆలస్యమైంది. దీనిపై మళ్లీ న్యాయస్థానాన్ని ఆశ్రయించే అవసరం లేకుండా ప్రభుత్వం మావిషయంలో సానుకూలంగా వ్యవహరించాల్సిన అవసరముంది.

– జి.రామ్మోహనరావు, అధ్యక్షుడు, ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఉపాధ్యాయుల రాష్ట్ర సంయుక్త కార్యాచరణ కమిటీ



నిరుపేదల జీవితాల్లో 'చంద్రన్న' వెలుగులు

- జిల్లాలో 12,59,532 మంది బీమాలో నమోదు
- ఇప్పటివరకు 3,126 మందికి రూ.17.77 కోట్ల సాయం

సరుబుజ్జిలి, న్యూస్‌టుడే: రాష్ట్ర ప్రభుత్వం నిరుపేద కుటుంబాల ఆసరా కోసం ప్రవేశపెట్టిన చంద్రన్న బీమా పథకం ఎన్నో కుటుంబాలకు ప్రయోజనం కల్పిస్తోంది. పేద కుటుంబాలను కష్టకాలంలో ఆదుకొని అండగా నిలిచేందుకు గాను ప్రభుత్వం ఈ పథకాన్ని గతేడాది అక్టోబరు 2వ తేదీన ప్రవేశపెట్టింది. గతంలో నిరుపేదలు ఎవరైనా మృతి చెందితే ఆపద్బంధు పథకం ద్వారా సహాయం పొందేందుకు అధికారులు, నాయకుల చుట్టూ తిరుగుతూ లబ్ధి పొందలేక ఇబ్బందులు ఎదుర్కొనేవారు. ప్రస్తుతం అటువంటి ఇబ్బందులు ఎదురుకాకుండా ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రవేశపెట్టి పగడ్బందీగా అమలు పరచడం ద్వారా నిరుపేదలకు లబ్ధి చేకూరుస్తుంది. చంద్రన్న బీమా పథకం ఎందరినో ఆదుకుంటోంది. గతంలో నిరుపేదలు ఎవరైనా మృతి చెందితే ఆపద్బంధు పథకం ద్వారా సాయం కోసం ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ, రాజకీయ నాయకుల చుట్టూ తిరిగి లబ్ధి పొందేందుకు అవస్థలు పడేవారు. అయితే నిరుపేద కుటుంబాలను ఆదుకునేందుకు ప్రభుత్వం గతేడాది అక్టోబరు 2 నుంచి చంద్రన్న బీమా పథకాన్ని అమల్లోకి తెచ్చింది. 15 రూపాయలు చెల్లించి ఎవరైనా ప్రమాదవశాత్తు చనిపోతే వారికి 45 రోజుల లోపు నేరుగా ఇంటికే రూ.5 లక్షల బీమా ఇవ్వనున్నారు. అలాగే సహజ మరణం పొందితే రూ.30 వేలు ఇస్తారు. నిరుపేద కుటుంబాలు అత్యధికంగా చంద్రన్న బీమాలో నమోదై ఉండటం విశేషం. ఈ పథకంలో చేరిన తరవాత ఎవరైనా చనిపోతే ముందుగా అంత్యక్రియలకు రూ.5 వేలు ఇవ్వనున్నారు. అలాగే ఈ పథకంలో నమోదైన కుటుంబాలలోని పిల్లలు 9, 10, ఇంటర్, ఐటీఐ చదువుతుంటే ఏడాదికి రూ.1,200 ఉపకార వేతనాన్ని ప్రభుత్వం అందిస్తుంది. నిరుపేదలు ధీమాగా జీవించేందుకు ఈ పథకం దోహదపడుతోందని పలువురు పేర్కొంటున్నారు.

జిల్లాలోని 38 మండలాల్లో చంద్రన్న బీమా యోజనలో గతేడాది అక్టోబర్ 2 నుంచి ఇప్పటి వరకు 12,59,532 మంది నమోదు అయ్యారు. ఇప్పటివరకు ప్రమాదవశాత్తుగా 431 మంది, సహజ మరణంగా 3,470 మంది, అంగవైకల్యం చెందిన వారు 14 మంది వెరసి 3,915 మంది చనిపోగా ప్రభుత్వం సిఫార సుతో 3,126 మందికి రూ.17,77,80,000 నగదును చెల్లించారు. ప్రమాదవశాత్తు చనిపోయిన కుటుంబాలకు రూ.5 లక్షల చొప్పున నగదు చెల్లింపులు జరుగుతున్నాయి. ప్రమాదంలో కుటుంబ యజమాని చనిపోయిన తరవాత ఎన్నో కుటుంబాలు రోడ్డున పడిన సందర్భాలు ఉన్నాయి. చంద్రన్న బీమా అలాంటి కుటుంబాలకు ఎంతో ఉపయోగపడుతుంది.

అర్హతలివే...

18 నుంచి 70 ఏళ్ల వయసు లోబడి ఉన్న కార్మికులు ఈ పథకంలో చేరడానికి అర్హులు, ఇందులో ముఖ్యంగా ఆధార్ కార్డుతో అనుసంధానమై ఉంటుంది. దీనిలో చేరేందుకు తప్పనిసరిగా ఆధార్ కార్డు కావాలి. రేషన్ కార్డుతో పాటు బ్యాంకు పాస్‌పుస్తకం అవసరం. ఈ పథకంలో చేరిన వారు ఏడాదికి చెల్లించాల్సిన ప్రీమియం రూ.15 మాత్రమే.

రూ.5 లక్షల సాయం

ఈ పథకంలో చేరిన వారు ప్రమాదంలో మరణిస్తే రూ.5 లక్షలు అందజేస్తారు. పాక్షిక అంగవైకల్యానికి గురైతే 3,62,500 రూపాయలు, పూర్తిగా అంగవైకల్యం అయితే రూ.5 లక్షలు అందజేస్తారు. సహజ మరణానికి కూడా సాయం అందజేస్తున్నారు. 18 నుంచి 59 ఏళ్లలోపు వారు సహజ మరణం పొందితే రూ.30 వేలు ఇస్తారు.

జిల్లాలో కొన్ని మండలాల వివరాలు ఇలా ఉన్నాయి

మండలం	చంద్రన్న బీమాలో పథకంలో నమోదు	సాధారణ మృతులు	ప్రమాదవశాత్తు మృతులు	మొత్తం సంఖ్య
సరుబుజ్జిలి	13,948	18	4	22
కంచిలి	30,826	63	20	83
ఇచ్ఛాపురం	20,514	45	5	50
నందిగాం	29,455	65	9	74
పాతపట్నం	29,285	81	10	91
కొత్తూరు	31,932	96	10	106
సంతకవిటి	31,372	68	17	85
నరసన్నపేట	34,678	85	13	98

క్లెయిమ్ ఎలా చేయాలి

ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయినట్లయితే గంటలోగా సమీపంలోని వెలుగు కార్యాలయ సిబ్బందికి, గ్రూపు సభ్యులకు లేదా చంద్రన్న బీమా పథకం కాల్ సెంటర్‌కు ఫోన్ ద్వారా కచ్చితమైన సమాచారం అందజేయాలి. కాల్ సెంటర్ నుంచి అందిన సమాచారంతో సంబంధిత బీమా మిత్ర దహన క్రియలకు తక్షణమే రూ.5 వేలు అందజేస్తారు. క్లెయిమ్ చేసేందుకు మరణ ధ్రువీకరణ పత్రం, నామినీ ఆధార్ కార్డు, బ్యాంకు అకౌంట్ పాస్‌పుస్తకం కావాలి.

- **సరుబుజ్జిలి మండలంలోని** విజయరాంపురం గ్రామానికి చెందిన సూర రమణ 5.12.2016న చెరువులో పడి ప్రమాదవశాత్తు మృతి చెందగా భార్య లక్ష్మికి రూ.5 లక్షల నగదును అందజేశారు. ఈ సొమ్మును తన కుమార్తెలు ఇద్దరు పేరున చెరో రూ.2 లక్షలు చొప్పున బ్యాంకులో డిపాజిట్ చేసుకొని మిగిలిన డబ్బులు తన భర్త చేసిన అప్పులు తీర్చుకుని సంతోషంగా ఉంది.
- **సరుబుజ్జిలి మండలం** మతలబుపేట గ్రామానికి చెందిన కొమనాపల్లి భూదేశ్ 2017 జూన్ 16న సహజ మరణం చెందాడు. ఇతని భార్య వజ్రానకు ప్రభుత్వం తరఫున రూ.30 వేల చెక్కును ప్రభుత్వ విప్ కూన రవికుమార్ చేతుల మీదుగా అందజేశారు.
- **పొందూరు మండలంలో** రాపాక గ్రామానికి చెందిన టి.అశ్వద్ధామ ఈ ఏడాది జనవరి నెలలో రోడ్డు ప్రమాదంలో రేగిడి ఆమదాలవలస వద్ద మృతి చెందాడు. తన తండ్రి పోలిపల్లికి రూ.5 లక్షల ప్రమాద బీమా చెక్కును అందజేశారు.

అర్హులను చంద్రన్న బీమాలో చేర్చుతున్నాం

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన చంద్రన్న బీమా పథకం ప్రజలకు ఓ వరంలాంటిది. అర్హులను ఈ పథకంలో చేర్చుతున్నాం. ఇందులో ఇప్పటివరకు చేరని వారుంటే ఆగస్టు నెల తరవాత కొత్తగా మరలా పథకంలో చేర్చుకుంటాం. ప్రమాదంలో లేదా సహజ మరణంగా మృతి చెందినప్పుడు వారికి సంబంధించిన వివరాలను కచ్చితంగా కాల్ సెంటర్‌కు లేదా అందుబాటులో ఉన్న బీమా మిత్రకు తప్పనిసరిగా అందజేయాలి. ఈ పథకం కింద వచ్చే డబ్బులను మృతుడు నామినీకి అందజేస్తాం. ఈ అవకాశాన్ని ప్రజలు వినియోగించుకోవాలి.

-జి.సీతారామయ్య, సామాజిక భద్రతా విభాగం, జిల్లా ప్రాజెక్టు మేనేజర్, శ్రీకాకుళం

తప్పిన పెను ప్రమాదం


భవనం కూలిన సమయంలో పక్కనే ఉన్న విద్యార్థులు

జి.సిగడాం, న్యూస్‌టుడే: నిద్దాం పంచాయతీ అద్వాంనపేట ప్రాథమిక పాఠశాల ఆవరణలో శిథిలమైన పాఠశాల తరగతి భవనం బుధవారం ఉదయం కుప్పకూలిపోయింది. ఆ సమయంలో పాఠశాల విద్యార్థులు ప్రార్థన చేస్తున్నారు. విద్యార్థులకు ఎటువంటి ప్రమాదం జరగకపోవడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. ఆ భవనంలో తరగతులు నిర్వహించకపోయినా అక్కడకు విద్యార్థులు చదువుకునేందుకు వెళ్తుంటారు. ఆ రోజు ప్రార్థన సమయం కావడంతో ఎవరూ వెళ్లలేదు. లేకుంటే పెద్ద ప్రమాదమే జరిగుండేదని ఉపాధ్యాయులు తెలిపారు. భవనం శిథిలావస్థకు చేరుకుందని పలుమార్లు విద్యాశాఖ అధికారులకు విన్నవించుకున్న పట్టించుకోలేదని గ్రామస్థులు చెబుతున్నారు. ఇప్పటికైనా విద్యాశాఖాధికారులు స్పందించి కూలిన భవన శిథిలాలను తొలగించి కొత్త భవనం మంజూరుచేసి నిర్మాణం చేపట్టాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

వ్యక్తి ఆత్మహత్య

అరసవల్లి, న్యూస్‌టుడే: నగరంలో ఆదిత్యనగర్ కాలనీలో నివాసం ఉంటున్న పొలాకి జనార్దనరావు(51) అనే వ్యక్తి పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నట్లు రిమ్స్ అవుట్ పోస్టు పోలీసులు తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఆటో నడుపుకుంటూ జీవనం సాగించేవాడు. భార్య లక్ష్మితో గత కొద్ది కాలంగా తగాదాలు పడుతుండేవాడు. 20 రోజుల కిందట కుతూరు సౌజన్యతో పాటు ఆమె ఎక్కడికో వెళ్లిపోయింది. దీంతో మనస్థాపానికి గురైన అతడు బుధవారం ఇంట్లో ఎవరూ లేని సమయంలో పురుగుల మందు తాగాడు. విజయనగరంలో ఉంటున్న అతని అన్నయ్య త్రినాథరావు వచ్చి చూసేసరికి పడిపోయి ఉన్నాడు. వెంటనే రిమ్స్‌కు తరలించగా అక్కడే చికిత్స పొందుతూ మృతి చెందాడు. అతనికి ఇద్దరు ఆడపిల్లలు ఉన్నారు. పెద్ద కూతురు రాగవికి వివాహం కాగా, రెండో కూతురు సౌజన్య డిగ్రీ చదువుతోంది. రూరల్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

రాష్ట్రస్థాయి పోటీలకు జిల్లా జట్టు పయనం

బలగ (శ్రీకాకుళం), న్యూస్‌టుడే: ఈ నెల 18 నుంచి 20వ తేదీ వరకు కడప జిల్లా జమ్మలమడుగులో జరగనున్న రాష్ట్ర స్థాయి బేస్‌బాల్ పోటీల్లో పాల్గొనేందుకు జిల్లా జట్టు సభ్యులు బుధవారం స్థానిక కోడి రామ్మూర్తి క్రీడా మైదానం నుంచి పయనమయ్యారు. క్రీడాకారులను అసోసియేషన్ ప్రతినిధులు కె.బాస్కర్, జోగినాయుడు, వేణుగోపాలం, రవికుమార్, డీఎస్‌డీవో బి.శ్రీనివాస్‌కుమార్‌లు అభినందించారు. బాల, బాలికల విభాగంలో ఈ పోటీలు జరగనున్నాయని వారు తెలిపారు


రాష్ట్ర స్థాయి పోటీలకు పయనమైన జిల్లా క్రీడాకారులు

చికెన్ ధరలు

బ్రాయిలర్ (బ్యాగ్) లైవ్: 85; డ్రెస్డ్: 125; స్కిన్‌లెస్: 145; వెన్‌కాబ్: లైవ్: 87; డ్రెస్డ్: 122; స్కిన్‌లెస్: 144, సుగుణ: లైవ్ 90; డ్రెస్డ్: 131; స్కిన్‌లెస్: 153.

నిబంధనలకు పాతర

- యథేచ్ఛగా ఇసుక అక్రమ రవాణా
- పోతయ్యవలస కేంద్రంగా తవ్వకాలు
- అధికారుల ఆకస్మిక దాడులు
- జేసీబీతో పాటు నాలుగు లారీలు సీజ్


ఇసుక అక్రమ రవాణాపై ఆరా తీస్తున్న అధికారులు

పోతయ్యవలస(నరసన్నపేట), న్యూస్‌టుడే: ఇసుక అక్రమ రవాణాపై ప్రభుత్వం ఎన్ని హెచ్చరికలు చేసినా దళారులు తమకేమీ పట్టనట్లు వ్యవహరిస్తున్నారు. నిబంధనల్ని ఇసుకలో పాతరేసి యథేచ్ఛగా అక్రమ రవాణా కొనసాగిస్తున్నారు. పోతయ్యవలస గ్రామం పరిసరాలు ఇసుక అక్రమ రవాణాకు కేంద్రంగా మారాయి. పట్టపగలే లారీల్లో ఇసుక తరలిస్తుండగా బుధవారం రెవెన్యూ, పోలీసు, పంచాయతీరాజ్ శాఖ అధికారులు సంయుక్తంగా దాడులు చేశారు. ఒక జేసీబీతో పాటు నాలుగు లారీలు సీజ్ చేశారు.

దాడులు చేశారిలా..

ముందస్తు సమాచారం మేరకు బుధవారం ఉదయం పోతయ్యవలస వద్ద అధికారులు నిఘా ఉంచారు. అదే సమయంలో పోతయ్యవలస ఇసుక రేవు సమీపంలోంచి వస్తున్న రెండు ట్రాక్టర్లతో పాటు అక్రమంగా ఇసుక నిల్వలు చేసిన ప్రాంతంలో ఒక జేసీబీ, నాలుగు లారీలను గుర్తించారు. వాహనాలను కదలనీయకుండా అధికారులు, సిబ్బంది చుట్టుముట్టారు. ఈక్రమంలో చాకచక్యంగా వ్యవహరించిన జేసీబీ డ్రైవర్ వాహనాన్ని జీడితోటల్లోని రహస్య ప్రాంతంలో వదిలి పరారయ్యాడు. కొద్దిసేపటికి పోతయ్యవలస గ్రామానికి తహసీల్దార్ జల్లేపల్లి రామారావు, ఎంపీడీఓ విద్యాసాగర్, సీఐ పైడపునాయుడు తదితరులు ఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు.


స్వాధీనం చేసుకున్న లారీలు

పకడ్బందీగా రవాణా: గ్రామ శివార్లలోని శ్మశానవాటిక ప్రాంతంలో పెద్దఎత్తున ఇసుక రాసుల నిల్వలు ఉన్నాయి. జీడి తోటల్లోంచి పక్కా రహదారులు నిర్మించి పకడ్బందీగా ఇసుకను తరలిస్తున్నారు. చాలా రోజులుగా ఇసుక దందా సాగుతోందని అధికారులు గుర్తించారు. సంబంధిత అధికారులు ఉదాసీనంగా వ్యవహరించడం వల్లే ఈ పరిస్థితి తలెత్తిందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. పోతయ్యవలసతో పాటు గోపాలపెంట, బుచ్చిపేట, లుకలాం తదితర రేవుల వద్ద ఇసుక అక్రమ రవాణా జోరుగా సాగుతున్నట్లు సమాచారం. తహసీల్దార్ జల్లేపల్లి రామారావు, రెవెన్యూ పరిశీలకుడు వెంకునాయుడు, వీఆర్వో విశ్వేశ్వరరావు, పంచాయతీ కార్యదర్శి ఎస్. చిన్నారావు తదితరులు ఉన్నారు.

ఇచ్ఛాపురం

తెరపై సినిమాలు

★ ఇచ్ఛాపురం : ఎల్‌మాక్స్ సినిమా (శ్రీమణికంఠ), జయజానకి నాయక, పూర్ణ - నేనే రాజు నేనే మంత్రి ★ సోంపేట : శ్రీనివాస - నేనే రాజు నేనే మంత్రి, శివ - లై ★ కవిటి : మహాలక్ష్మి - నేనే రాజు నేనే మంత్రి, అశోక్ - లై

–న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం

ఇన్‌ఛార్జి తహసీల్దార్‌గా శ్రీనివాసరావు

సోంపేట, న్యూస్‌టుడే: సోంపేట ఇన్‌ఛార్జి తహసీల్దార్‌గా ఆర్.శ్రీనివాసరావుని నియమిస్తూ టెక్కలి రెవెన్యూ డివిజనల్ అధికారి ఉత్తర్వులు జారీ చేశారు. తహసీల్దార్ గోపాలరత్నం సెలవుపై వెళ్లడంతో ఆయన స్థానంలో పూర్తిస్థాయి బాధ్యతలు శ్రీనివాసరావుకి అప్పగించారు.

ఉత్తరాంధ్ర ఉద్యమ కెరటం గౌతు లచ్చన్న



సోంపేటలో లచ్చన్నకు నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే అశోక్, ఇతర ప్రముఖులు

సోంపేట, న్యూస్‌టుడే: స్వాతంత్ర్య సమరంలో ప్రధాన పాత్ర పోషించడంతో పాటు బలహీనవర్గాల హక్కుల రక్షణలో రాజీ లేని పోరు జరిపిన ఉత్తరాంధ్ర ఉద్యమకెరటం సర్దార్ గౌతు లచ్చన్న అని ఆయన ఆశయసాధన కోసం యువత పాటుపడాలని ఇచ్ఛాపురం ఎమ్మెల్యే డాక్టర్ బెందాళం అశోక్ పేర్కొన్నారు. గౌతు లచ్చన్న జయంతి సందర్భంగా బుధవారం సోంపేట సర్దార్ ఘాట్‌లో జరిగిన కార్యక్రమంలో ఆయనతో పాటు ఎంపీపీ చిత్రాడ శ్రీనివాసరావు, జడ్పీటీసీ సూరాడ చంద్రమోహన్, మండల పార్టీ అధ్యక్షుడు ఎం.నాగేశ్వరరావు, సర్పంచి చిత్రాడ నాగరత్నంశేఖర్, తెదేపా నాయకులు వాసుపల్లి కృష్ణారావు, బి.కేశవరావు, బి.బాబూరావు, డి.పాపారావు, పంచాయతీ ఈవో జ్యోతిరెడ్డి, ఇతర సిబ్బంది లచ్చన్న విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

లచ్చన్న ఆశయ సాధనతోనే..

బారువ (సోంపేట), న్యూస్‌టుడే: బారువలో పుట్టి ఉద్యమాలతో జాతీయస్థాయిలో గుర్తింపుపొందిన సర్దార్ గౌతు లచ్చన్న అడుగుజాడల్లో నడవాలని పలువురు వక్తలు పిలుపునిచ్చారు. బారువలో లచ్చన్న జయంతి కార్యక్రమం తెదేపా నాయకుడు మద్దు గురుమూర్తి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఆయనతో పాటు పంచాయతీ ప్రముఖులు న్యాయవాది కాళ్ల రాజేశ్వరరావు, సానా రాజేష్‌ఖన్నా, పి.లోకనాధం, దున్న సత్యం, సంపత్ తదితరులు లచ్చన్న విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

లచ్చన్న ఆశయసాధనకు కృషి

దూగానపుట్టుగ (కవిటి) న్యూస్‌టుడే : లచ్చన్న ఆశయ సాధనకు సమష్టిగా కృషి చేయాలని వక్తలు పేర్కొన్నారు. దివంగత సర్దార్ గౌతు లచ్చన్న 108వ జయంతి వేడుకలను బుధవారం దూగానపుట్టుగలో ఘనంగా నిర్వహించారు. మాజీ జడ్పీటీసీ సభ్యులు పి.కృష్ణారావు, సర్పంచి ఎం.కృష్ణారావు, గ్రామపెద్దలు డి.కృష్ణారావు, బి.ఢిల్లేశ్వరరావు, టి.హేమారావు, డి.శేషగిరి స్వాతంత్ర సమరయోధుడిగా, ప్రతిపక్ష నేతగా రైతుల పక్షాన పోరాడిన నాయకుడిగా లచ్చన్న చెరగని ముద్రవేశారని నివాళులర్పించారు.

విలువలు, సిద్ధాంతపర రాజకీయాలు లచ్చన్న సొంతం

సోంపేట, న్యూస్‌టుడే: విలువలు, సిద్ధాంతపరమైన రాజకీయాల కోసం చివరివరకు రాజీపడని నైజం సర్దార్ గౌతు లచ్చన్న సొంతమని స్వాతంత్ర్య ఉద్యమంతో పాటు అనంతరం జరిగిన పరిణామాలతో జాతీయస్థాయిలో గుర్తింపు



రాజపురంలో లచ్చన్న విగ్రహానికి పూలమాలలు వేస్తున్న దృశ్యం



సర్దార్‌కు నివాళులర్పిస్తున్న పలాస ఎమ్మెల్యే శివాజీ, ఇతర ప్రముఖులు

పొందిన ఆయన అడుగుజాడల్లో నడుస్తూ ప్రజాజీవితంలో కొనసాగుతున్నామని పలాస ఎమ్మెల్యే గౌతు శ్యామసుందర శివాజీ పేర్కొన్నారు. సర్దార్ గౌతు లచ్చన్న జయంతి సందర్భంగా బుధవారం ఉదయం ఆయన సర్దార్ ఘాట్ వద్దకు వెళ్లి ప్రత్యేక కార్యక్రమాల్లో పాల్గొన్నారు. శివాజీతో పాటు మాజీ ఎంపీపీ గౌతు విజయలక్ష్మి, ఇతర ప్రముఖులు లచ్చన్న విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ చిత్రాడ శ్రీనివాసరావు, జడ్పీటీసీ సూరాడ చంద్రమోహన్, సర్పంచి చిత్రాడ నాగరత్నంశేఖర్, తెదేపా నాయకులు చిట్టిబాబు, జోగిపల్లి దానయ్య, పొందూరు రాజు, బీన ఆనంద్, బీన ఈశ్వరరావు, రాఘవదాసు, ఎం.రాజు, గోవింద్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రాజపురం (కవిటిగ్రామీణం) న్యూస్‌టుడే : బడుగు, బలహీనవర్గాల నేత సర్దార్ గౌతులచ్చన్న అని వక్తలు కొనియాడారు. రాజపురంలో బుధవారం సర్దార్ గౌతు లచ్చన్న జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. లచ్చన్న విగ్రహానికి క్షీరాభిషేకం చేసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు బి.హేమాచలం, ఎం.ఆదినారాయణ, ఎ.జగ్గారావు, చిన్నప్పన్న, వాసు దేవ్, నీలద్రి తదితరులు పాల్గొని స్వాతంత్ర్యోద్యమంలో లచ్చన్న సేవలు కొనియాడారు.

అభివృద్ధి పనులకు భూమిపూజ



కొబ్బరికాయకొట్టి పనులు ప్రారంభిస్తున్న పురాధ్యక్షురాలు రాజలక్ష్మి

ఇచ్ఛాపురం, న్యూస్‌టుడే: ఇచ్ఛాపురం పురపాలకసంఘ పరిధి 17వ వార్డులోని సంతపేటలో రూ.5.90లక్షలతో అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు పురాధ్యక్షురాలు పిలక రాజలక్ష్మి పేర్కొన్నారు. బుధవారం సంతపేటలో సిమెంటు రోడ్డు, కాలువ నిర్మాణానికి భూమిపూజ చేశారు. 140 మీటర్ల పొడవున రోడ్డు, 200 మీటర్ల పొడవున మురుగుకాలువ నిర్మాణం చేపడుతున్నారు. ఈ కార్యక్రమంలో కమిషనరు పి.రవిబాబు, వార్డుకౌన్సిలర్ ఎం.రాజేశ్వరి, వెంకటరెడ్డి, గుజ్జు నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పనులు వేగవంతం చేయాలి



కవిటిలో వీడియో కాన్ఫరెన్స్‌కు హాజరైన అధికారులు

కవిటిగ్రామీణం, న్యూస్‌టుడే : ఉపాధి హామీ పథకంలో అభివృద్ధి పనులు వేగవంతం చేయాలని పీడీ హెచ్.కూర్మారావు వీడియో కాన్ఫరెన్స్‌లో అధికారులకు ఆదేశించారు. పనుల ప్రణాళికలు, వేతనాలు అందజేతలో ఇబ్బందులు, కూలీల ఆధార్ అనుసంధానం, వర్మీకంపోస్టు, ఎన్టీఆర్ జలసిరి, వనమహోత్సవం వంటి అంశాలలో దిశానిర్ధేశం చేశారు. అనంతరం కవిటి ఎంపీడీవో కార్యాలయంలో ఉపాధి సిబ్బందితో సమావేశం నిర్వహించి ఈవోపీఆర్డీ సుదర్శనరావు పథకాల అమలుపై సూచనలు చేశారు.

సమష్టి కృషితోనే స్వచ్ఛకవిటి

కవిటి, న్యూస్‌టుడే : అందరూ సహకరిస్తేనే స్వచ్ఛ కవిటి సాధ్యమవుతుందని కవిటి మేజర్ పంచాయతీ సర్పంచి పి.శేఖర్ అన్నారు. రూ.50వేలు 14వ ఆర్థికసంఘం నిధులతో కొనుగోలు చేసిన 2 రిక్షాలను బుధవారం సర్పంచి శేఖర్ పారిశుధ్య కార్మికులకు అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీ ఇంటికి ఒక బుట్ట అందజేయనున్నామని అందులోనే చెత్తంతా వేయాలని కోరారు. ఇ.ఒ.పి.ఆర్.డి. సుదర్శనరావు తదితరులు పాల్గొన్నారు.



రిక్షాలను ప్రారంభిస్తున్న సర్పంచి శేఖర్

ఉద్దానాన్ని ప్రయోగశాలగా భావిస్తున్నారా ?

భాజపా నాయకుల ప్రశ్న



మాట్లాడుతున్న భాజపా నేత వెంకటేశ్వరరావు

కవిటి, న్యూస్‌టుడే : ఉద్దానాన్ని ప్రయోగశాలగా భావిస్తున్నారా...? సర్వేల పేరుతో ఎవరికి ఇష్టమొచ్చినట్లు వారు వైద్య నివేదికలు బహిర్గతం చేయడం ఎంతవరకు సమంజసమని భాజపా జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.వెంకటేశ్వరరావు ప్రశ్నించారు. ఉద్దానం కిడ్నీ వ్యాధులపై ఆంధ్రా విశ్వవిద్యాలయం సైన్స్ కళాశాల ప్రధానాచార్యులు ఆచార్య బాబు ఇటీవల వెల్లడించిన నివేదికపై భాజపా నాయకులు తీవ్ర అభ్యంతరం వ్యక్తంచేస్తూ బుధవారం ప్రగడపుట్టుగలో విలేకర్లతో మాట్లాడారు. అసలు ఆచార్య బాబు అతని బృందం ఎప్పుడు ఈ ప్రాంతంలో పర్యటించారో, ఎవరెవరిని కలసి మాట్లాడారో చెప్పాలని డిమాండు చేశారు. ప్రభుత్వ సాయం పరిమితంగా అందుతున్నా, మనోనిబ్బరంతో జీవిస్తున్న ఉద్దానం ప్రజలు, వ్యాధిగ్రస్థులు, రైతుల ఆత్మస్థైర్యం దెబ్బతినేలా నివేదిక బహిర్గతం చేయడం దారుణమన్నారు. భాజపా నాయకులు గోవిందరాజులు, పి.అబ్బాయినాయుడు, బి.రామ్మూర్తి, పూడి భీమారావు తదితరులు పాల్గొన్నారు.

రైతులకు జీడిమొక్కల పంపిణీ

కేశుపురం (ఇచ్ఛాపురం), న్యూస్‌టుడే: రైతులకు అవసరమైన జీడి, మామిడి మొక్కలను అందించడం ద్వారా వారి ఆర్థిక పరిస్థితిని బలోపేతం చేసేందుకు ఇచ్ఛాపురం ఎమ్మెల్యే డా.బెందాళం అశోక్ చర్యలు చేపట్టారని ఇచ్ఛాపురం ఎంపీపీ దక్కత డిల్లీరావు పేర్కొన్నారు. బుధవారం కేశుపురం పంచాయతీ పరిధిలో రైతులకు 3,500 మొక్కలు అందించారు. సుమారు రూ.2లక్షల విలువైన వీటిని రైతులకు ఉచితంగా అందించామని, వాటిని సక్రమంగా సంరక్షించి, వృద్ధి చేసుకోవాలని ఎంపీపీ డిల్లీరావు, సర్పంచి నీలాపు చంద్రయ్య కోరారు. కవిటి ఉద్యానవనాధికారి శంకరదాసు, విస్తరణాధికారి పి.హరికృష్ణ, గ్రామపెద్దలు కామేషు పాల్గొన్నారు.



రైతులకు మొక్కలను అందిస్తున్న ప్రజాప్రతినిధులు

బీసీలకు అన్యాయం చేయొద్దు



సమావేశంలో మాట్లాడుతున్న నర్తు నరేంద్ర

ఇచ్ఛాపురం, న్యూస్‌టుడే: ఒక వాజ్యంలో సర్వోన్నత న్యాయస్థానం ఇచ్చిన తీర్పు మేరకు, రాష్ట్ర ముఖ్యమంత్రి యోచిస్తున్నట్లు కాపులు బీసీలుగా గుర్తించేందుకు అర్హత ఉండదని ఏపీ బీసీ ఐకాస ఉత్తరాంధ్ర కన్వీనర్ నర్తు నరేంద్రయాదవ్ అన్నారు. ఇటీవల కాపుల ఆత్మీయ సమావేశంలో ముఖ్యమంత్రి చేసిన వ్యాఖ్యలను ఆయన ఖండించారు. ఈ నిర్ణయాలను యావత్తు బీసీలు వ్యతిరేకిస్తున్నారన్నారు. బుధవారం సర్దార్ గౌతులచ్చన్న జయంతిని పురస్కరించుకొని ఇచ్ఛాపురం ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం కార్యాలయంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. బీసీల అభ్యున్నతి కోసం పదవులను త్యజించిన లచ్చన్న ఆశయాలు, అలాంటివారి స్ఫూర్తితో ఏపీ బీసీ ఐకాస పయనిస్తుందన్నారు. కాపులలో పేదవారున్నారని, వారి కోసమే బీసీలుగా చేరుస్తున్నట్లు ముఖ్యమంత్రి ప్రకటించడాన్ని కూడా నరేంద్ర తప్పుపట్టారు. మొత్తం జనాభాలో 52శాతం ఉన్న బీసీలు ఏ అవకాశమూ పూర్తిగా రాకపోవడంతో నష్టపోతున్నారన్నారు. ఈపరిస్థితిలో రాష్ట్రప్రభుత్వం యోచిస్తున్న తీరు సరికాదని, కాపు కార్పొరేషన్ ద్వారా వారిలో పేదలకు మేలు చేకూర్చడాన్ని బీసీలెవరూ అభ్యంతరం చెప్పరని నరేంద్ర వివరించారు. సభ్యుడు వాసుదేవరావు కూడా పాల్గొన్నారు.

ఇచ్ఛాపురం

ఉపాధ్యాయుడి వితరణ

రాజపురం (కవిటిగ్రామీణం) న్యూస్‌టుడే : ఉపాధ్యాయుడిగా తాను విధులు నిర్వహిస్తున్న పాఠశాలకు విద్యుత్తు ఉపకరణాలు వితరణగా అందజేశారు దేవేంద్రరౌళో. రాజపురం జడ్పీ ఉన్నతపాఠశాలలో విద్యుత్తుదీపాల కొరతను అధిగమించేందుకు సుమారు రూ.5వేలు విలువున్న విద్యుత్తుదీపాలను దేవేంద్రరౌళో కొనుగోలు చేశారు. బుధవారం ప్రధానోపాధ్యాయులు ఎస్.విశ్వనాథం ఆధ్వర్యంలో పాఠశాలకు అందజేశారు.

నిధులు ఉన్నా.. పనులు జరగవు

అవస్థలు పడుతున్న అన్నదాతలు

కేశుపురం (ఇచ్ఛాపురం), న్యూస్‌టుడే: బాహుదానదిలో నీటిని కొంతభాగం మళ్లించేందుకు రూ.55 లక్షలు ప్రభుత్వం సమకూర్చినా, టెండరు దశ దాటకపోవడంతో అన్నదాతలు అవస్థలు పడుతున్నారు. కేశుపురం వద్ద బాహుదా జలాలు మూడువైపులా పారేలా గ్రోయన్లను నిర్మించడంతో నీరంతా వృథాగా సముద్రానికి చేరకుండా, పంటలకు చేరువవుతుందని ఇచ్ఛాపురం ఎమ్మెల్యే గుర్తించారు. ఈమేరకు నిధులు రప్పించారు. అయితే ఏడాదైనా ఈ నిధులతో పనులు చేసేందుకు గుత్తేదారులు ముందుకు రాకపోవడంతో సమస్య పరిష్కారం కాకుండా ఉండిపోయింది. దాంతో పాతకట్ట వద్దనే ఇసుక బస్తాలు వేసుకొని, నీటిని ఆపుతుంటామని, ప్రస్తుతం నీరు ఎక్కువగా ఉండటంతో ఇసుక బస్తాలు వేసినా, నిలబడటం లేదని కేశుపురం సర్పంచి నీలాపు చంద్రయ్య చెప్పారు. గత మూడు రోజులుగా ఈ ప్రయత్నం చేసి, విఫలమయ్యామని ఆయన ఆవేదన వ్యక్తంచేశారు. అన్నదాత ఏ ఊరివాడైనా ఆనందంగా ఉండాలని తాము కోరుకుంటున్నామన్నారు. ప్రభుత్వ నిధులతో సక్రమంగా పనులు జరిపిస్తే, వచ్చే ఏడాది అయినా సమస్య లేకుండా పంటల సాగుచేసుకుంటామన్నారు.



పారే నీటికి అడ్డుకట్ట వేసే ప్రయత్నంలో సన్యాసిపుట్టుగ రైతులు

అలరించిన నాట్యమండలి కళాకారులు

ఇచ్ఛాపురం, న్యూస్‌టుడే: వామపక్షాల కార్యక్రమాలు అనేసరికి గజ్జెలు ఘల్లుమనిపిస్తూ, ఉద్యమస్ఫూర్తిని రగిలించే పాటలు, హావభావాలు గుర్తొస్తాయి. అలాగే బుధవారం ఇక్కడ దాసన్నపేటలో జరిగిన అగ్రిగోల్డ్ బస్సు యాత్ర కార్యక్రమంలోనూ వారిదే ప్రత్యేకస్థానం. అతిథుల రాక ఆలస్యమవడంతో ప్రజా నాట్యమండలి రాష్ట్ర అధ్యక్షులు గని ఆధ్వర్యంలో కళాకారులు తమదైన శైలిలో ఆటపాటలతో అలరించారు. డప్పు వాయిద్యాల నడుమ, పల్లెపదాల సొబగును పాటల రూపంలో అందించారు. వీరి నాట్య, గీతాలకు ప్రేక్షకులు సమ్మోహితులయ్యారు. బస్సు యాత్ర ప్రారంభ సమయంలోనూ వీరిదే ప్రత్యేక ఆకర్షణ అయింది.

మిత్రుడి జ్ఞాపకార్థం.. పాఠశాలకు వితరణ



పాఠశాలకు సుద్ధి నీటియంత్రాన్ని అందిస్తున్న పూర్వ విద్యార్థులు

ఈదుపురం (ఇచ్ఛాపురం), న్యూస్‌టుడే: తమ మిత్రుడి జ్ఞాపకార్థం తాము చదువుకున్న బడికి వితరణచేశారు ఆ పూర్వ విద్యార్థులు. ఈదుపురం జడ్పీ ఉన్నత పాఠశాలలో 2010-11 విద్యా సంవత్సరంలో చదువుకున్న విద్యార్థులలో దువ్వ శివ దివంగతుడయ్యాడు. ఆ మిత్రుడిని మర్చిపోలేక, అతన్ని నిరంతరం పాఠశాలలో చూసుకోవచ్చునని తోటిమిత్రులు ఈ సేవా కార్యక్రమాన్ని చేపట్టారు. సుమారు రూ.20 వేలు విలువైన నీటిని వడకట్టి, సురక్షితమైన మంచినీరందించే ప్యూరిఫైడ్ యంత్రాన్ని బహూకరించారు. ఆ విద్యార్థుల నుంచి పాఠశాల ప్రధానోపాధ్యాయులు నరేంద్రనాధ్ పట్నాయక్ అందుకొని, విద్యార్థులకు సురక్షితమైన మంచినీరందిస్తామన్నారు. పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామపెద్దలు పాల్గొని, పూర్వవిద్యార్థుల సేవానిరతిని కొనియాడారు.

నగదురహిత లావాదేవీలపై అవగాహన అవసరం

జలంత్రకోట(కంచిలి), న్యూస్‌టుడే : బ్యాంకు, ఇతర వ్యాపార లావాదేవీలను నగదురహితంగా నిర్వహించుకోవడంపై ప్రతిఒక్కరూ అవగాహన పెంచుకోవాలని శ్రీకాకుళానికి చెందిన ఏబీఐఆర్డీ డైరెక్టరు బగాన శ్రీనివాసరావు తెలియజేశారు. బుధవారం జలంత్రకోట గ్రామంలో నగదురహిత లావాదేవీలపై అవగాహన కార్యక్రమం ఏర్పాటుచేశారు. సమావేశంలో స్థానిక ఆంధ్రాబ్యాంకు సహాయక మేనేజరు కె.సోమేశ్వరరావు, ఆర్థిక అక్షరాస్యత కౌన్సిలర్ ఆర్ఆర్ఎం పట్నాయక్, బిజినెస్ కరస్పాండెంట్లు శంకర్‌పాడి, కె.మనోజ్, ఏబీఆర్డీ ప్రతినిధి కె.హేమకుమార్, సర్పంచి కొయిరా గౌడో, ఎంపీటీసీ ఉజ్జల గౌడో, విజయ్‌కుమార్ పాల్గొన్నారు.

సోంపేట, న్యూస్‌టుడే: నగదురహిత విధానాలతో ఖాతాదారులు, వినియోగదారులకు మెరుగైన సేవలు అందుతాయని, వీటిని సద్వినియోగపర్చుకోవాలని ఆంధ్రాబ్యాంకు ఉన్నతాధికారులు సూచించారు. బుధవారం జలంత్రకోటలో నిర్వహించిన అవగాహన సదస్సులో ఆంధ్రాబ్యాంకు గ్రామీణ అభివృద్ధి సంస్థ డైరెక్టర్ బి.శ్రీనివాసరావు, సహాయమేనేజర్ కె.సోమేశ్వరరావు, ఆర్థిక అక్షరాస్యత కౌన్సిలర్ ఆర్.ఆర్.ఎం. పట్నాయక్, కె.హేమకుమార్ మాట్లాడుతూ నగదురహిత లావాదేవీలపై గ్రామస్థులకు అవగాహన కలిగించారు. ఈ కార్యక్రమంలో సర్పంచి కురాగౌడో, ఎంపీటీసీ ఉజ్జలగౌడో, ఆంధ్రాబ్యాంకు ప్రతినిధులు శంకర్‌పాఢి, కె.మనోజ్, వై.ఈశ్వరరావు, విజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న ఏబీఐఆర్డీ డైరెక్టరు బగాన శ్రీనివాసరావు

విద్యార్థులకు రాతపుస్తకాలు పంపిణీ



రాతపుస్తకాలు అందజేస్తున్న రాజారావు దంపతులు

గొల్లగండి (సోంపేట), న్యూస్‌టుడే: గొల్లగండి పంచాయతీ పరిధి పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు మడ్డు రాజారావు, నాగమణి దంపతులు రాత పుస్తకాలు, ఇతర విద్యాపరికరాలను పంపిణీ చేశారు. తమ కుమారుడికి ఐఐటీలో సీటు వచ్చిన నేపథ్యంలో తీరప్రాంత పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులతో ఆనందాన్ని పంచుకొని 220 మంది విద్యార్థులకు విద్యా పరికరాలు అందజేశారు. రామయ్యపట్నం, గొల్లగండి, సి.హెచ్.గొల్లగండిలలో చదువుతున్న విద్యార్థులకు పరికరాలు అందజేస్తూ ఉన్నత చదువులతోనే మంచి జీవితం సాధ్యపడుతుందన్నారు. ఇందులో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

20న సి.హెచ్.గొల్లగండిలో క్విజ్ పోటీలు

గొల్లగండి (సోంపేట), న్యూస్‌టుడే: ఈనెల 20న సి.హెచ్.గొల్లగండిలో మండలస్థాయి క్విజ్ పోటీలు నిర్వహిస్తున్నట్లు విజేత యువజన సంఘం అధ్యక్ష, కార్యదర్శులు కోడ మోహన్, కోడ శంకర్ తెలిపారు. మధర్‌థెరిసా జయంతి వేడుకల్లో భాగంగా నిర్వహించే క్విజ్ పోటీల విజేతలకు ఆకర్షణీయమైన నగదు, ఇతర బహుమతులుంటాయని, ఇంటర్, ఆపై చదువులు కలిగిన యువత ఒక్కో గ్రూపునకు ఐదుగురు చొప్పున ఉండాలని సూచించారు. ఆసక్తిగల జట్లు తమ పేర్లను చరవాణీ నంబరు 7674930307 వద్ద నమోదుచేసుకోవాలన్నారు.

చంద్రన్న వైద్యసేవల సమాచారం

సోంపేట, న్యూస్‌టుడే: చంద్రన్న వైద్యసేవల సంచార వాహనం ద్వారా గురువారం మాణిక్యపురం ప్రాథమిక ఆరోగ్యకేంద్రం ద్వారా కంచిలి మండలంలో కుత్తుమ, మండపల్లి గ్రామాల్లో వైద్య సేవలు అందించనున్నారు.

కాలువ నిండింది.. మురుగు పొంగింది


(న్యూస్‌టుడే, ఇచ్ఛాపురం)

మురుగునీరు పారేందుకు నిర్మించిన కాలువలో మట్టి, చెత్త పేరుకుపోవడంతో మురుగునీరు ప్రవహించేందుకు ఏమాత్రం అవకాశం లేకపోతోంది. దాంతో రోడ్డు పైకి మురుగు నీరు వచ్చేస్తోంది. ఇచ్ఛాపురం పురపాలక సంఘం 5, 11 వార్డుల పరిధిలో ఉన్న కండ్రవీధి ప్రధాన మార్గం దుస్థితి ఇది. ఈ మురుగు ప్రవాహం వలన అసలే అధ్వానంగా ఉన్న రోడ్లు మరింత దారుణంగా తయారయ్యాయి. ఇది నిత్యయాతన.. అయితే వర్షం పడితే రోడ్డంతా దుర్గంధభరితం అవుతోందని, నడిచేందుకే కాదు. అక్కడ ఇళ్లల్లో ఉండేందుకు భయపడాల్సిందేనని వీధి ప్రజలు వాపోతున్నారు.



కాలువలో చెత్త పేరుకుపోవడంతో రోడ్డుపైకి వస్తున్న మురుగునీరు

రాష్ట్రస్థాయి పోటీలకు విద్యార్థుల ఎంపిక




పోటీలకు ఎంపికైన విద్యార్థులతో కళాశాల యాజమాన్య ప్రతినిధులు

కంచిలి, న్యూస్‌టుడే : ఇటీవల జిల్లాలో జరిగిన రాష్ట్రస్థాయి ఎంపిక పోటీలకు కంచిలికి చెందిన కృష్ణసాయి జూనియర్ కళాశాలకు చెందిన విద్యార్థులు ఎంపికయ్యారు. జిల్లాస్థాయిలో జరిగిన పోటీలలో కళాశాల విద్యార్థి బుడ్డెపు జగదీష్ 1500 మీటర్ల పరుగు పందెంలో ప్రథమస్థానం సాధించగా, లాంగ్‌జంప్ విభాగంలో కరక మహేశ్ 6.7మీ దూరం ఎగిరి ప్రథమస్థానంలో నిలిచాడు. వీరిద్దరూ త్వరలో కడపలో జరగబోయే రాష్ట్రస్థాయి పోటీలకు హాజరుకానున్నట్టు ప్రిన్సిపాల్ జల్లు జయప్రకాశ్ తెలియజేశారు. కరస్పాండెంట్ తమ్మినేని రామారావు, డీన్ బి.ప్రకాశరావు, జయశంకర్, శ్రీకాంత్, అధ్యాపక సిబ్బంది విద్యార్థులను అభినందించారు.

మహిళలు అన్నిరంగాలలో రాణించాలి

కవిటిగ్రామీణం, న్యూస్‌టుడే : వెలుగు ఆధ్వర్యంలో ప్రభుత్వం అమలుచేస్తున్న పథకాలు సద్వినియోగం చేసుకొని మహిళలు అన్నిరంగాలలో రాణించాలని ఏపీఎం చక్రపాణి అన్నారు. కవిటిలో బుధవారం మహిళామండల సమాఖ్య మహజన సభ నిర్వహించి నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. మండల సమాఖ్య అధ్యక్షురాలిగా జె.పద్మ పి.పుష్పలత (ఉపాధ్యక్షురాలు) వి.విమలకుమారి (కార్యదర్శి) ఇ.జమున(సహాయ కార్యదర్శి) ఇ.తులసమ్మ (కోశాధికారి)గా ఎంపికయ్యారు. అనంతరం నిర్వహించిన సమావేశ కార్యక్రమంలో ఏపీఎం చక్రపాణి మాట్లాడుతూ నూతన కార్యవర్గం ఆధ్వర్యంలో మహిళా సంఘాల బలోపేతానికి కృషి చేయాలన్నారు.



కవిటిలో మహిళామండల సమాఖ్య సమావేశం



నిర్వాసితున్ని తరలిస్తున్న పోలీసులు





మహిళలను అదుపులోకి తీసుకుంటున్న పోలీసులు

ఎస్పీ సమీక్ష

వివాదం జరిగిన ప్రాంతాన్ని ఎస్పీ త్రివిక్రమవర్మ పరిశీలించారు. వంశధార జలాశయం పనులు కొనసాగించాలని, పోలీసులు అప్రమత్తంగా ఉండాలని డీఎస్పీలు, సిఐలు, పోలీసులకు అదేశించారు. నిఘా విభాగాల పోలీసులతో సమన్వయంతో ఉంటూ విధులు నిర్వహించాలన్నారు. పోలీసుల పహారాలో పనులు కొనసాగించారు. ఎస్పీ మాట్లాడుతూ నిర్వాసితులు విధ్వంసానికి పాల్పడితే చర్యలు తప్పవన్నారు. కొంతమందిని అదుపులోకి తీసుకున్నామని వారిపై కేసులు నమోదు చేస్తామన్నారు. ఆర్డీవో ఆర్. గున్నయ్య, తహసీల్దార్ ఎం. కాళీప్రసాద్, వంశధార ఈఈ ఎంఎ సీతారామనాయుడు, రెవెన్యూ, వంశధార ఉద్యోగులు పోలీసుల పహారాలో పనులు పర్యవేక్షించారు.

క్షణ క్షణం.. భయం భయం

- పోలీసుల పహారాలో పొలం గట్ల తొలగింపు
- అడ్డుకునేందుకు వచ్చిన నిర్వాసితులు
- పోలీసుల లాఠీఛార్జి
- పలువురికి గాయాలు, అదుపులోకి తీసుకున్న పోలీసులు

హిరమండలం, న్యూస్‌టుడే : వంశధార నిర్వాసిత గ్రామాలు దుగ్గుపురం, పాడలి రహదారిలో బుధవారం సాయంత్రం యుద్ధ వాతావరణం కనిపించింది. నిర్వాసితుల అరుపులు, పోలీసుల కేకలతో పరిసర ప్రాంతాలు దద్దరిల్లాయి. వారం రోజులుగా వంశధార నిర్వాసిత గ్రామాల వద్ద భారీగా పోలుసులను మోహరించి వంశధార జలాశయం గట్టు పనులు చేపడుతున్నారు. నిర్వాసిత గ్రామాల్లో నివురు గప్పిన నిప్పులా పరిస్థితి బుధవారం సాయంత్రం ఒక్కసారిగా బద్దలైంది.

ఏం జరిగిందంటే

ఉదయం 9గంటల సమయంలో తులగాం పంట భూముల్లో పొలం గట్లు తొలగించేందుకు పోలీసు బలగాల మధ్య యంత్రాలు చేర్చారు. విషయం తెలుసుకున్న తులగాం గ్రామం నిర్వాసితులు కర్రలు చేతపట్టుకుని తమ పంట భూముల్లో ఇప్పటికే గరిష్ఠంగా మట్టి తవ్వారని సమస్యలు పరిష్కరించాకే తవ్వకాలు చేపట్టాలని డిమాండ్ చేశారు. దీంతో నిర్వాసితులు ఒక వైపు, పోలీసులు మరోవైపు మోహరించడంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. కొద్దిపాటి వర్షం కురవడంతో పరిస్థితి సద్దుమనిగింది. ఈ సమయంలో అధికారులను ప్రశ్నించిన కొంతమంది దుగ్గుపురం, తులగాం గ్రామాలకు చెందిన నిర్వాసితులను పోలీసులు అదుపులోకి తీసుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించారు.

సాయంత్రానికి మారిన పరిస్థితి

అనంతరం వంశధార ఇంజినీర్లు, రెవెన్యూ అధికారులు పోలీసుల పహారా మధ్య దుగ్గుపురం, పాడలి గ్రామాలకు చెందిన వరి పంట భూముల్లో(మట్టి సేకరణకు అవసరమయ్యే భూమిలో) యంత్రాలతో పొలం గట్లు తొలగించే పనులు చేపట్టారు. తమ సమస్యలు పరిష్కరించకుండానే తమ జీవనాధారమైన భూములు పాడుచేస్తున్నారనే విషయం తెలుసుకున్న నిర్వాసితులు దాదాపు 200 మంది నుంచి 300 వరకు ఒక్కసారిగా పనులు జరుగతున్న చోటకు చేరుకున్నారు. గట్లు తొలగిస్తున్న యంత్రాల వైపు పరుగు తీశారు. పొక్లెయినర్ అద్దాలను కర్రలతో బద్దలు కొట్టారు.



పోలీసుల వైపు వస్తున్న నిర్వాసితులు

ప్రతిఘటన.. నిలువరింత.. అదుపులోకి..

ఈ సయయంలో నిర్వాసితులను నిలువరించేందుకు వెళ్లిన పోలీసులు వారివైపు పరిగెత్తారు. దమ్ము పంట పొలాలు కావడంతో పరిగెత్తేందుకు వీలు లేకపోవడంతో పోలీసులు, నిర్వాసితులు బురదలో పడిపోయారు. కొంతమంది పోలీసులపై నిర్వాసితులు దురుసుగా ప్రవర్తించడంతో ఒక్కసారిగా పోలీసులు లాఠీఛార్జి చేశారు. దీంతో నిర్వాసితులు భయంతో పరుగులు తీశారు. వారి వెంట పోలీసులు పరుగెడుతూ దొరికిన వారిని అదుపులోకి తీసుకున్నారు. వారిని జిల్లాలోని వేర్వేరు పోలీస్ స్టేషన్‌లకు తరలించారు. సంఘటన ప్రాంతంలో భాష్పవాయివు, రబ్బరు బుల్లెట్లు విడిచిపెట్టే వజ్ర వాహనాన్ని పోలీసులు సిద్ధంగా ఉంచారు. ఈ సంఘటనలో పాడలి, దుగ్గుపురం గ్రామాలకు చెందిన పలువురు నిర్వాసితులు గాయపడ్డారు. పాడలి గ్రామానికి చెందిన ఒక నిర్వాసితుడు పరిస్థితి విషయంగా ఉందని నిర్వాసితులు తెలిపారు. మరొకరికి చేయి విరిగినట్లు తెలిపారు. సంఘటన ప్రాంతంలో సంఘటనను చిత్రీకరిస్తున్న ప్రసన్నకుమార్ అనే ఓ ప్రతికా విలేకరిని పోలీసులు అదుపులోకి తీసుకొని ఆమదాలవలస పోలీస్‌సేష్టన్‌కు తరలించారు. మిడియా ప్రతినిధులు ఎస్పీకి విషయం తెలియజేయడంతో ఆయనను విడిచిపెట్టారు.



పోలీసులతో సమీక్షిస్తున్న ఎస్పీ త్రివిక్రమవర్మ



మోహరించిన వజ్ర వాహనం

ఎంత తేలిగ్గా చెప్తున్నారో!!

(మొదటిపేజీ తరువాయి) వాపోతున్నారు.

తిరిగి తిరిగి అలసి పోతున్నారు: పనులు చేశాం.. వేతనాలు చెల్లించండి మహాప్రభో అని వేడుకుంటున్నా..అధికారులు కనికరించడం లేదు. ఖాతాల్లో డబ్బులు లేకపోవడంతో అధికారులూ ఏమీ చేయలేని పరిస్థితి నెలకొంంది. జూన్ నుంచి వేతనాల చెల్లింపులు నిలిచిపోవడంతో దిక్కుతోచని పరిస్థితిలో వీరంతా కొట్టుమిట్టాడుతున్నారు. ప్రతి వారం మండల కేంద్రాల్లో కార్యాలయాల చుట్టూ కాళ్లరిగేలా తిరుగుతున్నా ఫలితం లేకపోతోంది. అదిగో ఇదిగో నిధులొస్తాయని ఊసులే తప్ప..కాసులు జమ చేయడం లేదన్న ఆందోళన వేతనదారుల్లో వ్యక్తమవుతోంది. ప్రభుత్వం నిధులు విడుదల చేస్తే తప్ప తామేమీ చేయలేమని అధికారులు చెబుతున్నారు.

భారీగా పనులు...: జిల్లాలో ఉపాధిహామీ పథకం కింద భారీగా పనులు చేపడుతున్నారు. ఈ ఏడాది 1099 పంచాయతీల్లోని 4,360 అనుబంధ గ్రామాల్లో రూ. 1390. 45 కోట్ల అంచనా విలువతో 43,201 పనులు చేపట్టాలన్నది లక్ష్యం. ఈ ఏడాది ఇప్పటివరకు రూ. 224. 95 కోట్లు విలువైన 25,594 పనులు పూర్తి చేశారు. వాస్తవానికి ప్రస్తుతం వ్యవసాయ పనులు జోరుగా సాగుతున్నాయి. ఖరీఫ్ పనులు ముమ్మరంగా జరుగుతుండడం, ఉపాధిహామీ పనులతో పోల్చితే వ్యవసాయ పనులు గిట్టుబాటుగా ఉండడంతో వేతనదారులు ఇటే దృష్టి సారిస్తున్నారు. ఫలితంగా ఉపాధిహామీ పనుల జోరు కాస్త తగ్గింది. 5,64,418 కుటుంబాలకు జాబ్‌కార్డులు అందించారు. 7,45,823 మందికి పనులు కల్పించాల్సి ఉందని గుర్తించారు. అంటే అయా కుటుంబాల్లోని వేతనదారులందరికీ ఉపాధిహామీ పనులు కల్పించాల్సి ఉంటుంది.

సగటు వేతనం రూ.124...: ఉపాధిహామీ పనుల కింద రోజుకి సగటు వేతనం జిల్లాలో రూ. 124గా అధికారులు తేల్చారు. వాస్తవానికి నిబంధనల ప్రకారం రోజుకు రూ. 197 మేర వీరికి గిట్టుబాటు కావాలి. ఆ దిశగా అధికారులే చర్యలు చేపట్టాలి. అయితే జిల్లాలో భిన్నమైన పరిస్థితి చోటుచేసుకుంది. ఉన్న 38 మండలాల్లో కొన్నిచోట్ల రూ. 124 కన్నా తక్కువే వస్తోంది. కొన్ని మండలాల్లో రూ. 100కు అటు ఇటుగా గిట్టబాటవుతోంది. దీంతో జిల్లా నుంచి వలసలు బాగా పెరిగాయి. తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, కృష్ణా తదితర జిల్లాలకు జిల్లా నుంచి భారీగా వలస వెళ్తున్నారు. ఆయా చోట్ల భారీగా కూలీ గిట్టుబాటు అవుతుండడమే ఇందుకు కారణం. మూడు జిల్లాల్లో వ్యవసాయ పనులు చాలా ఎక్కువగా జరుతుండడం, ఉపాధికి ఢోకా లేకపోవడంతో జనం అటు వెళ్తున్నారు. అక్కడ పనులయ్యాక తిరిగి వచ్చి ఉపాధిహామీ పనులకు వెళ్తున్న వారే ఎక్కువ మంది ఉంటున్నారు. చట్టం ప్రకారం ప్రతి కుటుంబానికి 100 రోజుల పని కల్పించాలి. అయితే ఏటా 100 రోజుల పని దక్కటం లేదు. ఆర్థిక సంవత్సరంలో ఇప్పటికే నాలుగు నెలలు గడిచినా కేవలం 22,048 కుటుంబాలకు మాత్రమే 100 రోజుల పని కల్పించారు. మొత్తం 5. 64 లక్షల కుటుంబాలకు 100 రోజుల పని కల్పించాల్సి ఉంది.

బకాయిలు నిజమే...

మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకానికి సంబంధించి పెద్ద ఎత్తున బకాయిలున్న మాట వాస్తవమే. రూ. 36. 02 కోట్లు వరకు చెల్లింపులు చేయాల్సి ఉంది. నిధులు విడుదలైతే వెంటనే వేతనదారుల ఖాతాలకు జమ చేస్తాం. జూన్ చివరి వారం నుంచి చెల్లింపులు నిలిచిపోయాయి. ప్రభుత్వానికి బకాయిలు నివేదించాం. నిధులు విడుదలైతే తక్షణమే జమవుతాయి. ఎవరూ ఆందోళన చెందాల్సిన పనిలేదు. అందరికీ 100 రోజుల పని కల్పిస్తాం. గడిచిన నాలుగు నెలల్లో పెద్ద ఎత్తున పనులు పూర్తి చేశాం.

-హనుమంతు కూర్మారావు, డ్వామా పీడీ, శ్రీకాకుళం

కవిటి ఎంపీపీపై విచారణకు ఆదేశం

(మొదటిపేజీ తరువాయి) పదవి దక్కేలా ఒప్పందం కుదిర్చారు. దీంతో కిరణకుమారి మెదట బాధ్యతలు స్వీకరించారు. ఈ ఏడాది జనవరితో ముందుగా చేసుకున్న ఒప్పందం ప్రకారం గడువు ముగిసిందని, పదవి నుంచి వైదొలగమని ఎమ్మెల్యే అశోక్‌తో పాటు సీనియర్లు నుంచి సంకేతాలు వెళ్లాయి. కానీ, పదవి నుంచి తప్పుకోవడానికి కిరణకుమారి నిరాకరించారు. అది మొదలు ఇరువర్గాల మధ్య విభేదాలు తీవ్రమయ్యాయి. గత ఫిబ్రవరిలో జరిగిన మండల పరిషత్ సమావేశంలో ఇరువర్గాలు కుర్చీలతో దాడి చేసుకోవడంతో పలువురికి గాయాలయ్యాయి. పోలీసు కేసులు నమోదయ్యాయి. తరువాత పలు అంశాల్లో రాజకీయపరమైన విభేదాలు బహిర్గతమయ్యాయి. అయితే ఎంపీపీ భర్త జయప్రకాష్ ఇటీవలవైకాపా అధినేత జగన్‌ను కలవడం చర్చనీయాంశమయింది. దీంతో అధికారపక్షం నుంచి పైస్థాయిలో ఒత్తిడి అధిగమయింది. ఎమ్మెల్యే అశోక్‌వర్గం పంచాయతీరాజ్ మంత్రి లోకేష్‌ను కలిసి స్థానిక పరిస్థితులు వివరించారు. ఈ క్రమంలో విచారణకు సిద్ధం అవుతున్న నేపథ్యంలో కవిటి రాజకీయాలు కొత్తమలుపు తిరిగే అవకాశం ఉందని పలువురు భావిస్తున్నారు

శ్రీకూర్మం దేవస్థానంలో పూజలు

● గురువారం ఉదయం 6 గంటలకు శ్రీకూర్మనాధునికి సుప్రభాత సేవ, నిత్యాభిషేకం, నిత్యార్చన, ప్రాబోధిక, తిరువారాధన, మంగళాశాసనం, బాలభోగం, సర్వదర్శనం *మధ్యాహ్నం 12 గంటలకు రాజభోగం, సర్వ దర్శనం ● సాయంత్రం 7. 30 గంటలకు నిత్య తిరువారాధన, మంగళాశసనం. ● రాత్రి 8 గంటలకు పవళింపు సేవ.

-గార, న్యూస్‌టుడే

రహదారి ప్రమాదంలో యువకునికి గాయాలు

ఆమదాలవలస పట్టణం, న్యూస్‌టుడే: ఆమదాలవలస పట్టణ పరిధిలో కృష్ణాపురం-ఊసవానిపేట లెవెల్ క్రాసింగ్ గేటు రహదారిలో జరిగిన ప్రమాదంలో బుధవారం యువకునికి తీవ్ర గాయాలైనట్లు ఎస్సై వాసుదేవరావు తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. ఈ రహదారిలో ద్విచక్ర వాహనంపై కృష్ణాపురం గ్రామం వైపు వస్తున్న పట్టణానికి చెందిన కళ్లేపల్లి శ్రీనివాసరావును ఎదురుగా వస్తున్న వ్యాన్ అదుపు తప్పి ఢీకొనడంతో ఈ ప్రమాదం జరిగింది. ప్రమాదాన్ని తప్పించే ప్రయత్నంలో వ్యాన్ డ్రైవరు విద్యుత్తు స్తంభాన్ని ఢీకొట్టడంతో అది విరిగి పడటంతో విద్యుత్తు లైన్లు తెగిపడి, విద్యుత్తు సరఫరాకు అంతరాయం ఏర్పడింది. వ్యాన్ కూడా బోల్తా పడింది. ఈ ప్రమాదంలో గాయపడిన శ్రీనివాసరావును చికిత్స కోసం 108 వాహనంలో శ్రీకాకుళం రిమ్స్ ఆసుపత్రికి తరలించి, దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.



బోల్తా పడిన వ్యాన్

రైలు కిందపడి గుర్తుతెలియని వ్యక్తి మృతి

కాశీబుగ్గ, న్యూస్‌టుడే: బెండిగేటు-కిష్టపురంల మధ్య బుధవారం రైలు కిందపడి గుర్తుతెలియని వ్యక్తి మృతి చెందినట్లు పలాస జీఆర్పీ హెచ్‌సీ కోదండరావు పేర్కొన్నారు. మృతుడి వయసు 50యేళ్లు ఉంటుందని, ఎరుపు బనియను, లుంగీ ధరించి ఉన్నాడన్నారు. మృతదేహాన్ని పలాస ప్రభుత్వాసుపత్రికి తరలించామని, ఆచూకీ తెలిసిన వారు పోలీసుస్టేషన్‌కు రావాలని హెచ్. సి. పేర్కొన్నారు

ఉరుకుల పరుగుల జీవితంలో అలిసిసొలసిన సగటు మనిషి వారాంతంలో కుటుంబ సమేతంగా వెళ్లాలనుకునేది సినిమాకు లేదా పార్కులకు మాత్రమే.. టెక్కలి ప్రజలకు సినిమానందంతో పాటు కొత్తగా సుందరమైన ఉద్యానవనం అందుబాటులోకి రానుంది. రాష్ట్ర మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు చొరవతో హైటెక్ పార్కు ఏర్పాటవుతోంది. చిన్నబజారుకూడలిలో ఎన్టీఆర్ పార్కు, అంబేడ్కర్ కూడలిలో అంబేడ్కర్ పార్కుల నిర్మాణంతో పాటు ఎర్రన్నాయుడు సమగ్ర రక్షిత నీటిపథకం వద్ద రూ.78లక్షలతో ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న ఉద్యానవనంతో పట్టణవాసుల్లో ఆనందోత్సాహాలు వెల్లివిరుస్తున్నాయి. నెలరోజుల్లో పనులు పూర్తికావస్తుండటంతో అధికారులు ప్రారంభానికి సన్నాహాలు చేస్తున్నారు.



ఎర్రన్నాయుడు ఉద్యానవనం

పచ్చగా.. చూడముచ్చటగా

- సర్వాంగ సుందరంగా రూపుదిద్దుకుంటున్న ఎర్రన్నాయుడు పార్కు
- చురుగ్గా సాగుతున్న పనులు

టెక్కలి పట్టణం, న్యూస్‌టుడే

జాతీయ రహదారి బైపాస్‌లో ఆది ఆంధ్రావీధి సమీపంలో వంశధార ఎడమ ప్రధాన కాలువకు, టెక్కలి సమగ్ర రక్షితమంచినీటి పథకానికి మధ్యలో నిర్మిస్తున్న ఎర్రన్నాయుడు పార్కు టెక్కలి ప్రజలకు చిరకాల బహుమానంగా నిలవనుంది. వంశధార సాగు నీటి గలగలలు, సమగ్ర నీటిపథకం తాగునీటి తుళ్లింతల నడుమ పచ్చని పచ్చికబయళ్లు, అందమైన పూలమొక్కలు, మనసును హత్తుకునే ఏర్పాట్లతో ఉద్యానవన పనులు చురుగ్గా సాగుతున్నాయి. 270 మీటర్ల నడక ట్రాక్‌తో పాదచారులు ఉదయం, సాయంత్రం వేళల్లో నడిచేందుకు వీలుగా ఏర్పాట్లు చేశారు. కూర్చునేందుకు బెంచీలు అందుబాటులో ఉంచారు. పార్కులో తెలుగుతల్లి విగ్రహం, గౌతమబుద్ధుని విగ్రహాలతోపాటు ఎన్టీఆర్, ఎర్రన్నాయుడు విగ్రహాల ఏర్పాటుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఉద్యానవనం ఎల్ఈడీ దీపాల వెలుగులతో కాంతులీనుతోంది.


ఫౌంటెయిన్


పార్కులో చిన్నపిల్లల ఆటల కోసం పరికరాలు

పిల్లల కోసం ప్రత్యేకంగా.. : పార్కులో పిల్లల కోసం ఆట వస్తువులను ప్రత్యేకంగా సమకూర్చారు. జారుడుబల్ల, ఉయ్యాలలు, సర్క్యులర్ స్వింగ్ పరికరాలతో మరికొన్ని ఆటవస్తువులను అమర్చారు. కుటుంబ సమేతంగా వచ్చి ఆనందంగా గడిపేలా ఏర్పాట్లు చేస్తున్నారు.

డ్రిప్ ఇరిగేషన్, ఫౌంటెయిన్‌లు : పార్కులో మొక్కలకు డ్రిప్ విధానంలో నీటిని అందించేందుకు ప్రత్యేకంగా మోటారు అమర్చారు. అదేవిధంగా రెండు ఫౌయింటెన్‌ల కోసం 7.5హెచ్‌పీ, 5హెచ్‌పీ, 3హెచ్‌పీ విద్యుత్తు మోటార్లను అమర్చారు. పచ్చిక బయళ్లు తడిచేందుకు నీటితుంపరలు ఎగిసిపడేలా ఏర్పాట్లు చేశారు.

అరుదైన మొక్కలతో.. ఆకట్టుకునేలా

ఉద్యావనంలో మొత్తం 17,260 మొక్కల్ని నాటిస్తున్నట్లు అధికారులు చెబుతున్నారు. గ్రాండ్‌కార్న్ మొక్కలు 3000, హెడ్జ్‌ప్లాంట్ 8,000, ఫ్లవరింగ్ షెడ్స్ 4,000, ఆర్నమెంటల్ షెడ్స్ 2,000, ఫాక్స్‌టెయిల్ కాలమ్, ఫైకస్ పండా బాల్స్, టెర్మినాలియా మెంటాలికా, ఫైకస్ బ్లాక్‌బాల్స్ తదితర రకాలతో పాటు ఇతర పూలమొక్కల్ని నాటి అడుగడుగునా సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుతున్నారు.


ఉద్యానవన ముఖద్వారం

చివరి దశలో పనులు

ఎర్రన్నాయుడు పార్కు నిర్మాణం చివరి దశలో ఉంది. మొక్కలు నాటే ప్రక్రియ పూర్తయింది. పచ్చికబయళ్లు మరికొద్ది రోజుల్లో సిద్ధమవుతాయి. తెలుగుతల్లి, గౌతమబుద్ధుని విగ్రహాలను ఏర్పాటు చేశాం. ఎన్టీఆర్, ఎర్రన్నాయుడు విగ్రహాల ఏర్పాటుకు నిధుల కేటాయింపు లేదు. మంత్రి ఆదేశాల మేరకు ప్రారంభ తేదీని నిర్ణయిస్తాం.

- ఎస్.రామకృష్ణ, డీఈ,
గ్రామీణ నీటిసరఫరా విభాగం

సర్దార్ గౌతు లచ్చన్న ఆశయ సాధనకు పునరంకితం అవుతాం


గౌతు లచ్చన్నకు నివాళులు అర్పిస్తున్న జడ్పీ ఛైర్‌పర్సన్, ఎంపీ, ఎమ్మెల్యే, కలెక్టర్, తదితరులు

గుజరాతీపేట(శ్రీకాకుళం):న్యూస్‌టుడే: స్వాతంత్య్ర సమరంలో పోరాటం చేసి బడుగు, బలహీనవర్గాల అభ్యున్నతికి అహర్నిశలు కృషి చేసిన సర్దార్ గౌతు లచ్చన్న ఆశయ సాధనకు అంతా పునరంకితం అవుతామని జడ్పీ ఛైర్‌పర్సన్ చౌదరి ధనలక్ష్మి, ఎం.పి. కింజరాపు రామ్మోహన్నాయుడు, ఎమ్మెల్యే గుండ లక్ష్మీదేవి, జిల్లా తెదేపా అధ్యక్షురాలు గౌతు శిరీష ప్రతిన పూనారు. సర్దార్ గౌతు లచ్చన్న 108వ జయంతి సందర్భంగా బుధవారం స్థానిక డే అండ్ నైట్ కూడలిలోని సర్దార్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. జిల్లా రైతులు, కార్మిక వర్గాలకు న్యాయం చేయడానికి అనేక పోరాటలు చేసి ఎంతో మంది రాజకీయ నాయకులకు మార్గదర్శకునిగా నిలిచిన ఆయన సేవలు చిరస్మరణీయమని అన్నారు. జిల్లా కలెక్టర్ కె.ధనంజయరెడ్డి, జిల్లా తెదేపా ప్రధాన కార్యదర్శి సాధు చిన్నికృష్ణంనాయుడు, తెలుగు మహిళ జిల్లా అధ్యక్షురాలు మెట్ట సుజాత, నగర తెదేపా అధ్యక్ష, కార్యదర్శులు మాదారపు వెంకటేష్, చిట్టి నాగభూషణం, జిల్లా తెదేపా పూర్వపు అధ్యక్షులు చౌదరి బాబ్జీ, నగర తెదేపా నాయకులు పట్నాల పార్వతీశం, వారాధి సూర్యనారాయణ, సురకాశి వెంకటరావు, గుంటు చంద్రశేఖర్‌తో పాటు పలువురు కార్యకర్తలు పాల్గొని నివాళులు అర్పించారు.


డే అండ్ నైట్ కూడలి వద్ద గౌతు లచ్చన్న విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పిస్తున్న ఎం.పి. రామ్మోహన్నాయుడు, జిల్లా తెదేపా అధ్యక్షురాలు, సర్దార్ మనుమరాలు శిరీష

పారా మెడికల్ పోస్టు అభ్యర్థులకు మరో అవకాశం

గుజరాతీపేట(శ్రీకాకుళం), న్యూస్‌టుడే: జిల్లా సెలక్షన్ కమిటీ ఛైర్మన్ జిల్లా కలెక్టర్ ఆదేశం మేరకు 2002లో పారామెడికల్ పోస్టు ఎం.పి.హెచ్.ఎ. (మేల్) నియామకం కోసం నిర్వహించిన రాత పరీక్షకు హాజరై ప్రస్తుతం ఉద్యోగం లేనివారు వైద్య, ఆరోగ్యశాఖ వెబ్‌సైట్‌లో పొందుపర్చబడిన వ్యక్తులు సదరు పరీక్ష సమయం నాటికి పేర్కొన్న విద్య అర్హతలు, శిక్షణ అర్హతలు సంబంధిత ధ్రువపత్రాలతో పరిశీలనార్థం ఈ నెల 26 సాయంత్రం అయిదు గంటల్లోగా తన కార్యాలయంలో హాజరు కావాలని జిల్లా వైద్య, ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ సనపల తిరుపతిరావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. గవర్నమెంట్ ఆఫ్ తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ఉత్తర్వుల మేరకు ప్రజారోగ్య శాఖ, కుటుంబ సంక్షేమ శాఖ సంచాలకుల ఉత్తర్వులపై జిల్లా కలెక్టర్ ఆదేశంపై ,సంబంధిత అభ్యర్థులు నిర్ణీత గడువులోగా హాజరు కాకుంటే తదుపరి ప్రక్రియకు అనర్హులవుతారని పేర్కొన్నారు. సంబంధిత వ్యక్తుల వివరాలను డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ.శ్రీకాకుళం.ఎపి.జిఒవి.ఇన్ వెబ్‌సైట్ నుంచి పొందవచ్చని పేర్కొన్నారు.

అరసవల్లి న్యూస్‌టుడే

ఎక్కడికైనా వెళ్తే మీ ఇంట్లో దొంగలు పడతారనే భయం అక్కర్లేదు. మీరిక ధైర్యంగా విహార యాత్రలకు వెళ్లొచ్చు. విలువైన వస్తువులను ఇళ్లల్లోనే ఉంచుకోవచ్చు. అందుకు మీరు చేయాల్సిందల్లా పోలీసులకు సమాచారం ఇవ్వడమే. సమాచారం ఇచ్చిన వెంటనే పోలీసులు ఇంటికి సాంకేతిక పరిజ్ఞానాన్ని అనుసంధానం చేసి ఇంటి కదలికలపై ఓ కన్నేసి ఉంచుతారు. అందుకు ఒక ప్రత్యేక యాప్‌ను వినియోగిస్తున్నారు. దీన్ని మొట్టమొదటిసారిగా జిల్లాలో బుధవారం శ్రీకాకుళం గ్రామీణ ప్రాంతం రాజీవ్‌కాలనీకు చెందిన ఎ.పద్మలోచనరావు అనే వ్యక్తి ఇంట్లో ఏర్పాటు చేశారు. ఊరు వెళ్లే వ్యక్తి ఇంటికి రక్షణ కల్పించాలని లాక్‌డ్ హౌస్ మోనటరింగ్ సిస్టం (ఎల్‌హెచ్‌ఎంఎస్) యాప్ ద్వారా పోలీసులకు సమాచారం ఇవ్వాలి. అది వారి ఇంటి నుంచే ఇవ్వాలి. ఎందుకంటే అది అక్షాంశాలు, రేఖాంశాల ఆధారంగా ఆ ఇంటిని గుర్తిస్తుంది. అది ఎలాగో కింది చిత్రాల్లో చూడండి.

నిఘా నీడలో ఇళ్లు.. నిశ్చింతగా వెళ్లు..

● ప్రత్యేక యాప్‌తో సేవలు

● అమలులోకి తీసుకువచ్చిన పోలీసుశాఖ



1 యాప్ ద్వారా సమాచారం ఇచ్చిన వారింటికి పోలీసులు వస్తారు



2 ఎక్కడ ఏర్పాటు చేయాలో పరిశీలిస్తారు..




3 కెమెరాను ఇలా ఏర్పాటు చేస్తారు




4 కెమెరాలో కనిపిస్తున్న ఇంటి లోపల చిత్రం

నిషా సవారీ! ప్రాణాలు హరీ!!

మద్యం ఎన్నో కుటుంబాలను చిత్తు చేస్తోంది. ఇదే మద్యం ఎన్నో కుటుంబాలకు ఆ'వేదన' మిగుల్చుతోంది. రహదారి ప్రమాదాల్లో ఎక్కువగా మద్యం తాగడం వల్లే జరుతుండడంతో పోలీసు శాఖ కొరడా ఝులిపిస్తోంది. భారీగా జరిమానాలను విధించడమే కాదు..కేసులు నమోదు చేసి జైలుకు పంపుతోంది. ఇటీవల కాలంలో యువత ఎక్కువగా మద్యం సేవించి వాహనాలు నడపుతూ ప్రాణాలు పోగొట్టుకుంటుండడం ఆందోళన కలిగిస్తోంది. ఈనేపథ్యంలో 'న్యూస్‌టుడే' విశ్లేషణాత్మక కథనం.





● అతను ఎక్సైజ్‌శాఖలో ఉన్నతాధికారి. ఇటీవల పూటుగా తాగి కారు నడిపాడు. మత్తులో ఇద్దరిని ఢీకొట్టడంతో ఒక యువకుడు మృత్యువాత పడ్డాడు.

● పెళ్లై కొన్ని రోజులే అయ్యింది. స్నేహితులతో కలిసి పూటుగా మద్యం తాగి ద్విచక్రవాహనంపై ముగ్గురు వస్తూ మరో వాహనాన్ని ఢీకొట్టేశారు. అంతే అక్కడికక్కడే ఇద్దరు మృత్యువాత పడ్డారు. ఇటీవల పాలకొండ ప్రాంతంలో జరిగిన ఈ ఘటన రెండు కుటుంబాల్లో పెను విషాదం నింపింది.

● ఆటోలో 12 మంది ప్రయాణిస్తున్నారు. తాగిన డ్రైవర్ మరో వాహనాన్ని తప్పించబోయి వాహనాన్ని బోల్తాకొట్టించేశాడు. అంతే అందులోని వారంతా తీవ్రంగా గాయపడ్డారు. ఇటీవల రాజాం ప్రాంతంలో జరిగిన ఘటన పలు కుటుంబాల్లో కలకలం రేపింది'

● ఈ ఏడాది మేలో చిలకపాలెం కూడలి వద్ద రాత్రి 9 గంటల సమయంలో ఆటో ఎక్కేందుకు రోడ్డు మీద నిల్చున్న వ్యక్తులపై లారీ దూసుకుపోయింది. ఇద్దరు వ్యక్తులు అక్కడికక్కడే మృతిచెందారు. లారీ డ్రైవరు మద్యం తాగి వాహనం నడపడంతో ఈ ఘటన జరిగింది.

● ఈ ఏడాది జూన్‌లో ఒడిశాకు చెందిన కారు ఆగి ఉన్న లారీని ఢీకొనడంతో ఒకరు మృతి చెందారు. ఇద్దరు చికిత్స పొందుతూ మృతి చెందారు.



జిల్లాలో : జిల్లాకు సువిశాల జాతీయ రహదారి ఉంది. ఇటు పైడిభీమవరం నుంచి ఇచ్ఛాపురం వరకు తరచూ ప్రమాదాలు జరుగుతూనే ఉంటున్నాయి. దీనంతటికీ మద్యం తాగి వాహనాలు నడపడమే కారణమని తెలుస్తోంది. జాతీయ రహదారి పొడవున రహదారులకు ఇరువైపులా ఉన్న దుకాణాలు, దాబాల్లో మద్యం తాగి ప్రమాదాలకు కారకులవుతున్నారు. ముఖ్యంగా తాగి ఎక్కడపడితే అక్కడ నిలపడం, వంట చేసుకోడానికి ఆపడం, మలుపుల వద్ద తిరిగేటప్పుడు వచ్చే వాహనాలను గమనించకపోవడం, అనధికార మలుపులు వద్ద ప్రమాదాలు జరగడానికి కారణమవుతున్నాయి. పైడిభీమవరం, కోష్ట, రణస్థలం, సుభద్రాపురం, చిలకపాలేం, నవభారత్ కూడలి, పెదపాడు, సింగుపురం, నరసన్నపేట, కొత్తపేట, టెక్కలి, నందిగామ, పలాస, సోంపేట, ఇచ్ఛాపురం కూడళ్లు వద్ద రహదారి పక్కనే దాబాలు, హోటళ్లు వద్ద మద్యం తాగి మళ్లీ వాహనాలు నడుపుతుండడంతో ప్రమాదాలు సంభవిస్తున్నాయి.

నిరంతర తనిఖీలు




తాగి వాహనం నడిపి రహదారి ప్రమాదాలకు కారకులైతే కటాకటాలు లెక్కించాల్సిందే. డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులపై ప్రత్యేక దృష్టి సారించాం. నిరంతరంగా తనిఖీలు చేస్తున్నాం. ఏటా వేలాది మంది పట్టుబడుతున్నారు. మరిన్ని బ్రీత్ ఎనలైజర్లు కొత్తవి కొనుగోలు చేస్తున్నాం. అన్ని పోలీస్‌స్టేషన్లకు అదనంగా పంపిణీ చేస్తాం. మద్యం సేవించడం వల్లే రహదారి ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయి. మద్యం సేవించి రహదారి ప్రమాదాలకు కారకులవుతున్న వారిపై సుప్రీం కోర్టు ఆదేశాలు ఉన్నాయి. భారీగా జరిమానాతోపాటు జైలు శిక్ష తప్పదు. ఇలాంటి వారి వల్ల అమాయకులు బలవుతున్నారు. ఈవిషయాన్ని గుర్తించాలి.

\- త్రివిక్రమవర్మ, ఎస్పీ, శ్రీకాకుళం

మద్యం తాగి వాహనం నడిపి పట్టుబడిన కేసులు

సంవత్సరం	కేసులు	అపరాధ రుసుం (రూ.లక్షల్లో)
2014	347	4.22
2015	7,555	70.74
2016	7,527	70.45
2017	3,509	31.30



● ఆ'వేదన' మిగుల్చుతున్న ఘటనలు

● పూటుగా తాగి రహదారులపై చక్కెర్లు ● తనిఖీలతో మందు బాబుల పరేషాన్

● భారీగా నమోదవుతున్న కేసులు

న్యూస్‌టుడే, రాజాం, రణస్థలం

జిల్లా వ్యాప్తంగా 238 మద్యం దుకాణాలు, 17 బార్లుకు అనుమతులివ్వగా ఇప్పటికే 231 మద్యం దుకాణాలు, 16 బార్లు ద్వారా మద్యాన్ని ఏరులై పారిస్తున్నారు. అన్ని చోట్లా మద్యం దుకాణాలు ఏర్పాటై పోయాయి. తాగి ఆటోలు, లారీలు, బస్సులు వంటి భారీ వాహనాలూ నడుపుతున్నారు. పోలీసుల తనిఖీల్లో ఇలాంటి కేసులు ఎన్నో బట్టబయలవుతున్నాయి. పోలీసులకు సవాలక్ష పని ఒత్తిళ్లు. అయినా ఇటీవల కాలంలో 'శ్వాస విశ్లేషణ' పరీక్షలు నిర్వహిస్తున్నారు. అవసరమైన తనిఖీ పరికరాలు పూర్తిస్థాయిలో అందుబాటులో లేకపోవడంతో అన్ని రహదారుల్లో ఈ పరీక్షలు నిర్వహించలేక పోతున్నారు. అయినా రోజుకు సగటున 21 మంది మద్యం తాగి వాహనాలు నడుపుతూ పట్టుబడుతున్నారు.

మద్యం తాగి ట్రాఫిక్ నిబంధనలు పాటించక పోవడం వల్లే 95 శాతం ప్రమాదాలు జరుగుతున్నాయని పోలీసు శాఖ విశ్లేషణలో తేలుతోంది. రాత్రి 11 గంటల వరకు కొన్ని చోట్ల మద్యం దుకాణాలు, బార్లు తెరిచే ఉంటున్నాయి. బయటకు తాళం వేసి ఉన్నట్లు కనబడుతున్నా..వెనుక నుంచి రాత్రంతా అమ్మకాల జోరు కొనసాగుతోంది. ఇదంతా ఎక్సైజ్ అధికారుల కనుసన్నల్లో జరుగుతున్నా దాడుల్లేవు.

ముప్పేట దాడి: మద్యం తాగడం వల్ల మనిషి మానసిక స్థితిలో అనేక మార్పులు చోటు చేసుకుంటాయి. ఇవే ప్రమాదాలకు కారణమవుతున్నాయని వైద్య నిపుణులు చెబుతున్నారు. మత్తు వల్ల ఉద్రేకం, విచక్షణ, కంటిచూపు, ఏకాగ్రత లోపించి డ్రైవింగ్ చేయడంలో కష్టమవుతుంది. ఇదే ప్రమాదాలకు ప్రధాన కారణంగా నిలుస్తుంది. ఫలితంగా అమాయకులు బలైపోతున్నారు. రహదారులు అవే..వాహనాలు మాత్రం ఇటీవల కాలంలో భారీగా పెరిగిపోయాయి. ట్రాఫిక్‌ను దాటి దూసుకుపోతున్న వాహనాలను తప్పించుకుంటూ మద్యం మత్తులో డ్రైవ్ చేయడం అంత తేలిక కాదు.

శ్వాస విశ్లేషణ పరీక్షల్లో..

శ్వాస విశ్లేషణ పరికరాలు (బ్రీత్ ఎనలైజర్లు)తో పరీక్షలు నిర్వహిస్తున్నారు. పోలీసులు వాహనదారుల శ్వాసను పరీక్షించి శరీరంలోని ఆల్కహాలు శాతాన్ని లెక్కిస్తారు. 30 మిల్లీమీటర్లు దాటితే అంతే. వాహనాన్ని తక్షణం స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసుకొని వ్యక్తిని ఇంటికి పంపేస్తారు. తరువాత కోర్టుకు హాజరై జరిమానా చెల్లించాకే బండి చేతికి వస్తుంది. మద్యం తాగి వాహనం నడిపినప్పుడు ప్రమాదం జరిగి ఎవరైనా చనిపోతే ఆ వాహన దారునిపై హత్య కేసు నమోదవుతుంది. ఇతరులను ఢీకొట్టి తప్పించుకుపోతే తీవ్ర నేరంగా పరిగణిస్తారు. ఇలాంటి కేసుల్లో యావజ్జీవ ఖైదు పడే అవకాశాలు సైతం ఉంటాయని అధికారులు చెబుతున్నారు.



అందుకే ప్రమాదాలు



మద్యం తాగిన వ్యక్తి మానసిక స్థితిలో అనేక మార్పులు చోటు చేసుకుంటాయి. మద్యం మత్తు వల్ల ఉద్రేకం, విచక్షణ, కంటిచూపు, ఏకాగ్రత లోపించి డ్రైవింగ్ చేయడంలో కష్టమై రహదారి ప్రమాదాలకు కారణమవుతుంది. ఏకాగ్రత దెబ్బతినడంతో ప్రమాదాలకు ఎక్కువ ఆస్కారం ఉంటుంది. బ్రెయిన్, కిడ్నీలు, గుండె, ఇలా శరీరంలోని అన్ని అవయవాలు దెబ్బతింటాయి. ఇది ఆరోగ్యంపై పెను ప్రభావం చూపుతుంది.

\-డా. డి.నగేష్, వైద్యనిపుణుడు



కంద.. పెరిగిందింత

ఈ చిత్రాన్ని చూస్తే..ఇదేదో చెట్టు అనుకున్నారు! ఇది కంద మొక్క. పేరుకు మొక్కయిన ఆరుడుగుల ఎత్తు వరకు పెరిగి చూపరులను ఆకట్టుకుంటుంది. తాళ్లవలస పంచాయతీ సుభద్రపురం గ్రామంలోని బి.వీరలక్ష్మి ఇంటి పెరటలో ఇది పెరిగింది. ఈ విత్తనాన్ని ఆమె మూడు సంవత్సరాల కిందట రాజమహేంద్రవరం నుంచి తెచ్చి నాటారు. ఇంత పొడవు పెరిగిన విషయంపై 'న్యూస్‌టుడే' వ్యవసాయాధికారి ఆర్.అప్పారావు వివరణ కోరగా జన్యుపరమైన లోపం వల్ల కొన్ని మొక్కలు బరువుతో పెరుగుతాయని చెప్పారు.


లావేరు, న్యూస్‌టుడే

నేటిచిత్రం

గులాబీ మొక్క.. పెరుగుతోంది ఎంచక్కా

సాధారణంగా గులాబీ మొక్కలు మూడు లేదా నాలుగు అడుగుల ఎత్తు పెరుగుతాయి. నరసన్నపేట మండలం చెన్నాపురం గ్రామానికి చెందిన కొంక్యాణ నీరజాక్షి ఇంట్లోని గులాబీ మొక్క ఏకంగా 15 అడుగుల మేర పెరిగి చెట్టును తలపిస్తోంది. నాలుగు సంవత్సరాల క్రితం మొక్క నాటామని, ఎటువంటి రసాయనిక ఎరువులు వాడలేదని నీరజాక్షి తెలిపారు. ఉద్యానవన అధికారి తమ్మినాన అమరేశ్వరిని వివరణ కోరగా సారవంతమైన నేలలో నాటిన మొక్కలకు అధిక పోషకాలు అందడం వల్ల ఎత్తు పెరిగే అవకాశం ఉంటుందన్నారు.

\- (నరసన్నపేట (గ్రామీణం), న్యూస్‌టుడే




సామాజికాభివృద్ధికి కొత్త ఆలోచనలు చేస్తున్నారా? నిత్యం ప్రయోగాత్మక పరిశీలనలో ఉంటున్నారా? దేశాన్ని పీడిస్తున్న సమస్యలపై చింతిస్తున్నారా? చిన్నపాటి మార్పులతో కొత్తదనాన్ని కోరుకుంటున్నారా? అయితే మీ ఆలోచనలకు మహర్దశ పట్టినట్లే.

మీ కళాశాలలకు పరిమితమైపోతున్న సృజనకు పట్టం కట్టే సమయం ఆసన్నమైంది. మన దేశంలోని యువత ఆలోచనల కార్యరూపంగా దాల్చి మెరుగైన ఫలితాలు సాధించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకొంటుంది. ఇటువంటి ప్రాజెక్టులన్నింటినీ ఒక చోటుకు చేర్చి వాటిలో ఉత్తమమైనవి ఎంపిక చేసి బహుమతులు అందించి కార్యరూపంలోకి తీసుకువచ్చేందుకు అవసరమయ్యే సహాయం అందిస్తుంది. మరి ఇంకెందుకు సమయం ఆలోచనలను పంపించేద్దామా!

ఎచ్చెర్ల, న్యూస్‌టుడే

యువత ఆలోచనలను కార్యరూపంలోకి తీసుకువచ్చేందుకు కేంద్ర ప్రభుత్వం అఖిల భారత సాంకేతిక విద్యా మండలి ఆధ్వర్యంలో ఇండియా ఇన్నోవేషన్ ఇనీషియేటివ్ పేరిట కార్యక్రమాన్ని నిర్వహిస్తోంది. ఇప్పటి వరకూ ఎనిమిది సార్లు నిర్వహించారు. తొమ్మిదో సారి నిర్వహించే కార్యక్రమానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నారు. దీని ద్వారా దేశవ్యాప్తంగా ఉత్తమ సృజనపరులను గుర్తించి రివార్డులు ఇవ్వడంతో పాటు శిక్షణ సహాయంతో పాటు తగిన అవసరమైన అవకాశం కల్పిస్తారు.

మీ ఆలోచనలకు మహర్దశ



● సృజనకారులకు పిలుపు

● యువత నుంచి దరఖాస్తుల ఆహ్వానం

● ఏఐసీటీఈ ఆధ్వర్యంలో పోటీలు

దరఖాస్తు చేయాల్సిన తేదీ : ఆగస్టు 31లోగా పంపించాల్సి ఉంటుంది.

ఇలా చేయాలి : www.i3ciinnovation.in లో నమోదు చేసుకొని దరఖాస్తు చేయాలి.

ఎంపిక ప్రక్రియ ఇలా : విద్యార్థుల నూతన ఆలోచనల్లో ఉత్తమమైనవి ఎంపిక చేసి వారికి ముందస్తు శిక్షణ ఇస్తారు. తరువాత ఉత్తమ శ్రేణిలో నిలబడిన 20 మంది ప్రాజెక్టులను 13 ప్రాంతాల్లో జాతీయస్థాయిలో ప్రదర్శనకు అవకాశం ఇస్తారు. ఈ సమయంలో వారి నూతన ఆలోచనలతో రూపొందించిన ప్రాజెక్ట్‌ను పూర్తిగా వివరించాల్సి ఉంటుంది. ఆ తరువాత ఉత్తమ శ్రేణి సృజనకారులకు తగిన సహాయం, పెట్టుబడిదారితో అనుసంధానం చేస్తారు. అనంతరం ప్రభుత్వం , సంబంధిత సంస్థల నుంచి నిత్య పర్యవేక్షణ చేసి తగిన సహాయం అందిస్తారు.

ఈ రంగాలకు ప్రాధాన్యం: వ్యవసాయం, ఆరోగ్య సంరక్షణ, రోబోటెక్స్, కృత్రిమ ఇంటెలిజెన్స్, ఆటోమొబైల్, ఐటీ , ఐటీఈఎస్, క్లీన్ , రెన్యూవబుల్ ఎనర్జీ, కన్జ్యూమర్ ఎలక్ట్రానిక్స్, ఫుడ్ అండ్ టెక్నాలజీ, నానోటెక్నాలజీ, లైఫ్ సైన్సెస్, పారిశుద్ధ్యం, టెక్స్‌టైల్స్, రవాణ, సరకు రవాణా , నీరు వంటి రంగాల్లో ఆలోచనలు ఉండాలి.

విద్యార్థులకు ప్రోత్సాహం: ఇంజినీరింగ్ విద్యార్థులు వారి ఆలోచనలతో పలు సమస్యలకు పరిష్కారం చూపే సత్తా వారిలో ఉంటుంది. అందుకు వారికి తగిన ప్రోత్సాహం అవసరం. దీనికనుగుణంగా కేంద్ర ప్రభుత్వం చక్కటి పోటీను దేశ వ్యాప్తంగా నిర్వహిస్తుంది. వారి ఆలోచనలను దేశానికి ఉపయోగపడేలా చేస్తుంది. విద్యార్థులంతా దీన్ని వినియోగించుకోవాలి.

\- ఎం.గోవిందరాజు, ప్రధానాచార్యులు, వెంకటేశ్వర ఇంజినీరింగ్ కళాశాల.

గత ఏడాది స్ఫూర్తితో: ఇది విద్యార్థులకు మంచి అవకాశం. గత ఏడాది మా కళాశాల నుంచి రెండు బృందాలు పారిశుద్ధ్యం, వ్యవసాయ రంగాలపై తయారుచేసిన ప్రాజెక్టులు ఎంపికయ్యాయి. వీటిలో ఒక విద్యార్థి బృందం ప్రాజెక్ట్‌ను ప్రదర్శన కూడా చేసింది. ఈ ఏడాది కూడా విద్యార్థుల ఆలోచనలు పంపించేలా ప్రోత్సహిస్తున్నాం.

\- రాజేంద్రకుమార్, ఉపాధికల్పనాధికారి శివాని ఇంజనీరింగ్ కళాశాల

నిరుద్యోగులకు వరం

● ఆధునిక మార్కెటింగ్‌కు అనుగుణంగా శిక్షణ

● డీఆర్‌డీఏ ఆధ్వర్యంలో టీటీడీసీలో కార్యక్రమం



మీరు నిరుద్యోగులా?... ఉపాధి దొరకడం లేదని బాధపడుతున్నారా! తక్కువ విద్యార్హత వల్ల పనిలోకి తీసుకోవడం లేదా! నైపుణ్యాలు పెంచుకోవాలనుకుంటున్నారా! మంచి వేతనం ఆశిస్తున్నారా!... కార్పొరేట్ వ్యవహార శైలిని కోరుకుంటున్నారా! అయితే ఈ శిక్షణ తీసుకోండి

ఎచ్చెర్ల, న్యూస్‌టుడే

డీఆర్‌డీఏ ఆధ్వర్యంలో ఎచ్చెర్లలోని సాంకేతిక శిక్షణాభివృద్ధి కేంద్రంలో నిర్వహిస్తున్న శిక్షణ తరగతులు నిరుద్యోగులకు వరంగా మారాయి. ఇక్కడమారుతున్న కాలనుగుణంగా వ్యాపార రంగానికి అవసరమైన శిక్షణ ఇస్తున్నారు. అభివృద్ధి చెందిన సాంకేతిక పరిజ్ఞానాన్ని ఎలా వినియోగించాలో నేర్పుతున్నారు. ప్రస్తుత మార్కెట్ , వ్యాపారులు అవలంభిస్తున్న వ్యూహాలపై అవగాహన కల్పిస్తారు. ఈ రంగాల్లో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభించేలా తగిన నైపుణ్యాలు అందించి చక్కటి ఉపాధి అవకాశాలు అందిపుచ్చుకునేలా యువతను తయారు చేస్తున్నారు.

ప్రత్యేక కోర్సులు: ఏపీ ఉపాధి కల్పన మిషన్‌లో భాగంగా నూతన వ్యాపార రంగంలోకి వచ్చిన మార్పుల కనుగుణంగా తయారుచేసిన ఎస్‌ఆర్‌టీపీ శిక్షణ కార్యక్రమాన్ని ఎచ్చెర్లలోని సాంకేతిక శిక్షణాభివృద్ధి కేంద్రంలో నిర్వహిస్తున్నారు. రిటైల్ రంగాన్ని జోడించి ప్రత్యేక శిక్షణ ఇస్తున్నారు. వ్యాపార రంగంలో వినియోగదారులను ఆకట్టుకొనేలా సులభంగా ఆంగ్లంలో మాట్లాడడం, వారితో ఎలా ప్రవర్తించాలి, వ్యక్తిత్వం ఎలా ఉండాలి అనే అంశాలు నేర్పిస్తారు. వీటితోపాటు కంప్యూటర్ నైపుణ్యాలు నేర్పిస్తారు. ప్రస్తుతం ఈ శిక్షణకు సంబంధించి ప్రవేశాలు జరుగుతున్నాయి. 18 ఏళ్ల నుంచి 25 ఏళ్ల వయస్సున్న అవివాహితులు మాత్రమే అర్హులు. ఆసక్తి ఉన్న అభ్యర్థులకు చేరేందుకు వారం రోజుల గడువు ఉంది.

ఆన్‌లైన్ వ్యవహారాలపై: ఆన్‌లైన్ మార్కెటింగ్, సూపర్‌మార్కెటింగ్, రిటైల్, హోల్‌సేల్ మార్కెటింగ్ అంశాల్లో శిక్షణ ఇస్తారు. శిక్షణ పొందిన అభ్యర్థులకు ఆన్‌లైన్ వ్యాపార సంస్థలైన అమెజాన్, స్నాప్‌డీల్‌తోపాటు డీమార్ట్ , మోర్, బిగ్‌బజార్, స్పెన్సర్ వంటి సంస్థల్లో ఉద్యోగాలు కల్పిస్తున్నారు.

కార్పొరేట్ కొలువుల స్థాయిలో



సాంకేతిక శిక్షణాభివృద్ధి కేంద్రంలో జిల్లాలోని యువతకు ప్రస్తుత వ్యాపార రంగంలో వచ్చిన మార్పుల కనుగుణంగా శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నాం. అధునాతన కంప్యూటర్ ప్రయోగశాల, గ్రంథాలయం, ఆహ్లాదకర వాతావరణంలో శిక్షణ సాగుతోంది. నూతన వ్యాపార రంగంలో ఉపాధి పొందేందుకు వీలుగా చర్యలు తీసుకొంటున్నాం.

\- జీ.సీ.కిషోర్‌కుమార్, డీఆర్‌డీఏ పథ సంచాలకులు.

ఎంపీఈవోల నియామకానికి దరఖాస్తుల ఆహ్వానం

శ్రీకాకుళం నగరం, న్యూస్‌టుడే: ఉద్యానవనశాఖలో 22 మంది బహుళ ప్రయోజన విస్తరణ అధికారులను(ఎంపీఈవోలు) నియమిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ కె.ధనంజరెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఒప్పంద పద్ధతిన నెలకు రూ.12 వేల పారితోషికం చెల్లించే ప్రాతిపదికన ఉద్యానవన కార్యకలాపాలు విస్తరించేందుకు ఎంపీఈవోల ఆవశ్యకత ఉందని తెలిపారు. హార్టికల్చర్, డిగ్రీ, డిప్లమో, బీస్సీలో డిగ్రీ చదివిన ఆసక్తి గల అభ్యర్థులు ఈ నెల 27వ తేదీలోగా ఉద్యానవనశాఖ సహాయ సంచాలకుల కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలన్నారు.

సమస్య పరిష్కరించేవరకు పోరాటం ఆగదు

అగ్రిగోల్డ్ బాధితుల బస్సుయాత్ర ప్రారంభంలో నేతలు

ఇచ్ఛాపురం, న్యూస్‌టుడే: ఉద్యమాల గెడ్డ శ్రీకాకుళం జిల్లా.. ఇక్కడ ఏ ఉద్యమం సాగించినా అది దేశవ్యాప్తంగా ప్రత్యేకతను చాటుకుంటోంది. అందులోనూ స్వాంతత్రోద్యమ నాయకుడు సర్ధార్ గౌతులచ్చన్న జయంతి. ఈ గెడ్డపై ఈరోజు చేపట్టిన ఉద్యమం అగ్రిగోల్డ్ బాధితుల కన్నీళ్లు తుడుస్తుంది.. ఆర్థికంగా చితికిపోయిన ఎన్నో కుటుంబాలకు బాసటగా నిలుస్తుందని' లోక్‌సత్తా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు భీశెట్టి బాబ్జీ, సీపీఐ రాష్ట్ర సహకార్యదర్శి, **అగ్రిగోల్డ్ బాధితుల సంఘ రాష్ట్ర గౌరవాధ్యక్షులు మప్పాళ్ల నాగేశ్వరరావు,** మరో సహా కార్యదర్శి జేవీ సత్యనారాయణ(నాని) పేర్కొన్నారు. బుధవారం ఇచ్ఛాపురం నుంచి అమరావతి వరకు అగ్రిగోల్డ్ బాధిత సంక్షేమసంఘం నిర్వహించే చైతన్య బస్సుయాత్రను ప్రారంభించేందుకు వారు ఇచ్ఛాపురం వచ్చారు. బస్సు వద్ద ముప్పాళ్ల ఇతర ఉద్యమ నాయకులు నినాదాలు చేస్తుండగా, నాని జెండా ఊపి యాత్రను ప్రారంభించారు. అంతకుముందు దాసన్నపేట కూడలిలో జరిగిన బహిరంగ సభలో వారు మాట్లాడారు. రాష్ట్రంలో 19.52లక్షల మంది, ఇతర రాష్ట్రాలతో కలిపి 32 లక్షల మంది అగ్రిగోల్డ్ బాధితులు ఉన్నారని, వారినుంచి రూ.7,600కోట్లు సంస్థ సేకరించిందని ముప్పాళ్ల నాగేశ్వరరావు పేర్కొన్నారు. 2015 జనవరి తరువాత రాష్ట్రవ్యాప్తంగా 145 మంది అగ్రిగోల్డ్ బాధితులు చనిపోయినా, రాష్ట్ర ప్రభుత్వంలో చలనం లేకపోవడం బాధాకరమన్నారు. గత మార్చి23న శాసనసభలో మాట్లాడిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మూడు నెలల్లో సమస్యను పరిష్కరిస్తామని చెప్పారు. చనిపోయిన వ్యక్తుల కుటుంబాలకు రూ.5లక్షల చొప్పున నష్ట పరిహారం అందిస్తామన్నారు. ఇవేమీ చేయలేదు. రూ.20 వేలలోపు చెల్లించిన ఖాతాదారులు 14 లక్షల మంది ఉన్నారు. వారికి ప్రభుత్వమే చెలించి, ఆస్తుల వేలం అనంతరం తిరిగి తీసుకోవచ్చునని ప్రభుత్వానికి సూచించారు. బస్సు యాత్ర ముగిసేలోగా ప్రభుత్వం పరిష్కార చర్యలు చేపట్టాల్సిందేనని ముప్పాళ్ల నాగేశ్వరరావు డిమాండు చేశారు. లోక్‌సత్తా రాష్ట్ర అధ్యక్షులు భీశెట్టి బాబ్జీ మాట్లాడుతూ, అగ్రిగోల్డ్ యాజమాన్యం, ప్రభుత్వం కలసి బాధితులను మోసం చేస్తున్నాయని ఆరోపించారు. సీపీఐ రాష్ట్ర సహ కార్యదర్శి సత్యనారాయణ మాట్లాడుతూ, అగ్రిగోల్డ్ బాధితులకు న్యాయం జరిగేవరకు పోరాటం ఆగదన్నారు. సమావేశంలో అగ్రిగోల్డ్ బాధిత సంక్షేమసంఘం రాష్ట్ర అధ్యక్షులు బి.విశ్వనాధరెడ్డి, శ్రీకాకుళం జిల్లా సంఘం అధ్యక్షులు ఎం.జయసింహ, బాధితుల సంఘ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి.తిరుపతిరావు, శ్రీకాకుళం జిల్లా సీపీఐ కార్యదర్శి సిహెచ్.వెంకటరమణ, ఏపీ రైతుసంఘ అధ్యక్షులు వి.హనుమారెడ్డి, లోక్‌సత్తా రాష్ట్రస్టీరింగ్ కమిటీ సభ్యుడు పి.రాంబాబు, ఒడిశా బాధిత సంఘం అధ్యక్షులు ఐ.చంద్రరావులతో పాటు బీవీ చంద్రశేఖర్ (కడప), ఎన్.నాగలక్ష్మి (తూర్పుగోదావరి), మల్లిఖార్జున (కర్నూలు), జీవీ ప్రసాద్ (నెల్లూరు), డి.సుధాకర్ (ఒంగోలు), అగస్త్యన్ (గుంటూరు), మస్తాన్ (పశ్చిమగోదావరి), ఎస్.శ్రీనివాసరావు (అనంతపురం), జయంతి (చిత్తూరు), మధు (విశాఖ), ఇచ్ఛాపురం సంఘ ప్రతినిధులు పి.వెంకటరావు, ప్రసాద్, గిరిబాబు (సోంపేట), గోవింద్ (శ్రీకాకుళం) పాల్గొన్నారు.



బహిరంగ సభలో మాట్లాడుతున్న ముప్పాళ్ల నాగేశ్వరరావు



గేయాలు ఆలపిస్తున్న ప్రజానాట్యమండలి సభ్యులు

శ్రీముఖ లింగేశ్వర దర్శనం

● గురువారం తెల్లవారుజామున 5 గంటలకు సుప్రభాత సేవ. ● ఉదయం 6 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు సర్వదర్శనం. ● ఆ సమయంలో శివపంచాయతన ఉన్న లక్ష్మీదేవికి ప్రత్యేక పూజలు. ● మధ్యాహ్నం 12.30 గంటల నుంచి ఒంటి గంట వరకు అన్న భోగం. ● మధ్యాహ్నం ఒంటి గంట నుంచి 2 గంటల వరకు కవాట బంధనం. ● మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు సర్వదర్శనం. ● 5.30 గంటలకు నీరాజనం. ● సాయంత్రం 6 గంటల నుంచి లక్ష్మీ సహస్రనామ స్తోత్ర పారాయణం. ● క్షీరాన్నభోగం, మంత్ర పుష్పం ● రాత్రి 8 గంటలకు పవళింపు సేవ.

- న్యూస్‌టుడే (శ్రీముఖలింగం), జలుమూరు



ఒక వైపే వర్షం

బుధవారం సరుబుజ్జిలిలో వర్షం కురిసింది. వర్షం అయితే ఇక్కడో ఆసక్తికర అంశముంది. ఏబీ రహదారిపై ఒక వైపు భారీ వర్షం కురుస్తూ, మరో వైపు అసలు కురువకుండా కనిపించి చూపరులను ఆకుట్టుకుంది. – హిరమండలం, న్యూస్‌టుడే.

పాసుపుస్తకం... ఇక సులభం



తహసీల్దార్ కార్యాలయం

★ మీసేవల్లోనే పొందే అవకాశం
★ రైతులకు ప్రయోజనం
★ అందుబాటులోకి కొత్త విధానం

పాలకొండ, న్యూస్‌టుడే

బ్యాంకు రుణం కావాలన్నా... పరిహారం పొందాలన్నా... చివరికి భూమి విక్రయించాలన్నా రైతులకు పట్టాదారుపాసుపుస్తకం తప్పనిసరి. పట్టాదారు పాసుపుస్తకం పొందాలంటే రైతులకు తలకు మించిన భారమే. నెలల తరబడి రెవెన్యూ కార్యాలయాల చుట్టూ తిరగాల్సిందే. అధికారులకు ఎప్పుడు కుదిరితే అప్పుడు పాసుపుస్తకం అందిస్తారు. ఇలా రైతులు పట్టాదారు పాసుపుస్తకం కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇకపై రైతులు పట్టాదారుపాసుపుస్తకాలం కోసం రెవెన్యూ అధికారుల చుట్టూ తిరగాల్సిన పనిలేదు. ప్రభుత్వం నేరుగా మీ సేవా కేంద్రాల ద్వారానే పట్టాదారు పాసుపుస్తకాలను అందించే ప్రక్రియకు శ్రీకారం చుట్టింది.

ఇదీ పరిస్థితి...

- పాలకొండకు చెందిన ఓ రైతు తన పట్టాదారుపాసుపుస్తకానికి తహసీల్దార్ కార్యాలయం చుట్టూ కొన్ని నెలలుగా తిరుగుతున్నాడు. ఇవ్వనని చెప్పడంలేదు కానీ, పాసుపుస్తకం ఇవ్వడం లేదు.
- వీరఘట్టం మండలంలోని హుస్సేన్‌పురం గ్రామానికి చెందిన కొందరు రైతులు గత కొద్ది రోజులుగా పట్టాదారు పాసుపుస్తకాల కోసం రెవెన్యూ కార్యాలయం చుట్టూ తిరుగుతున్నారు.
- ఓ రెవెన్యూ ఉద్యోగి పట్టాదారు పాసుపుస్తకం కోసం రూ.వేలల్లో సొమ్ము డిమాండు చేసి గతంలో ఏసీబీ అధికారులకు చిక్కాడు.

బయోమెట్రిక్ ఆధారంగా...

మీసేవ కేంద్రాలు, మీభూమిపోర్టల్ నుంచి పట్టాదారు పాసుపుస్తకాలు పొందే వీలును ప్రభుత్వం అందుబాటులోకి తీసుకువచ్చింది. ధరఖాస్తుదారుడు మీసేఆ కేంద్రంలో సంప్రదిస్తే బయెమెట్రిక్ విధానంలో వేలిముద్రల ఆధారంగా వెబ్‌ల్యాండ్‌లోని వివరాలు పరిశీలించి భూమి హక్కుపత్రంతో కూడిన పాసుపుస్తకాన్ని అందిస్తారు. అవకతవకలకు ఆస్కారం లేకుండా ఈ విధానంలో అధికారులు పూర్తి భద్రతా చర్యలు తీసుకున్నారు. పట్టాదారు నిర్ధారణ, భూ రికార్డుల పరిశీలన, మీ సేవా కేంద్రం నిర్వహకుడి గుర్తింపు సరిపోలిన తరువాత ప్రత్యేకమైన సంఖ్యను కేటాయించడంతోపాటు క్యూఆర్ కోడ్, ఐపీ చిరునామా, తహశిల్దార్ డిజిటల్ సంతకంతో పాసుపుస్తకం జారీ అవుతుంది.

పారదర్శకతకు పెద్దపీట

గతంలో పట్టాదారు పాసుపుస్తకం పొందాలంటే ఓ ప్రహసనంగా ఉండేది. రూ.పదివేలకు పైగా రెవెన్యూ అధికారులకు చెల్లిస్తేనే గాని పట్టాదారుపాసుపుస్తకం వచ్చేది కాదు. దీంతోపాటు రైతులు నెలల తరబడి కార్యాలయాల చుట్టూ తిరగాల్సి వచ్చేది. రైతులు తమ పనులు మానుకుని కార్యాలయాలచుట్టూ తిరగాల్సి వచ్చేది. కానీ ఈ నూతన విధానంలో ఆ పరిస్థితికి ప్రభుత్వం అడ్డుకట్టవేసింది. కేవలం 1బితో రైతు ఆధార్ ఖాతా నెంబరు అనుసంధానమైతే చాలు నేరుగా మీసేవా కేంద్రాల్లో రూ.25 చెల్లించి పొందవచ్చు.

జిల్లాలో ఇదీ పరిస్థితి

జిల్లాలో ఇప్పటివరకు మీసేవా కేంద్రాల్లో 153 మంది రైతులు పట్టాదారుపాసుపుస్తకాలు పొందారు. అంతకు ముందే మరో 341 మంది రైతులు రెవెన్యూ కార్యాలయాల్లో పట్టాదారుపాసుపుస్తకాల కోసం దరఖాస్తులు చేసుకున్నారు. వీరికి అధికారులు పాసుపుస్తకాలు అందించాల్సి ఉంది. నూతన విధానంపై అధికారులు రైతులకు క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించాల్సి ఉంది.

ప్రయోజనమే

నేరుగా మీసేవా కేంద్రాల్లో పట్టాదారుపాసుపుస్తకాలు పొందేలా ప్రభుత్వం నిర్ణయించడం రైతులకు ఎంతో ప్రయోజనం కల్గిస్తుంది. రైతులంతా పట్టాదారుపాసుపుస్తకాల కోసం కార్యాలయాల చుట్టూ తిరగాల్సి వస్తుంది. అధికారులు సకాలంలో అందించకపోవడంతో నష్టపోవాల్సి వస్తుంది. కొత్త విధానం రైతులకు ప్రయోజనమే.

- సన్యాసప్పడు, రైతు

అవగాహన పెంచాలి

నూతన విధానంపై రైతుల్లో అవగాహన పెంచాలి. గతంతో పోలిస్తే నూతన విధానం రైతులకు ప్రయోజనం కల్పించేదిగా ఉంది. గతంలో పట్టాదారుపాసుపుస్తకాల కోసం వ్యయప్రయాసల కోర్చాల్సి వచ్చేది. నూతన విధానంలో ఈ పరిస్థితి ఉండదు.

- అప్పలనాయుడు, రైతు

కొత్త విధానం అందుబాటులోకి...

ఇకపై రైతులు పాసుపుస్తకాలు పొందడం మరింత సులభతరమైంది. మీసేవా కేంద్రాల్లో పాసుపుస్తకాలు పొందేలా ప్రభుత్వం నూతన విధానం అందుబాటులోకి తీసుకువచ్చింది. రైతులు తమ 1బికు ఆధార్‌నెంబరు జోడించుకోవడం తప్పనిసరి. ఈ విధానం ఇప్పటికే అమల్లోకి వచ్చింది. **- రెడ్డి గున్నయ్య, ఆర్డీవో**



కొత్తగా జారీ చేస్తున్న పాసుపుస్తకాలు

1.19లక్షల గృహాలకు జియోట్యాగింగ్ ప్రక్రియ పూర్తి

డీపీఓ బి.కోటేశ్వరరావు

సారవకోట, న్యూస్‌టుడే: జిల్లాలో మొత్తం 5,45,163 గృహాలు ఉండగా ఇప్పటి వరకు 1,19,119 గృహాలకు జియోట్యాగింగ్ ప్రక్రియ పూర్తయినట్లు జిల్లా పంచాయతీ అధికారి బి.కోటేశ్వరరావు తెలిపారు. సారవకోట మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం సాయంత్రం కార్యదర్శులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఈ నెలాఖరులోగా శతశాతం గృహాల జియోట్యాగింగ్ ప్రక్రియ పూర్తిచేసేలా చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. జిల్లాలో ఉన్న 1100 పంచాయతీల్లో 12358 మురుగుకాల్వలు ఉండగా వాటి పొడవు 1320.18 కిలోమీటర్లు అని చెప్పారు. ఇప్పటివరకు 10886 మురుగుకాల్వల్లో చెత్తతొలగింపు పనులు పూర్తి చేశామన్నారు. మురుగుకాల్వలను ఎప్పటికప్పుడు శుభ్రం చేసేలా కార్యదర్శులకు ఆదేశాలు జారీ చేశానన్నారు. విధులు నిర్లక్ష్యం చేస్తే కఠిన చర్యలు తప్పవన్నారు. ఇప్పటికే నలుగురు కార్యదర్శులపై సస్పెన్షన్ వేటుపడిందని అందులో ఒకరి సస్పెన్షన్ ఉపసంహరించుకున్నట్లు వివరించారు.

మరుగుదొడ్ల నిర్మాణాలపై దృష్టిసారించాలి

గ్రామాల్లో వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణాలపై దృష్టిసారించాలని ఎంపీడీవో ఎం.ఈశ్వరరావుతో పాటు కార్యదర్శులకు సూచించారు. మరుగుదొడ్ల నిర్మాణంతో పాటు, చెత్తనుంచి సంపదతయారీ కేంద్రాల ఏర్పాటులో సారవకోట మండలం జిల్లాలో ప్రథమస్థానంలో ఉండాలన్నారు. కార్యదర్శులు సక్రమంగా పనిచేసి ప్రభుత్వ సూచనలను తూ.చ. తప్పకుండా అమలు చేయాలన్నారు. సక్రమంగా పని చేయకపోతే కలెక్టరు దృష్టికి తీసుకెళ్లి జీతాలు నిలిపివేస్తామన్నారు. సోలార్‌తో పనిచేసే మంచినీటి పథకాల ట్యాంకులను కూడా శుభ్రం చేయించాలన్నారు. మండల పరిషత్ ద్వారా అంగన్‌వాడీ కేంద్రాలకు అవసరమైన విద్యుత్తు సౌకర్యం, ఫ్యాన్లు, దీపాల వంటి వస్తువులు అందజేయాల్సి ఉన్నప్పటికీ సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని ఎంపీడీఓ ఎం. ఈశ్వరరావు డీపీఓకు తెలియజేయడంతో ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. త్వరలోనే సమావేశం ఏర్పాటు చేసి ఐసీడీఎస్ అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని ఎంపీడీఓకు సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న డీపీఓ కోటేశ్వరరావు

జీఓ నెంబరు 64 రద్దు చేయాలి

నైర వ్యవసాయ విద్యార్థుల ఆందోళన

కలెక్టరేట్(శ్రీకాకుళం), న్యూస్‌టుడే: ప్రభుత్వ వ్యవసాయ కళాశాలల్లో చదువుతున్న వ్యవసాయ విద్యార్థులకు నష్టం కలిగించే జీఓ నంబరు 64ను తక్షణమే రద్దు చేయాలని నైర వ్యవసాయ కళాశాల విద్యారులు డిమాండ్ చేశారు. గత కొద్ది రోజులుగా ఆందోళన కొనసాగుతోంది. బుధవారం కళాశాలలోకి సిబ్బందిని వెళ్లకుండా అడ్డుకున్నారు. అనంతరం వ్యవసాయ కళాశాల ప్రధాన ద్వారం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు విద్యార్థులు మాట్లాడుతూ జాతీయ స్థాయి గుర్తింపు ఉన్న ఐసీఏఆర్ ఒక్క ఆచార్య ఎన్.జి.రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయానికి మాత్రమే ఉందని, దీని వల్ల ప్రభుత్వంలో వ్యవసాయాధికారి నియామకాల్లో తమకు ప్రాధాన్యం ఉంటుందన్నారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం జీఓ నంబరు 64ను విడుదల చేసి, ఐసీఏఆర్ గుర్తింపు లేకపోయినా వ్యవసాయాధికారి నియామకాల్లో అవకాశం కల్పించే విధంగా వెసులుబాటు కల్పించిందని తెలిపారు. దీని వల్ల ప్రభుత్వ వ్యవసాయ కళాశాలలో చదువుతున్న విద్యార్థులకు అన్యాయం జరుగుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని 16వ జీఓను యథావిధిగా అమలు చేయాలని కోరారు. ఈ ఆందోళనలో వ్యవసాయ విద్యార్థులు బి.చలపతి, టి.వినయ్‌కుమార్, రవికుమార్, సతీష్, తదితరులు పాల్గొన్నారు.

కలెక్టరేట్(శ్రీకాకుళం), న్యూస్‌టుడే: జీఓ నంబరు 16ను కొనసాగించేవరకు ఆందోళన కొనసాగిస్తామని కింజరాపు ఎర్రన్నాయుడు వ్యవసాయ కళాశాల విద్యార్థులు పేర్కొన్నారు. బుధవారం డే అండ్ నైట్ కూడలి నుంచి ఏడు రోడ్ల కూడలి వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ జీఓ నంబరు 64ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం విడుదల చేసిన ఈ జీఓ వల్ల నకిలీ పట్టాలు పొందిన విద్యార్థులకు ప్రభుత్వ ఉద్యోగాలు వచ్చే అవకాశం కల్పించడం అన్యాయమన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు సాయిచరణ్, మనోజ్‌కుమార్, హరీష్‌బాబు, దిలీప్, నవీన్‌రాజా, గణేష్ తదితరులు పాల్గొన్నారు.



నైర వ్యవసాయ కళాశాల వద్ద ధర్నా చేస్తున్న విద్యార్థులు

పాఠశాలల్లో తాగునీటి సౌకర్యానికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలి

కలెక్టర్ ధనంజయరెడ్డి

శ్రీకాకుళం నగరం, న్యూస్‌టుడే: జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలు, కేజీబీవీల్లో తాగునీరు, మరుగుదొడ్లకు నిరంతర నీటి సరఫరాకు అవసరమైన ప్రతిపాదనలు తయారుచేయాలని సంబంధిత శాఖల అధికారులను కలెక్టర్ కె.ధనంజయరెడ్డి ఆదేశించారు. బుధవారం తన కార్యాలయంలో అధికారులతో ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని పరిశ్రమల నిర్వాహకులు సామాజిక బాధ్యతగా ఈ సదుపాయాలు కల్పించేలా వారిని ఒప్పించనున్నట్లు తెలిపారు. ఈ పనులకు సంబంధించి ఇంకా అవసరమైన నిధులు ఎంపీ ల్యాడ్స్, జిల్లా ప్రత్యేక నిధులతో కూడా మంజూరుకు చర్యలు తీసుకుంటానని చెప్పారు. మూడు నెలల్లో ఈ పనులు పూర్తయ్యేలా ప్రణాళికలు రూపొందించాలన్నారు. జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలు, కెజీబీవీలకు నీటి సౌకర్యం కోసం రూ.13 కోట్ల మేర నిధులు అవసరం అవుతాయని ఈ సందర్భంగా ఎస్ఎస్ఏ ఇంజినీరింగ్ అధికారులు కలెక్టర్‌కు తెలియజేశారు. ఈ సమావేశంలో జిల్లా పరిశ్రమలశాఖ జనరల్ మేనేజర్ బి.గోపాలకృష్ణ, ఎస్ఎస్ఏ పీవో ఎస్.త్రినాధరావు, ఈఈ పి.సుగుణాకరరావు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ కె.ధనంజయరెడ్డి

నిర్వాసితుల కాలనీల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలి

శ్రీకాకుళం నగరం, న్యూస్‌టుడే: వంశధార నిర్వాసితుల కాలనీల్లో పూర్తిస్థాయిలో మౌలిక సదుపాయాల పనులు పూర్తి చేయాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ కె.ధనంజయరెడ్డి ఆదేశించారు. నిర్వాసితుల కాలనీల్లో మౌలిక వసతుల ఏర్పాటుపై బుధవారం తన కార్యాలయంలో అధికారులతో సమీక్షించారు. కాలనీల్లో ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అన్ని చర్యలు చేపట్టాలన్నారు. విద్యుత్తు, తాగునీరు, రహదారులు, పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాల ఏర్పాటుతో పాటు వాటికి అవసరమైన భవనాలు వంటి సౌకర్యాలకు అధిక ప్రాధాన్యం కల్పించాలని ఆదేశించారు. అందుకు అవసరమైన ప్రతిపాదనలు తయారు చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జేసీ కె.వి.ఎన్.చక్రధరబాబు, పీఆర్ ,ఆర్‌డబ్ల్యుఎస్, తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

'పారిశ్రామికవేత్తల కోసమే పురుషోత్తపట్నం పథకం'

ఇచ్ఛాపురం, న్యూస్‌టుడే: రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మంగళవారం తూర్పుగోదావరి జిల్లాలో ప్రారంభించిన ఎత్తిపోతల పథకం రైతుల కోసం కాదని, పారిశ్రామికవేత్తల అభివృద్ధి కోసమేనని లోక్‌సత్తా ఏపీ రాష్ట్ర అధ్యక్షులు బీశెట్టి బాబ్జి విమర్శించారు. బుధవారం ఇచ్ఛాపురంలో జరిగిన కార్యక్రమంలో పాల్గొనేందుకు వచ్చిన ఆయన ఈ ఆరోపణ చేశారు. తూ.గో. జిల్లా సీతానగరం మండలంలోని పురుషోత్తపట్నం ఎత్తిపోతల పథకాన్ని ముఖ్యమంత్రి ప్రారంభించడంపై బాబ్జి ఆరోపణలుచేశారు. ఈ పథకం వలన రైతులకు ఏ ప్రయోజనం లేదన్నారు. అన్నిపనులూ పూర్తిచేశాక ప్రారంభించివుంటే బాగుండేదన్నారు. ఇప్పటికే చేపట్టిన పోలవరం, పట్టిసీమ ప్రాజెక్టులు ఎప్పటికి పూర్తవుతాయో తెలియని పరిస్థితి. రైవాడ రైతులతో పాటు ఉత్తరాంధ్ర జిల్లాలోని రైతులకు సాగునీరు అందాలంటే ముందుగా బుచ్చయ్య రిజర్వాయర్, పాటిపూడి రిజర్వాయర్లను పూర్తిచేయాలని, అలాచేస్తే ఇచ్ఛాపురం వరకు 11లక్షల హెక్టార్ల పంట భూములకు సాగునీరు పుష్కలంగా అందుతుంది. ఈ వివరాలను ప్రభుత్వానికి తెలియజెప్పి, రైతులకు ప్రయోజనం చేకూర్చడమే పరమావధిగా లోక్‌సత్తా పార్టీ పనిచేస్తోందన్నారు. అగ్రిగోల్డ్ బాధితులకు రూ.1,180కోట్లు అడ్వాన్సుగా ఇచ్చివుంటే, ఆత్మహత్యలు, బలవన్మరణాలు జరిగేవి కావన్నారు. ఇప్పటికైనా రూ.5వేల కోట్లను అందించి, అగ్రిగోల్డ్ బాధితులను ఆదుకోవలసిన అవసరం ప్రభుత్వంపై ఉందని, అందుకే తాము ప్రజల పక్షాన పోరాటం సాగిస్తున్నామని లోక్‌సత్తా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు బాబ్జి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అడహాక్ కమిటీ రాష్ట్ర సభ్యులు పి.రాంబాబు, ఇచ్ఛాపురం నియోజకవర్గ అధ్యక్షులు దక్కత కృష్ణమూర్తి రెడ్డి, పట్టణ నాయకుడు డి.ప్రతాప్ తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న లోక్‌సత్తా అధ్యక్షులు బాబ్జి

ఈటీవీలో ఈనాడు

ఉదయం

05-45: ఆరాధన, 06-30: అన్నదాత, 07-00: ఈటీవీ న్యూస్, 07-30: శుభమస్తు: శిరిడిసాయి అనుగ్రహం కోసం గురువారం పాటించాల్సిన నియమాలు...?, ఇంట్లో ఉండాల్సిన లక్ష్మీప్రదమైన వస్తువులు..., 08-30: టాలీవుడ్ టైమ్, 09-00: ఈనాడు సినిమా: జగన్మోహిని (నరసింహరాజు, ప్రభ).

మధ్యాహ్నం

12-00: అభిరుచి: మునుములు 'చెనా బీట్‌రూట్ మసాలా', మీచేతి వంట 'పాలకపకోడి కర్రీ', 'బీరకాయ బొబ్బర్ల కర్రీ', జస్ట్ ఏ మినిట్ 'బ్రెవెజ్ శాండ్‌విచ్' తయారు చేసే విధానం, ఇంటింటి వంటింటి చిట్కాలు..., 01-00: స్టార్ మహిళ (గేమ్ షో), 02-00: అభిషేకం (డైలీ సీరియల్), 02-30: అత్తారింటికి దారేది (డైలీ సీరియల్), 03-00: సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు (డిడి 2) (డైలీ సీరియల్), 03-30: ఆడదే ఆధారం (డైలీ సీరియల్).

సాయంత్రం

04-00: వసంతం (డైలీ సీరియల్), 04-30: జీన్స్-2(రిపీట్), 05-30: ఆడాళ్ళూ మజాకా: (రావులపాలెం ఆతివల అల్లరి ఆటల సందడి), 06-00: శ్రీ భాగవతం (భక్తి రసాత్మక ధృశ్య కావ్యం) (డైలీ సీరియల్), 06-30: ఒకరికి ఒకరు (డైలీ సీరియల్)

రాత్రి

07-00: సావిత్రి (డైలీ సీరియల్), 07-30: మనసు మమత (డైలీ సీరియల్), 08-00: స్వాతిచినుకులు (డైలీ సీరియల్), 08-30: నా పేరు మీనాక్షి (డైలీ సీరియల్), 09-00: ఈటీవీ న్యూస్, 09-30: జబర్దస్త్ (ఐత్యాల్ కామెడీ షో): వినోదాల విందు... 10-30: జబర్దస్త్ జల్సాల్లు...

ఈటీవీ ప్లస్

ఉదయం 11.00 కిక్ రిపీట్
మధ్యాహ్నం 12.00 జబర్దస్త్ రిపీట్
01.00 ఆనంద్‌బ్రహ్మ రిపీట్
01.15 డీజే రిపీట్
01.30 పటాస్ రిపీట్
02.00 అల్లరే అల్లరి రిపీట్
02.30 సరదాగా కాసేపు రిపీట్
03.00 తారక్ మామా అయ్యోరామ రిపీట్
03.30 ఈ-జంక్షన్ రిపీట్
సాయంత్రం 04.30 ఎక్స్‌ప్రెస్ రాజా
05.00 జిల్ జిల్ జిగా
06.00 అమృతం రిపీట్
06.30 ఎక్స్‌ప్రెస్ రాజా
రాత్రి
07.30 తారక్ మామా అయ్యోరామ
08.00 పోవే..పోరా
09.00 పటాస్
09.30 మైఖేల్ మదన్ కామరాజు
09.45 ది బ్రేక్ కన్సల్టెంట్
10.00 ఆనంద్‌బ్రహ్మ
10.15 డీజే
10.30 తారక్ మామా అయ్యోరామ రిపీట్
11.00 పటాస్ రిపీట్
11.30 ఎక్స్‌ప్రెస్ రాజా రిపీట్

ఈటీవీ లైఫ్

★ మానస (ఉ.6:00, సా. 6.00, రా. 11.00)
★ డా. ఈటీవీ (ఉ. 6:30, 11:00, మ. 3:30, రా. 7:30)
★ యోగమంత్ర (ఉ.7:00, సా.5:30, రా. 11:30)
★ గెట్‌సెట్‌ఫిట్ (ఉ. 7:30, సా. 5:00, రా. 10:30)
★ అమృతం (ఉ.8:00, మ.12:30, రా. 8:00)
★ హెల్తీ & టేస్టీ – (ఉ.8:30, మ.01:00, రా. 8:30)
★ ఆరోగ్యమస్తు (ఉ.09:00, 10:30, మ.3:00, రా.09:00)
★ జీవనరేఖ హెల్త్ కేర్ - (ఉ.09:30, మ.2:00, సా.04:00, రా. 7:00)
★ బాడీ మైండ్ & సోల్ - సుఖజీవనం (ఉ.10:00, మ.2:30, రా. 9:30).
★ విహారి (మ.12:00, సా. 6:30, రా. 10:00)
★ హెల్తీ డయాబెటిక్ (మ.1:30)

ఈటీవీ సినిమా

ఉదయం: 6-00: మధురిమలు, 7-00: సన్‌రైజ్ సినిమా: దొంగల దొపిడి (కృష్ణ, దీప), 10-00: మార్నింగ్ షో: అమ్మో బొమ్మ (రాజేంద్ర ప్రసాద్, ఉమా శంకరి), మధ్యాహ్నం: 1-00: మాటీ: పంజాగొడుకు (బాలకృష్ణ, ఆమని), సాయంత్రం: 4-00: ఈవినింగ్ షో: దేవా ది గ్రేట్ (సత్యరాజ్, భానుప్రియ), రాత్రి: 7-00: ఫస్ట్ షో: పంతాలు - పట్టింపులు (శోభన్‌బాబు, వాణిశ్రీ), 10-00: క్రియేటివ్ డైరెక్టర్ కృష్ణవంశీతో ముచ్చటిస్తున్నాం...

ఈటీవీ అభిరుచి

ఉ.6.00: బ్రేక్ ఫాస్ట్ షో - ఎగ్ ఇడ్లీ శాండ్విచ్ & హార్స్ గ్రామ్ సలాడ్, ఉ.8.00, రా.9:00: బ్రేక్ ఫాస్ట్ షో - ఓట్స్ అండ్ వెజిటబుల్ బాత్ & ఓట్స్ లీఫీ అండ్ ఆలూ పరోటా, ఉ.10.00: పిండివంటలు, ప్రసాదాలు - చల్ల ఉండలు & స్వీట్ పనియారం, ఉ.11.00, రా.10.45: గోరుముద్దలు - మంగుళూర్ బన్స్, ఉ.11.15, రా.8:30: డైట్ మెనూ - పాలక్ రాజ్మా కర్రీ, ఉ.11.30, రా.8:00: గాయత్రీ గోల్డ్ "బాబాయ్ హోటల్" - సగ్గుబియ్యం పెరుగు వడలు & టమోట రోటి పచ్చడి, మ.12.00: బెస్ట్ ఆఫ్ ఇండియా (గోవన్ - హిందూ క్యూసైన్) - గోవన్ కోకోనట్ కేక్, మ.12.15, రా.10:15: మమ్మీస్ కిచెన్ - పాలకాయలు, మ.12.30, రా.8.45: "కౌ అండ్ కౌ" సూపర్ చెఫ్ - పొట్లకాయ వడ కర్రీ, మ.12.45: సూప్స్ & స్టార్టర్స్ - ఆచారి రోస్టెడ్ చికెన్, మ.1.00, రా.7.00: వావ్ ఏమి రుచి (స్విఫ్టర్స్ స్పెషల్) - ఆహారే ఆహా ఆవ్వు & బోహేమనియన్ డ్రెస్సింగ్, మ.1.30, రా.10.00: చటపట్ (అత్తమ్మ రుచుల స్పెషల్) - శెనగలు బిళ్ళల కర్రీ, మ.1.45, రా.7.30: పెరటి రుచులు, మ.2.15, రా.10.30: డిజైనర్ డిష్ - తెరియాకి చికెన్, మ.2.30: చోటా షెఫ్ - ఎగ్ పకోడీ, సా.5.15: స్నాక్స్ - టమాటో పాస్తా.

ఈటీవీ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 మంటారావం, 06-30 ప్రార్థనా సమయం, 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360°, 08-30 యువ, 09-00 మంటారావం, 09-30 సుఖీభవ (రిపీట్), 10-00 మంటారావం, 10-30 ఈటీవీ టాకీస్ (రిపీట్), 11-00 మంటారావం,11-30 ఐదీ సంగతి, మధ్యాహ్నం: 12-00 మంటారావం, 12-30 ప్రత్యేక వాణిజ్య కార్యక్రమం, 01-00 ఈటీవీ 360°, 02-00 సఖి, 02-30 మంటారావం, 02-35 సఖి, 03-00 మంటారావం, 03-30 సుఖీభవ: కదుపులో సునామీ... సాయంత్రం: 04-00 మంటారావం, 04-30 తీర్థయాత్ర: శ్రీ షిర్డీసాయిబాబా మందిరం సుజాతానగర్, విశాఖపట్నం, 05-00 మంటారావం, 05-30 అంతర్యామి, 06-00 మంటారావం, 06-30 జై కిసాన్, రాత్రి: 07-00 మంటారావం,07-30 ఐదీ సంగతి, 08-00 ఈటీవీ 360°, 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 మంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 మంటారావం,11-30 ఐదీ సంగతి (రిపీట్)

ఈటీవీ తెలంగాణ కార్యక్రమాలు

ఉదయం: 05-30 తమసోమా జ్యోతిర్గమయ, 06-00 మంటారావం, 06-30 యువ (రిపీట్), 07-00 అంతర్యామి, 07-30 ఈటీవీ 360°, 08-30 యువ, 09-00 మంటారావం, 09-30 ఈటీవీ టాకీస్, 10-00 మంటారావం, 10-30 సుఖీభవ (రిపీట్), 11-00 మంటారావం, 11-30 ఐదీసంగతి, మధ్యాహ్నం: 12-00 మంటారావం, 12-30 కమర్షియల్ స్లాట్, 01-00 ఈటీవీ 360°, 02-00 సఖి, 02-30 మంటారావం, 02-35 సఖి, 03-00 మంటారావం, 03-30 తీర్థయాత్ర: శ్రీ సాయిబాబా మందిరం, దేశ్‌ముఖ్, రంగారెడ్డి జిల్లా, సాయంత్రం: 04-00 మంటారావం, 04-30 సుఖీభవ: కదుపులో సునామీ... 05-00 మంటారావం, 05-30 అంతర్యామి (రిపీట్), 06-00 మంటారావం, 06-30 జైకిసాన్, రాత్రి: 07-00 మంటారావం, 07-30 ఐదీ సంగతి, 08-00 ఈటీవీ 360° 09-00 ప్రతిధ్వని, 09-30 యువ, 10-00 మంటారావం, 10-30 ఈటీవీ టాకీస్, 11-00 మంటారావం, 11-30 ఐదీ సంగతి (రిపీట్).

ఏ ఛానల్లో ఏముంది.. 17-08-2017

TTD — ఉదయం: 05-30 సుప్రభాత వైభవం, 06-30 శుభోదయం + నిత్య పూజలివిగో, 07-00 విష్ణుసహస్ర నామ స్తోత్రం, 07-30 శ్రీవారి సేవలు (తిరుప్పావడసేవ), 08-00 శతమానంభవతి, 08-30 పూజకు వేళాయె - దత్తాత్రేయుడు, 09-00 ఆధ్యాత్మిక విశేషాలు, 09-30 భక్తిగీత మాలిక, 10-00 ఆధ్యాత్మిక విశేషాలు - కన్నడ, 10-30 లైవ్ పద్మావతి అమ్మవారి కల్యాణం - తిరుచానూరు, 11-30 ప్రత్యేక వార్తలు - ఆముక్త మాల్యద, మధ్యాహ్నం: 12-00 లైవ్ కల్యాణోత్సవం, 01-00 ఆధ్యాత్మిక విశేషాలు, 01-30 విష్ణు సహస్ర నామామృతం, లైవ్‌డోలోత్సవం, 02-00 లైవ్ ఆర్జిత బ్రహ్మోత్సవం, 02-30 లైవ్ వసంతోత్సవం, 03-00 అన్నమయ్య పాటకు పట్టాభిషేకం (రిపీట్), సాయంత్రం: 04-30 అష్టలక్ష్మి అనుగ్రహం శ్రీ మానిరాజు కిరణ్, 05-00 లైవ్ ఎస్.డి.సేవ + ప్రత్యేక వార్తలు, అళ్వార్ శ్రీసూక్తి, 06-00 లైవ్ నాదనీరాజనం - తిరుమల, రాత్రి: 07-30 లైవ్ పుంటానాదం + శ్రీనివాసగద్యం + లక్ష్మీ నృసింహ కరావలంబస్తోత్రం, 08-00 నేను - నాస్వామి, 08-30 మహాలక్ష్మి వైభవం - చాగంటి, 09-00 ఆలయదర్శనం - మహారాష్ట్ర, 09-30 దేవీ సప్తశతి - సామవేదం, 10-00 ఆధ్యాత్మిక విశేషాలు, 10-30 మహాభారతం - అనుశాసనిక పర్వం..

భక్తి TV — ఉదయం: 06-00 సాయిహారతి, 06-30 సద్గురు స్తోత్రం, 7-00 అర్చన, 7-30 శ్రావణలక్ష్మి నమోస్తుతే, 08-00 పుణ్యక్షేత్రం, 08-30 లక్ష్మీ వైభవం, 09-00 సంపూర్ణ రామాయణం, 11-00 ధర్మసందేహాలు, సాయంత్రం: 04-30 పుణ్యక్షేత్రం, 05-00 శ్రావణలక్ష్మి నమోస్తుతే, 05-30 సాయిగీతామృతం, 06-00 సద్గురుస్తోత్రం, రాత్రి: 07-00 భక్తివిశేషాలు, 07-30 అమ్మతులశం, 08-00 పరిహారం, 08-30 రామాయణ తరంగిణి, 09-00 లక్ష్మీ కటాక్షం, 09-30 లక్ష్మీ వైభవం, 10-00 ధర్మసందేహాలు, 10-30 భక్తివిశేషాలు.

జీ తెలుగు — ఉదయం: 07-30 శుభమస్తు, 08-00 సినిమా: రెడీ, 11-00 కామెడీ ఖిలాడీలు (రిపీట్), మధ్యాహ్నం: 12-00 గోల్డ్ రష్, 01-00 బతుకు జట్కాబండి, 02-00 గృహప్రవేశం, 02-30 నా కోడలు బంగారం, 03-00 సూర్యవంశం (రిపీట్), 03-30 వారెవా, సాయంత్రం: 04-00 కామెడీ ఖిలాడీలు, 05-00 జెక్స్‌పాన్స్ ముకుంద మురారి, 05-30 కుంకుమభాగ్య, 06-00 పక్కింటి అమ్మాయి, 06-30 రామా సీతా, రాత్రి: 07-00 అమెరికా అమ్మాయి, 07-30 ముద్ద మందారం, 08-00 దట్ ఈజ్ మహాలక్ష్మి, 08-30 పున్నాగ, 09-00 కల్యాణ వైభోగం, 09-30 ముత్యాల ముగ్గు, 10-00 సూర్యవంశం, 10-30 ఇన్‌స్పెక్టర్ కిరణ్, 11-00 సినిమా: తులసి.

maa — ఉదయం: 06-30 సిల్వర్‌స్క్రీన్, 07-00 మహాభారతం, 08-00 దిన ఫలం - రాశి ఫలాలు, 08-30 పన్‌టైమ్, 09-00 సినిమా: నమో వెంకటేశ, మధ్యాహ్నం: 12-00 కోడలా కోడలా కొడుకు పెళ్ళామా, 12-30 చిన్నారి పెళ్లికూతురు, 01-00 సంసారం ఒక చదరంగం, 02-00 కుంకుమపువ్వు, 02-30 బిగ్ బాస్ రిపీట్, 04-00 సినిమా: ఊహలు గుసగుసలాడే, సాయంత్రం: 05-30 ఒకే జానకి, 06-00 ఉయ్యాలా జంపాలా, 06-30 చిన్నారి పెళ్లికూతురు, రాత్రి: 07-00 లక్ష్మీ కల్యాణం, 07-30 అష్టాచమ్మా, 08-00 కోయిలమ్మ, 08-30 కుంకుమ పువ్వు, 09-00 మల్లీశ్వరి, 09-30 బిగ్ బాస్, 10-30 బిగ్ బాస్ రిపీట్.

GEMINI — ఉదయం: 06-00 టెలీ షాపింగ్, 07-00 సకలసిద్ధి, 07-30 అనుగ్రహం, 08-00 శ్రీ ఆంజనేయం రిపీట్, 08-30 నాటు వైద్యం, 09-00 సినిమా: ముగ్గురు మొనగాళ్ళు, మధ్యాహ్నం: 12-00 నువ్వు నాకు నచ్చావ్ (రిపీట్), 12-30 చక్రవాకం, 01-00 నందిని (రిపీట్), 01-30 మంగమ్మ గారి మనవలు, 02-00 ఆమ్మ నేను ఓ అమ్మాయి, 02-30 నాగిని 2 (రిపీట్), 03-00 సినిమా: పండంటికి, సాయంత్రం: 06-00 ప్రతిఘటన, 06-30 శ్రీ ఆంజనేయం, రాత్రి: 07-00 నాతిచరామి, 07-30 నాగిని-2, 08-00 నువ్వు నాకు నచ్చావ్, 08-30 శశిరేఖా పరిణయం, 09-00 నందిని, 09-30 అగ్నిపూలు,10-00 సినిమా: శౌర్యం.

పాడి పశువులకు కాల్షియం ప్రాధాన్యం

పాడి పశువులకు అవసరమయ్యే స్థూల ధాతువులలో కాల్షియం ముఖ్యమైనది. పశువు శరీరంలో ఉండే కాల్షియంలో 99 శాతం ఎముకలు, దంతాల నిర్మాణంలో ఉంటుంది. పశువుల శరీరంలో కాల్షియం తగ్గితే నీరసించిపోవడం, ఆకలి మందగించడం లాంటి లక్షణాలు కనిపిస్తాయని పొదిలి పశుసంవర్ధకశాఖ సహాయ సంచాలకులు డాక్టర్ కె.బేబీరాణి తెలిపారు.

కాల్షియం పశువు పాల ఉత్పత్తికి, కండరాల సంకోచ, వ్యాకోచాలకు, ఎంజైములు, హార్మోన్లు సక్రమంగా పనిచేయడంలోను, నరాలను ఉత్తేజపరచడంలోను, దెబ్బల నుండి స్రవించే రక్తం గడ్డకట్టడంలోను సహకరిస్తుంది. సాధారణంగా పాడి పశువులకు రోజుకు సుమారు 120 -150 గ్రా. కాల్షియం అందించాల్సి ఉంటుంది.


పాల జ్వరంతో నీరసించిన ఆవు

పచ్చిక బయళ్లలో మేసే, వరిగడ్డి తినే పశువులకు సరిపడా కాల్షియం అందదు. కాయ జాతి పశుగ్రాసాలైన పిల్లి పెసర, అలసంద, జనుము, లూసర్న్ వంటి గ్రాసాలను కనీసం 5-10 కిలోలు మేపినప్పుడు కాల్షియం తోపాటు ఇతర ధాతువులు కూడా అందుతాయి. పశువుల ఆహారంలో కాల్షియం, భాస్వరం ధాతువుల నిష్పత్తి 2:1 ఉంటే అవి సక్రమంగా వినియోగించబడతాయి. పశువుల రక్తంలో, లీటరుకు 80-120 మి.గ్రా. కాల్షియం ఉంటుంది. రక్తంలో ఉండవలసిన ఈ కాల్షియం మోతాదును భాస్వరం ధాతువుతో పాటు ఇతర అంశాలు కూడా ప్రభావితం చేస్తాయి. కాల్షియం ధాతువు లోపం వలన పశువులలో వివిధ రకాలైన రుగ్మతలు కనిపిస్తాయి. అధిక పాల ఉత్పత్తి గల పశువుల్లో కాల్షియం లోపిస్తే పాలజ్వరం వచ్చే ప్రమాదం ఉంది. పశువు నీరసించి ఉంటుంది. ఒక్కోసారి కోమాలోకి వెళ్లి పశువు చనిపోయే ప్రమాదం ఉంది. కాల్షియం తగ్గితే పశువులకు ఇంట్రావీనస్ కాల్షియం ఇంజక్షన్లు ఇవ్వాలి. దాణాలో ఖనిజ లవణ మిశ్రమం రోజుకు 50-75 గ్రాములు కలిపి ఇవ్వాలి. – న్యూస్‌టుడే, పొదిలి

కనకాంబరానికి పురుగుల బెడద

తూర్పు, పశ్చిమగోదావరి, శ్రీకాకుళం, తదితర జిల్లాల్లో పూలసాగు ఎక్కువ. కనకాంబరంలో పురుగుల బెడద ఎక్కువని ఉద్యాన అధికారి ఎం.బబిత తెలిపారు. నివారణకు చేపట్టాల్సిన చర్యలను సూచించారు.

నులి పురుగులు: ఇవి మొక్కల వేర్లకు రంధ్రాలు చేసి బుడిపెలను కలుగజేస్తాయి. దీని వల్ల వేర్లు నీటిని, పోషకాలను కావాల్సిన మేర మొక్కకు అందించలేవు. అందువల్ల ఆకులు ముడుచుకుని ఊదా రంగుకు మారుతాయి. మొక్కలు గిడసబారతాయి. పూల పరిమాణం తగ్గుతుంది. నులి పురుగులు చేసిన రంధ్రాల గుండా శిలీంద్రాలు వేర్లలోకి చేరి ఎండుతెగులు సోకే అవకాశం ఉంది. మొక్కలు ఎండిపోతాయి.

నివారణ చర్యగా నులిపురుగులున్న పొలంలో కనకాంబరం పూలసాగు చేపట్టే ముందు, సూర్యరశ్మీకరణ చేయాలి. నాటేముందు ఎకరాకు 200 కిలోల వేపపిండి వేసుకోవాలి. నాలుగు కిలోల ఫోరేట్ లేదా 10 కిలోల కార్బోఫ్యూరాన్ గుళికలు ఇసుకతో కలిపి చల్లాలి. నులిపురుగులు సోకిన మొక్కల్ని పెరికి నాశనం చేయాలి. బంతి పూలతో పంటమార్పిడి చేస్తే నేలలో నులిపురుగుల సంఖ్య తగ్గుతుంది.



పిండినల్లి: లేత కొమ్మలు, ఆకులు, పూమొగ్గలపై తెల్లని పొర కప్పినట్లుగా ఉండే పురుగులు గుంపులుగా చేరి రసం పీల్చడంతో ఆకులు పసుపురంగుకు మారి మొక్కలు గిడసబారతాయి. ఇవి విసర్జించే తియ్యని పదార్థంపై నల్లని బూజు పెరుగుతుంది. దీని వల్ల ఆకుల్లో కిరణజన్య సంయోగక్రియ జరగక మొక్కల పెరుగుదల తగ్గుతుంది. నివారణకు లీటరు నీటికి 2.5 మి.లీ. క్లోరిపైరిఫాస్ కలిపిన ద్రావణాన్ని రెండుసార్లు 15 రోజుల వ్యవధితో పిచికారి చేయాలి.

ఎండు తెగులు: ఈ తెగులు సోకిన నారు నాటడం లేదా సాగుచేసిన పొలంలో శిలీంద్రాలు ఉండటం వల్ల ఈ తెగులు వ్యాప్తి చెందుతుంది. ఈ శిలీంద్రానికి నులిపురుగులు తోడైనప్పుడు మొక్కలు తొందరగా ఎండిపోతాయి. ఆకులు ముందుగా కిందికి వాలుతాయి. తరువాత పసుపు రంగుకు మారి కొమ్మల చివర్లు కిందికి వంగుతాయి. మొదట వేర్ల చివర్ల వద్ద తర్వాత నేల మట్టం వద్ద కాండం కుళ్లిపోతుంది. దీన్ని కాండంకుళ్లు అంటారు. లీటరు నీటికి 3 గ్రాములు కాంటాఫ్ కలిపిన ద్రావణాన్ని మొక్క మొదలు చుట్టూ భూమి తడిచేలా పోసి ఎండు తెగులును నివారించవచ్చు.

– న్యూస్‌టుడే, ఆత్రేయపురం (తూర్పుగోదావరిజిల్లా)



టీఎస్‌పీఎస్‌సీ

తెలంగాణ స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ నిరుద్యోగులకు తీపి కబురు ప్రకటించింది. మొత్తం 2345 ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్ విడుదల చేసింది. వివిధ శాఖల్లో జనరల్ రిక్రూట్‌మెంట్ కింద ఈ పోస్టులను భర్తీ చేయనున్నారు. ఖాళీలు, అర్హతలు, ఎంపిక విధానం మొదలైన వివరాలు..

ఫారెస్ట్ బీట్ ఆఫీసర్

మొత్తం ఖాళీలు: 1857

వయసు: 18 నుంచి 31 ఏళ్ల మధ్య ఉండాలి.

వేతన శ్రేణి: రూ.16,400 - 49,870

అర్హత: ఇంటర్ లేదా తత్సమాన అర్హత అవసరం.

★ ఎంపిక: రాతపరీక్ష, వాకింగ్ టెస్ట్, మెడికల్ టెస్ట్ ఆధారంగా.

★ పరీక్షా విధానం: ఆబ్జెక్టివ్ తరహాలో నిర్వహించే రాతపరీక్షలో పేపర్ - 1, పేపర్ - 2 అనే రెండు విభాగాలు ఉంటాయి.

పేపర్ – 1: జనరల్ నాలెడ్జ్‌కి సంబంధించిన 100 ప్రశ్నలు ఇస్తారు. వ్యవధి: 90 నిమిషాలు. మార్కులు: 100.

పేపర్ – 2: జనరల్ మ్యాథమెటిక్స్ నుంచి 100 ప్రశ్నలు ఇస్తారు. వ్యవధి: 90 నిమిషాలు. మార్కులు: 100.

★ దరఖాస్తు: 21 ఆగస్టు నుంచి ఆన్‌లైన్‌లో ప్రారంభం.

చివరి తేదీ: 12 సెప్టెంబరు

సివిల్ అసిస్టెంట్ సర్జన్ స్పెషలిస్టులు

★ మొత్తం ఖాళీలు: 205.

★ విభాగాల వారీగా ఖాళీలు: అబ్‌స్టెట్రిక్స్ అండ్ గైనకాలజీ - 41, పీడియాట్రిక్స్ - 27, అనెస్తీషియా - 39, ఆర్థోపెడిక్స్ - 5, ఈఎన్‌టీ - 20, డెర్మటాలజీ - 1, పాథాలజీ - 16, జనరల్ మెడిసిన్ - 34, సైకియాట్రిక్ - 3, రేడియాలజీ - 3, జనరల్ సర్జరీ - 16.

★ అర్హత: సంబంధిత విభాగంలో పీజీ డిగ్రీ/ డిప్లొమా లేదా తత్సమాన అర్హత అవసరం.

★ వయసు: 18 నుంచి 44 సంవత్సరాల మధ్య ఉండాలి.

★ వేతన శ్రేణి: రూ.40,270 - 93,270

★ ఎంపిక: రాతపరీక్ష, ఇంటర్వ్యూ ఆధారంగా.

★ పరీక్షా విధానం: పేపర్ - 1లో జనరల్ స్టడీస్, జనరల్ ఎబిలిటీస్ నుంచి 150 మార్కులకు 150 ప్రశ్నలు ఇస్తారు. వ్యవధి: రెండున్నర గంటలు.

✪ పేపర్ - 2లో సెక్షన్ - ఎ, సెక్షన్ - బి అనే రెండు విభాగాలు ఉంటాయి. సెక్షన్ - ఎలో బేసిక్ యూజీ సిలబస్ నుంచి 75 ప్రశ్నలు ఇస్తారు (అందరికీ కామన్). సెక్షన్ - బిలో సంబంధిత పీజీ డిప్లొమా/ పీజీ డిగ్రీ సిలబస్ నుంచి 75 ప్రశ్నలు ఇస్తారు. వ్యవధి: రెండున్నర గంటలు. మార్కులు: 300.

✪ ఇంటర్వ్యూ: 50 మార్కులకు నిర్వహిస్తారు.

★ దరఖాస్తు: 22 ఆగస్టు నుంచి ఆన్‌లైన్ దరఖాస్తులు అందుబాటులో ఉంటాయి.

చివరి తేదీ: 15 సెప్టెంబరు

ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్

★ మొత్తం ఖాళీలు: 90

★ అర్హత: అగ్రికల్చర్ ఒక సబ్జెక్టుగా ఏదైనా డిగ్రీ లేదా బోటనీ/ ఫారెస్ట్రీ/ హార్టికల్చర్/ జువాలజీ/ ఫిజిక్స్/ కెమిస్ట్రీ/ మ్యాథమెటిక్స్/ స్టాటిస్టిక్స్/ జియాలజీలో గ్రాడ్యుయేషన్ ఉత్తీర్ణులై ఉండాలి లేదా కెమికల్/ మెకానికల్/ సివిల్ ఇంజినీరింగ్‌లో డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి.

★ వయసు: 18 నుంచి 31 సంవత్సరాల మధ్య ఉండాలి.

★ వేతన శ్రేణి: రూ.21,230 - 63,010

ముఖ్యమైన తేదీలు

★ ఆచార్య నాగార్జున యూనివర్సిటీలో పోస్టులకు: *9* సెప్టెంబరు

★ ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ పోస్టులకు: *12* సెప్టెంబరు

★ వైద్య విధాన పరిషత్‌లో సివిల్ అసిస్టెంట్ సర్జన్ స్పెషలిస్ట్ పోస్టులు, లెక్చరర్ పోస్టులు, ఇన్సూరెన్స్ మెడికల్ సర్వీస్‌లో సివిల్ అసిస్టెంట్ సర్జన్స్ పోస్టులకు: *15* సెప్టెంబరు

ప్రతిభ

1857 ఫారెస్ట్ బీట్ ఆఫీసర్లు

★ ఎంపిక: రాతపరీక్ష, వాకింగ్ టెస్ట్, మెడికల్ టెస్ట్ ఆధారంగా.

★ పరీక్షా విధానం: ఆబ్జెక్టివ్ తరహాలో నిర్వహించే రాతపరీక్షలో పేపర్ - 1, పేపర్ - 2 అనే రెండు విభాగాలు ఉంటాయి.

పేపర్ – 1: జనరల్ నాలెడ్జ్‌కి సంబంధించి 100 మార్కులకు 100 ప్రశ్నలు ఇస్తారు. వ్యవధి: 90 నిమిషాలు.

పేపర్ – 2: జనరల్ మ్యాథమెటిక్స్ నుంచి 100 మార్కులకు 100 ప్రశ్నలు ఇస్తారు. వ్యవధి: 90 నిమిషాలు.

★ దరఖాస్తు: 21 ఆగస్టు నుంచి ఆన్‌లైన్ దరఖాస్తులు ప్రారంభమవుతాయి.

***చివరి తేదీ: 12* సెప్టెంబరు**

ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్

★ మొత్తం ఖాళీలు: 67.

★ అర్హత: అగ్రికల్చర్/ బోటనీ/ కెమిస్ట్రీ/ కంప్యూటర్ అప్లికేషన్స్ లేదా కంప్యూటర్ సైన్స్/ ఇంజినీరింగ్ (అగ్రికల్చర్/ కెమికల్/ సివిల్/ కంప్యూటర్/ ఎలక్ట్రికల్/ ఎలక్ట్రానిక్స్/ మెకానికల్)/ ఎన్విరాన్‌మెంటల్ సైన్స్/ ఫారెస్ట్రీ/ జియాలజీ/ హార్టికల్చర్/ మ్యాథమెటిక్స్/ ఫిజిక్స్/ స్టాటిస్టిక్స్/ వెటర్నరీ సైన్స్/ జువాలజీలో డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలి.

★ వయసు: 18 నుంచి 28 సంవత్సరాల మధ్య ఉండాలి.

★ వేతన శ్రేణి: రూ.31460 - 84970

★ ఎంపిక: రాతపరీక్ష, వాకింగ్ టెస్ట్, మెడికల్ టెస్ట్, ఇంటర్వ్యూ ఆధారంగా.

★ పరీక్షా విధానం: జనరల్ ఇంగ్లిష్ పేపర్ (100 ప్రశ్నలు ఇస్తారు. సమయం: 100 నిమిషాలు. మార్కులు: 100), మ్యాథమెటిక్స్ పేపర్ (ఎస్ఎస్‌సీ/ హయ్యర్ స్కూల్ స్టాండర్డ్ నుంచి 100 ప్రశ్నలు ఇస్తారు. సమయం: 100 నిమిషాలు. మార్కులు: 100)లో సాధించిన మార్కులను క్వాలిఫయింగ్ మార్కులుగా పరిగణిస్తారు. 150 మార్కులకు జనరల్ స్టడీస్ నుంచి 150 ప్రశ్నలు ఇస్తారు. వ్యవధి: రెండున్నర గంటలు. ఆప్షనల్ పేపర్‌లో (ఏదైనా ఒకటి మాత్రమే) 300 మార్కులకు 150 ప్రశ్నలు ఇస్తారు. వ్యవధి: రెండున్నర గంటలు. మరో 50 మార్కులకు ఇంటర్వ్యూ నిర్వహిస్తారు.

★ దరఖాస్తు: 21 ఆగస్టు నుంచి ఆన్‌లైన్ దరఖాస్తులు అందుబాటులో ఉంటాయి.

★ చివరి తేదీ: 12 సెప్టెంబరు

ట్యూటర్

★ మొత్తం ఖాళీలు: - 65

★ విభాగాల వారీగా ఖాళీలు: క్లినికల్ - 33. ఎంబీబీఎస్ లేదా తత్సమాన అర్హత అవసరం.

★ నాన్ - క్లినికల్ - 32. ఎంబీబీఎస్/ ఎంఎస్సీ ఉత్తీర్ణులై ఉండాలి.(మెడికల్ స్పెషాలిటీ విభాగాల్లో)

★ వయసు: 18 నుంచి 44 సంవత్సరాల మధ్య ఉండాలి.

ఉద్యోగాలు Jobs

★ ఎంపిక: రాతపరీక్ష, ఇంటర్వ్యూ ఆధారంగా.

★ పరీక్షా విధానం: ఆబ్జెక్టివ్ తరహాలో నిర్వహించే రాతపరీక్షలో పేపర్ - 1, పేపర్ - 2 అనే రెండు విభాగాలు ఉంటాయి.

★ పేపర్ - 1: జనరల్ స్టడీస్, ఎబిలిటీస్ నుంచి 150 మార్కులకు 150 ప్రశ్నలు ఇస్తారు. వ్యవధి: రెండున్నర గంటలు.

★ పేపర్ - 2: డిగ్రీ స్థాయిలో మెడికల్ సైన్స్, జనరల్ మెడిసిన్ నుంచి 300 మార్కులకు 150 ప్రశ్నలు ఇస్తారు. వ్యవధి: రెండున్నర గంటలు.

★ ఇంటర్వ్యూ: 50 మార్కులకు నిర్వహిస్తారు.

★ దరఖాస్తు: 22 ఆగస్టు నుంచి ఆన్‌లైన్‌లో.

★ చివరి తేదీ: 15 సెప్టెంబరు

ఇన్సూరెన్స్ మెడికల్ సర్వీస్‌లో సివిల్ అసిస్టెంట్ సర్జన్లు

★ మొత్తం ఖాళీలు: 43.

★ అర్హత: ఎంబీబీఎస్ లేదా తత్సమాన అర్హత అవసరం.

★ వయసు: 18 నుంచి 44 సంవత్సరాల మధ్య ఉండాలి.

★ వేతన శ్రేణి: రూ.40,270 - 93,780

★ ఎంపిక: రాతపరీక్ష, ఇంటర్వ్యూ ఆధారంగా.

★ పరీక్షా విధానం: ఆబ్జెక్టివ్ తరహాలో ప్రశ్నలు ఇస్తారు.

పేపర్ – 1: జనరల్ స్టడీస్, ఎబిలిటీస్ నుంచి 150 ప్రశ్నలు ఉంటాయి. సమయం: రెండున్నర గంటలు, మార్కులు 150.

పేపర్ – 2: డిగ్రీ స్థాయిలో మెడికల్ సైన్స్, జనరల్ మెడిసిన్ నుంచి 150 ప్రశ్నలు ఇస్తారు. మార్కులు: 300. వ్యవధి: రెండున్నర గంటలు.

★ ఇంటర్వ్యూ: 50 మార్కులకు నిర్వహిస్తారు.

★ దరఖాస్తు: 22 ఆగస్టు నుంచి ఆన్‌లైన్ దరఖాస్తులు అందుబాటులో ఉంటాయి.

***చివరి తేదీ: 15* సెప్టెంబరు**

డెంటల్ అసిస్టెంట్ సర్జన్లు

★ మొత్తం ఖాళీలు: 10.

★ అర్హత: బీడీఎస్ ఉత్తీర్ణులై ఉండాలి. తెలంగాణ స్టేట్ డెంటిస్ట్స్ రిజిస్ట్రేషన్ ట్రైబ్యునల్‌లో లేదా ఏపీ స్టేట్ డెంటల్ కౌన్సిల్‌లో పేరు నమోదు చేసుకుని ఉండాలి.

★ వయసు: 18 నుంచి 44 సంవత్సరాల మధ్య ఉండాలి.

★ వేతన శ్రేణి: రూ.40,270 - 93,270

★ ఎంపిక: రాతపరీక్ష, ఇంటర్వ్యూ ఆధారంగా.

★ పరీక్షా విధానం: ఆబ్జెక్టివ్ తరహాలో నిర్వహిస్తారు.

పేపర్ – 1: జనరల్ స్టడీస్, ఎబిలిటీస్ నుంచి 150 ప్రశ్నలు ఇస్తారు. వ్యవధి: రెండున్నర గంటలు. మార్కులు: 150.

పేపర్ – 2: డిగ్రీ స్థాయిలో డెంటల్ సర్జరీకి సంబంధించి 150 ప్రశ్నలు ఇస్తారు. వ్యవధి: రెండున్నర గంటలు. మార్కులు: 300.

★ ఇంటర్వ్యూ: 50 మార్కులకు ఉంటుంది.

★ దరఖాస్తు: 22 ఆగస్టు నుంచి ఆన్‌లైన్ దరఖాస్తులు అందుబాటులో ఉంటాయి.

★ చివరి తేదీ: 15 సెప్టెంబరు

లెక్చరర్లు

★ మొత్తం ఖాళీలు: 6

★ విభాగాలు: రేడియోలాజికల్ ఫిజిక్స్, ఫిజిస్ట్

★ అర్హత: ప్రథమశ్రేణి మార్కులతో ఫిజిక్స్/ న్యూక్లియర్ ఫిజిక్స్‌లో ఎంఎస్సీ ఉత్తీర్ణతతోపాటు బార్క్ నుంచి హాస్పిటల్ ఫిజిక్స్, రేడియోలాజికల్ ఫిజిక్స్‌లో పోస్ట్ గ్రాడ్యుయేట్ ట్రెయినింగ్ కోర్సు ఉత్తీర్ణులై ఉండాలి.

★ వయసు: 18 నుంచి 44 సంవత్సరాల మధ్య ఉండాలి.

★ వేతన శ్రేణి: రూ. 37,100 - 91,450

★ ఎంపిక: రాతపరీక్ష, ఇంటర్వ్యూ ఆధారంగా.

★ పరీక్షా విధానం: ఆబ్జెక్టివ్ తరహాలో ప్రశ్నలు ఇస్తారు.

పేపర్ – 1: జనరల్ స్టడీస్, ఎబిలిటీస్ నుంచి 150 మార్కులకు 150 ప్రశ్నలు ఇస్తారు. వ్యవధి: రెండున్నర గంటలు.

పేపర్ – 2: పోస్ట్ ఎంఎస్సీ డిప్లొమా స్థాయిలో రేడియోలాజికల్ ఫిజిక్స్/ మెడికల్ ఫిజిక్స్‌కు సంబంధించి 300 మార్కులకు 150 ప్రశ్నలు ఇస్తారు. వ్యవధి: రెండున్నర గంటలు.

★ ఇంటర్వ్యూ: 50 మార్కులకు ఉంటుంది.

★ చివరి తేదీ: 15 సెప్టెంబరు

ఇన్సూరెన్స్ మెడికల్ సర్వీస్‌లో అసిస్టెంట్ ఫిజియోథెరపిస్ట్

★ ఖాళీలు: 2

★ అర్హత: ఫిజియోథెరపీలో డిప్లొమా ఉత్తీర్ణులై ఉండాలి.

★ వయసు: 18 నుంచి 44 సంవత్సరాల మధ్య ఉండాలి.

★ వేతన శ్రేణి: రూ.17,890 - 53,950

★ ఎంపిక: రాతపరీక్ష ఆధారంగా.

★ పరీక్షా విధానం: మొత్తం 300 మార్కులకు పరీక్ష నిర్వహిస్తారు. ప్రశ్నలు ఆబ్జెక్టివ్ తరహాలో ఉంటాయి.

పేపర్ 1: జనరల్ స్టడీస్, జనరల్ ఎబిలిటీస్ నుంచి 150 ప్రశ్నలు ఇస్తారు. మార్కులు 150. సమయం: రెండున్నర గంటలు.

పేపర్ 2: ఫిజియోథెరపీ (డిప్లొమా స్థాయిలో) నుంచి 150 ప్రశ్నలు ఇస్తారు. వ్యవధి: రెండున్నర గంటలు. మార్కులు 150.

★ దరఖాస్తు: 22 ఆగస్టు నుంచి ఆన్‌లైన్ దరఖాస్తులు అందుబాటులో ఉంటాయి.

***చివరి తేదీ: 15* సెప్టెంబరు**

వెబ్‌సైట్: www.tspsc.gov.in

ఆచార్య నాగార్జున యూనివర్సిటీ

గుంటూరులోని ఆచార్య నాగార్జున యూనివర్సిటీ ప్రొఫెసర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

✪ ఖాళీలు: హిస్టరీ, ఆర్కియాలజీ - 1.

✪ తెలుగు, ఓరియంటల్ లాంగ్వేజెస్ - 1.

✪ కామర్స్, బిజినెస్ మేనేజ్‌మెంట్ - 1.

✪ సోషియాలజీ, సోషల్ వర్క్ - 1.

✪ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఛైర్ - 1.

✪ జువాలజీ - 1.

✪ బోటనీ, మైక్రోబయాలజీ - 1.

✪ మ్యాథమెటిక్స్ - 1.

✪ కాలేజ్ డెవలప్‌మెంట్ కౌన్సిల్ - డీన్ - 1.

✪ దరఖాస్తు: వెబ్‌సైట్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు.

✪ పూర్తిచేసిన దరఖాస్తుతోపాటు 'రిజిస్ట్రార్, ఆచార్య నాగార్జున యూనివర్సిటీ, నాగార్జున నగర్ - 522510, గుంటూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్' పేరిట ఎస్‌బీఐలో తీసిన రూ.2 వేల డీడీ జతచేసి పంపాలి.

చివరి తేదీ: 9 సెప్టెంబరు

వెబ్‌సైట్: www.anu.ac.in

బి.ఆర్.అంబేద్కర్ యూనివర్సిటీ

శ్రీకాకుళంలోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ యూనివర్సిటీ ఆర్ట్స్, సైన్స్ విభాగాల్లో ప్రొఫెసర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

✪ వివరాలు: ఆర్ట్స్: ప్రొఫెసర్ (లా - 1, సోషల్ వర్క్ - 1)

✪ సైన్స్: ప్రొఫెసర్ (బయోటెక్నాలజీ - 1, మ్యాథమెటిక్స్ - 1, ఆర్గానిక్ కెమిస్ట్రీ - 1).

✪ దరఖాస్తు: వెబ్‌సైట్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు.

✪ రిజిస్ట్రేషన్ ఫీజు: రూ.2000

చివరి తేదీ: *29 ఆగస్టు*

✪ **వెబ్‌సైట్: www.brau.edu.in**

ఐఐఎం, విశాఖపట్నం

విశాఖపట్నంలోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ నాన్‌టీచింగ్ పోస్టులు భర్తీ చేయనుంది.

✪ ఖాళీలు: అకౌంటెంట్ -1, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ (జనరల్ అడ్మినిస్ట్రేషన్) - 1, జూనియర్ ఇంజినీర్ -1, సీనియర్ లైబ్రరీ అండ్ ఇన్ఫో అసిస్టెంట్ - 1, స్టోర్ అండ్ పర్చేజ్ ఆఫీసర్ - 1.

వెబ్‌సైట్: www.iimv.ac.in

IBPS - RRBs Recruitment


No. of Questions: 80 | Maximum Marks: 80 | Time: 45 Mts.

ప్రతిభ

IBPS Officers Prelims Model Paper - 2017

(నిన్నటి తరువాయి)

(37 – 39):




37. I. ✔ II. ✔
Both I and II follows.

38. I. ✔ II. ✕
Only I follows.

39. I. ✕ II. ✕
Neither I nor II follows.

40.



I. ✕ II. ✔
Only II follows.

41. 8×20 men $= 8 \times 32$ women
$\Rightarrow$ 5 men = 8 women
5 men + 8 women = 16 women
$M_1D_1 = M_2 D_2$
$\Rightarrow 8 \times 32 = 16 \times D_2$
$\Rightarrow D_2 = \frac{8 \times 32}{16} = 16$ days

42. Side of the square
$= \sqrt{1024} = 32$ cm.
$\therefore$ Length of rectangle
$= 2 \times 32 = 64$ cm.
Breadth of rectangle = 32 – 12 = 20 cm.
$\therefore$ Required ratio = 64 : 20 = 16 : 5

43. $x + x + 2 + x + 4 + x + 6 + x + 8 = 220$
$\Rightarrow 5x + 20 = 220 \Rightarrow x = 40$
Second lowest number of different set
$= 2 \times 40 - 37 = 43$
$\therefore$ Required sum
$= 42 + 43 + 44 + 45 + 46 = 220$

44. Bus fare = Rs. 420
Train fare $= 2 \times 420 \times \frac{3}{4}$ = Rs. 630
$\therefore$ Required total fare
$=$ Rs. $(2 \times 420 + 4 \times 630)$ = Rs. (840 + 2520)
= Rs. 3360

45. Speed of tractor $= \frac{360}{12} = 30$ kmph
Speed of jeep $= 30 \times \frac{250}{100} = 75$ kmph
$\therefore$ Speed of car $= \frac{3}{5} \times 75 = 45$ kmph
$\therefore$ Average speed of car and jeep together
$= \left(\frac{75 + 45}{2}\right)$ kmph = 60 kmph

46. Gita's average earnings
$= \frac{140 + 200 + 420 + 400}{4} = \frac{1160}{4}$ = Rs. 290

47. Amount earned by Rahul and Naveen
= 180 + 260 + 340 + 160 = Rs. 940

48. Naveen's total earnings on Wednesday
= 420 + 120 = Rs. 540

49. Required difference = 240 – 200 = Rs. 40

50. Required ratio = 360 : 120 : 160
= 9 : 3 : 4

51. It is obvious from the table.

52. Percentage increase in 2006
$= \frac{-12.5 - 5.3}{5.3} \times 100 = 136$

53. Required difference
$= (14.5 - 6.6) \times 1000$ = Rs. 7900

54. Total monthly rent at Virar over the years
$= (1.1 + 2.1 + 1.8 + 3.6 + 5.5 + 7.8) \times 1000$
= Rs. 21900
$\therefore$ Required percentage $= \frac{9800}{21900} \times 100 = 45$

55. It is obvious from the table.

56. I. $5x^2 - 18x + 9 = 0$
$\Rightarrow 5x^2 - 15x - 3x + 9 = 0$
$\Rightarrow 5x(x - 3) - 3(x - 3) = 0$
$\Rightarrow (x - 3)(5x - 3) = 0$
$\therefore x = 3$ or $\frac{3}{5}$

II. $20y^2 - 13y + 2 = 0$
$\Rightarrow 20y^2 - 8y - 5y + 2 = 0$
$\Rightarrow 4y(5y - 2) - 1(5y - 2) = 0$
$\Rightarrow (4y - 1)(5y - 2) = 0$
$\therefore y = \frac{1}{4}$ or $\frac{2}{5}$
Clearly, $x > y$

57. I. $x^3 = 878 + 453 = 1331$
$\therefore x = \sqrt[3]{1331} = 11$
II. $y^2 = 82 + 39 = 121$
$\therefore y = \sqrt{121} = \pm 11$
$\therefore x \geq y$

58. I. $\frac{3}{\sqrt{x}} + \frac{4}{\sqrt{x}} = \sqrt{x}$
$\Rightarrow 3 + 4 = x \Rightarrow x = 7$
II. $y^3 - \frac{(7)^{7/2}}{\sqrt{y}} = 0$
$\Rightarrow y^{7/2} = 7^{7/2} \Rightarrow y = 7$
$\therefore x = y$

59. I. $9x - 4x = 54.55 + 15.45$
$\Rightarrow 5x = 70 \Rightarrow x = 14$
II. $\sqrt{y + 155} = 7 + 6 = 13$
$\Rightarrow y + 155 = 169$
$\Rightarrow y = 169 - 155 = 14$
$\therefore x = y$

60. I. $x^2 + 11x + 30 = 0$
$\Rightarrow x^2 + 6x + 5x + 30 = 0$
$\Rightarrow x(x + 6) + 5(x + 6) = 0$
$\Rightarrow (x + 5)(x + 6) = 0$
$\therefore x = -5$ or -6
II. $y^2 + 7y + 12 = 0$
$\Rightarrow y^2 + 4y + 3y + 12 = 0$
$\Rightarrow y(y + 4) + 3(y + 4) = 0$
$\Rightarrow (y + 3)(y + 4) = 0$
$\therefore y = -3$ or -4
Clearly, $x < y$

61. The pattern of the number series is :
$7 \times 2 + 6 = 20$; $20 \times 2 + 6 = 46$
$46 \times 2 + 6 = 98$
$98 \times 2 + 6 = 202$
$202 \times 2 + 6 = 404 + 6 = \boxed{410}$

Send your feedback to
pratibhadesk@eenadu.net

62. The pattern of the number series is :
$210 - 1^3 = 209$
$209 + 2^2 = 213$
$213 - 3^3 = 186$
$186 + 4^2 = 202$
$202 - 5^3 = 202 - 125 = \boxed{77}$

63. (5) The pattern of the number series is :
27 + 11 = 38
38 + 33 = 71
71 + 55 = 126
126 + 77 = 203
$203 + 99 = \boxed{302}$

64. (3) The pattern of the number series is :
$435 - 9 \times 9 = 354$
$354 - 9 \times 8 = 282$
$282 - 9 \times 7 = 219$
$219 - 9 \times 6 = 165$
$165 - 9 \times 5 = \boxed{120}$

65. (3) The pattern of the number series is :
$4 + 14^2 = 4 + 196 = 200$
$200 + 13^2 = 200 + 169 = 369$
$369 + 12^2 = 369 + 144 = 513$
$513 + 11^2 = 513 + 121 = 634$
$634 + 10^2 = 634 + 100 = \boxed{734}$

Calculations (66 – 70):
$\therefore$ 25% = 75
$\therefore$ 100% $= \frac{75}{25} \times 100 = 300$
$\therefore$ Total females = 300
Computer Science $\Rightarrow \frac{300 \times 35}{100} = 105$
Civil Engineering $\Rightarrow \frac{300 \times 5}{100} = 15$
Electrical Engineering $\Rightarrow \frac{300 \times 20}{100} = 60$
Mechanical Engineering $\Rightarrow \frac{300 \times 15}{100} = 45$
Bio-technology = 75
Total males = 700 – 300 = 400
Computer Science $\Rightarrow \frac{400 \times 30}{100} = 120$
Civil Engineering $\Rightarrow \frac{400 \times 15}{100} = 60$
Electrical Engineering $\Rightarrow \frac{400 \times 18}{100} = 72$
Mechanical Engineering $\Rightarrow \frac{400 \times 12}{100} = 48$
Bio-technology $= 400 \times \frac{25}{100} = 100$

66. Required percent $= \left(\frac{100 - 75}{75}\right) \times 100$
$= \frac{100}{3} = 33\frac{1}{3}\%$

67. Required ratio = 120 : 105 = 8 : 7

68. Required difference
= 72 + 48 – 60 – 45 = 15

69. Civil Engineering + Computer Science :
Total students = 105 + 15 + 120 + 60 = 300
Male students = 180
$\therefore$ Required percent $= \frac{180}{300} \times 100 = 60$

70. Required average
$= \frac{45 + 75 + 48 + 100}{2} = \frac{268}{2} = 134$

71. ? = 466 + 765 – 212 = 1019
$\therefore$ Required answer = 1020

72. $? = \frac{150 \times 150}{100} + 150$
= 225 + 150 = 375

73. $? = \frac{300 \times 750}{1000} - 1400$
= 2250 – 1400 = 850

74. ? = 51 – 34 + 21 = 38
$\therefore$ Required answer = 40

75. $? = \frac{900}{30} \times \frac{90}{300} \times \frac{600}{50} = 108$
$\therefore$ Required answer = 110

76. C.P. of wrist watch
$= \frac{100}{100 - \text{loss}\%} \times$ S.P.
= Rs. $\left(\frac{100}{75} \times 2400\right)$ = Rs. 3200
$\therefore$ Required S.P. of wrist watch =
Rs. $\left(\frac{125}{100} \times 3200\right)$
= Rs. 4000

77. Fifth number
$= 5 \times 56 - 4 \times 54 = 280 - 216 = 64$

78. Let the number be x.
$\therefore x + \frac{7}{9} \times \frac{35}{100} \times 900 = 325$
$\Rightarrow x + 245 = 325$
$\Rightarrow x = 325 - 245 = 80$

79. x + 4x + 5x + 60 = 360"
$\Rightarrow 10x = 300° \Rightarrow x = 30$
$\therefore$ Required difference = 5x – x
$= 4x = 4 \times 30 = 120"$

80. On dividing 1740 by 88,
the remainder = 68
$\therefore$ Required number = 68.

This model paper was prepared by subject experts of RACE Institute, Hyderabad

ఉద్యోగాలు

ఎలక్ట్రానిక్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్


హైదరాబాద్‌లోని ఎలక్ట్రానిక్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ (ఈసీఐఎల్) కింది పోస్టులను భర్తీ చేయనుంది.

- ఖాళీలు: ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (న్యూక్లియర్) - 1.
- జనరల్ మేనేజర్ (ఆర్ అండ్ డీ) - 1.
- డిప్యూటీ జనరల్ మేనేజర్ (కంపెనీ సెక్రటరీ) - 1.
- పర్చేజ్ మేనేజర్ - 3.
- ఈసీఐఎల్ స్పెషల్ రిక్రూట్‌మెంట్ డ్రైవ్ ద్వారా కింది పోస్టులను కూడా భర్తీ చేయనుంది. వీటిని బధిరులకు కేటాయించారు.
- సీనియర్ అకౌంట్స్ ఆఫీసర్ - 1
- అకౌంట్స్ ఆఫీసర్ - 2. పర్సనల్ ఆఫీసర్ - 2.
- ఎంపిక: ఇంటర్వ్యూ ఆధారంగా.
- దరఖాస్తు: ఆన్‌లైన్‌లో.
- చివరి తేదీ: 31 ఆగస్టు

వెబ్‌సైట్: careers.ecil.co.in

హాయ్! బుజ్జీ!!

కొండల్లో ఇల్లంట.. ప్రపంచంలో మిన్నంట!!



ప్రపంచంలో ఎత్తయిన ఆకాశహర్మ్యం ఏదంటే... బుర్జ్‌ఖలీఫా అని ఠక్కున చెప్పేస్తాం. మరి ప్రపంచంలో ఎత్తయిన ఇల్లేదంటే చెప్పగలరా? తెలియకపోతే ఇది చదివేయాల్సిందే.

- మనం పది పదిహేను అంతస్తులుండే అపార్ట్‌మెంట్లు బోలెడు చూస్తుంటాం. అందులో చాలా కుటుంబాలు నివాసముంటాయి. అయితే ప్రపంచంలో ఒకే కుటుంబం ఉండే ఎత్తయిన ఇల్లొకటుంది. పేరు 'ఫాల్కన్ నెస్ట్'.
- అమెరికాలో ఆరిజోనా రాష్ట్రం ఉంది. అక్కడన్నీ చాలామటుకు రాతి కొండలు. అలాంటి చోటుందీ ఇల్లు.
- ఇది 6,200 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఉంది. 10 అంతస్తుల్లో ఉన్న దీని ఎత్తు 124 అడుగులు. అంటే ఓ పన్నెండు అంతస్తుల అపార్ట్‌మెంట్ అంత.
- ఈ ఇంట్లోంచి 360 డిగ్రీల్లో చూట్టూ ఏ ప్రదేశమైనా చక్కగా కనిపిస్తుంది. ఇంకా చెప్పాలంటే ఆరిజోనా పక్క రాష్ట్రం కాలిఫోర్నియాలోని పర్వతాలు సైతం ఈ ఇంట్లోకి కనిపిస్తాయి. దీని నిర్మాణమే ఆ రకంగా చేశారన్నమాట.
- ఇంత పెద్ద ఇంట్లో బోలెడన్ని పడకగదులు ఉంటాయనుకుంటారేమో. దీంట్లో ఉన్నది మూడు పడకగదులు, నాలుగు బాత్రూమ్‌లే. మిగిలిన స్థలమంతా బయటి ప్రకృతి అందాలు ఎక్కడికక్కడ కనిపించేలా అద్దాలతో ఉంటుంది.
- ఇల్లు వేసవిలో చల్లగా, శీతకాలంలో వెచ్చగా ఉండేలా ప్రత్యేక విద్యుత్ వ్యవస్థ ఉంది.
- దీని యజమాని ఎంతో ఇష్టంతో 1994లో దీన్నిలా కట్టించుకున్నారు. ఆయన భార్య చనిపోవడంతో ఇప్పుడు దీన్ని అమ్మకానికి పెట్టారు. ప్రపంచంలోనే ఎత్తయిన ఇల్లు అమ్మకానికి వచ్చిందంటూ ఇది ఇప్పుడు మళ్లీ వార్తల్లోకొచ్చింది.



మన జీవిత లక్ష్యం ఆనందం కాదు, దానికి తగిన అర్హత సంపాదించు కోవడం

– ఎమర్సన్

పదసంపద!

రోజుకు రెండు పదాలు చదివితే పదసంపద మీదే!

- push = తోయు
- మకరం = మొసలి

కథ



ధ్రువ ప్రాంత ఎలుగుబంట్లు వాసన చూడటంలో మహా దిట్టలు. ఆహారం మంచులో దాగి ఉన్నా అది 20 మైళ్ల దూరం నుంచే పసిగట్టేస్తాయి.

నోటు పాట్లు!

ఒక అరటి పండ్లు అమ్మే వాడి డబ్బుల డబ్బాలోకొచ్చి పడిందో పది రూపా యల కాగితం. సరికొత్తగా మెరిసిపోతోంది. అయితే దాని ముఖంలో విచారం పరుచుకుని ఉంది.

ఆ డబ్బాలో ఉన్న మిగతా డబ్బు కాగితాలు, నాణేలు మొదట ఈ కొత్త నేస్తాన్ని కుతూహలంగా చూశాయి. దాని దిగులు ముఖం చూసి ఏమైందని అడిగాయి.

"ఊహ తెలిసినప్పటి నుంచి ఒక ఇనుప పెట్టెలో ఊపి రాడక బతికాను. ఈ రోజు ఒక షావుకారు దయవల్ల బయట పడ్డాను. ఊపిరి పీల్చుకోబోయానో లేదో అతగాడు నన్ను ఒక బిచ్చగత్తె జోలెలో పడేశాడు. ఆమె దగ్గరున్న సొట్టలు పడిన సత్తు గిన్నెలోకి చేరుకున్నాను. అలాంటి చోట బతకాలంటే ఎంత కంపరమనిపించిందో. ఇంతలో ఆమె అరటిపండ్లు కొనడంతో మళ్లీ ఈ పెట్టెలో కొచ్చి పడ్డాను. మళ్లీ చీకటి, ఇరుకు, ఉక్కపోత. ఇక్కడి నుంచి ఎవడి చెమట జేబులోకి వెళ్తానో, వాడు నన్ను ఎవరి పరం చేస్తాడో, ఇలా ఎన్ని చేతులు మారాలో తలుచుకుంటేనే గాబరాగా ఉంది". అని వాపోయింది.

పక్క డబ్బులన్నీ దీని వాలకానికి నిరుత్సాహ పడ్డాయి. ఇక దాని జోలికి పోకుండా తమలో తాము కబుర్లాడుకోసాగాయి.

ఇంతలో ఆ పెట్టెలోకి చేరింది మరో పది కాగితం. చాలా ముడతలు పడి మురికిగా, చిరగడానికి సిద్ధంగా ఉన్నట్లుంది. అయితే దాని ముఖం కళకళలాడుతోంది. వచ్చిన కాసేపటికే అన్ని రకాల డబ్బులనూ నవ్విస్తూ వాటికి మంచి నేస్తమయిపోయింది.

ఈ కొత్త కాగితాన్ని కూడా పలకరించింది. కానీ అది నవ్వలేదు సరికదా! మరింత ముఖం ముడుచుకుని 'మాసిపోయిన నీ వాలకం చూస్తుంటే కొన్నాళ్లకి నా గతీ ఇంతేనేమో అని ఏడుపొస్తోంది' అంది దీనంగా.


నవ్వుతూ వింటున్న పాత నోటుని నీకథేమిటంది ఆగలేక.

'మొదట నేనూ కొన్నాళ్లపాటు ఇనపపెట్టెలో ఊపిరాడకుండానే ఉన్నాను. కానీ ఒక కుటుంబానికి భద్రతనిస్తున్నాననే ఆనందంతో బాధ అనిపించలేదు. ఈ రోజు ఒక చెప్పులు కుట్టే మనిషి చేతికి వచ్చాను. ఇందాక అతను తన వణుకుతున్న చేతులతో చెమటతో తడిచిన జేబులోంచి నన్ను తీసి ఇచ్చి అరటిపళ్లు కొని ఒకటి ఆత్రంగా తిన్నాడు. అతని ఆకలి తీర్చగలిగాననే ఆనందం ఎంత బాగుందో! ఎందరివో చెమట, మురికి అంటుకుని ఇలా అయిపోయాను. నా జీవితంలో ఎన్ని మలుపులో! ఎన్ని మజిలీలో! అయినా నాకు అడుగడుగునా ఆనందమే'. చెబుతున్న పాత నోటును ఒక చెయ్యి పైకి లాగింది.

'మరెవరి అవసరమో తీర్చే అవకాశం మళ్లీ వచ్చింది నాకు. టాటా' అని వీడ్కోలు పలుకుతూ వెళ్లిపోయింది పాత నోటు.

అసలైన ఆనందం తారసపడిన పరిస్థితుల్ని బట్టి కాదు, అలవరుచుకున్న వైఖరిని బట్టి ఉంటుందని తెలుసుకుంది కొత్తనోటు. దాని మనసు కలత తీరి తేటపడింది.

- గుడిపూడి రాధికారాణి



నవ్వుల జల్లులు!



టీచర్: హోం వర్కులో ఎవరైనా తప్పులు చేస్తే వాళ్లకు రేపు గట్టిగా దెబ్బలు పడతాయి...

చింటు: అయితే రేపు మా అన్నను తప్పకుండా తీసుకొస్తాను టీచర్!

- జీవీయస్ ప్రియంవద, అరసవెల్లి



భార్య: ఏవండీ నేనీరోజు గారెలు చేశాను...

భర్త: అయితే పళ్ల డాక్టరు అపాయింట్‌మెంట్ తీసుకొస్తాను..

భార్య: ఎందుకండీ?

భర్త: అవి తిన్నా, తినకపోయినా తర్వాత ఏం జరుగుతుందో నాకు తెలుసు కాబట్టి!

- అంజి, చౌడేపల్లి

జతపరచండి!

ఇక్కడ సినిమా పేర్లు అసంపూర్ణంగా ఉన్నాయి. పక్కనున్న పదాల్లో ఏది సరిపోతుందో కనిపెట్టి జత చేయగలరా?


1. స్వామి	ఎ. కోరి
2. ఇట్లు	బి. వేడుక చూద్దాం
3. రారండోయ్	సి. రారా
4. నిన్ను	డి. శ్రావణి సుబ్రమణ్యం

చిలిపి ప్రశ్న

రాత్రిళ్లు కూడా పగలు కనిపించేదెప్పుడు?

- ఎ. వెంకట అమ్మిరాజు, పేరూరు

దారేది?



గబగబా అనండి

నత్త నడక చిరుత ఉరక

- ఎం.సాయిచేతన్, హైదరాబాద్

ఎవరు నేను?

నేను ఏడక్షరాల ఆంగ్ల పదాన్ని. నాలో 1,3,6,7 అక్షరాలు కలిపితే పద్యం అని అర్థం, 2,3,5,6– పాత్ర, 7,3,4– గుంపు అని అర్థం. ఇంతకీ నేనెవరిని?

1	2	3	4	5	6	7

ఏది భిన్నం?

a



b



c



జవాబులు: చిలిపి ప్రశ్న: కలగన్నప్పుడు! ఏది భిన్నం: C జతపరచండి: 1.సి 2.డి 3.బి 4.ఎ ఎవరు నేను: Problem

పరిసరాలు శుభ్రంగా ఉంచుదాం

పలాస,న్యూస్‌టుడే : పరిసరాలను స్వచ్ఛంగా ఉంచేందుకు ప్రతీఒక్కరూ సహకారం అందించాలని డివిజనల్ రవాణా అధికారి జి.శ్రీనివాసరావు అన్నారు. బుధవారం పలాసలో అదనపు డివిజనల్ రైల్వే మేనేజర్ ఆదేశాల మేరకు స్వచ్ఛభారత్ ప్రభాత్‌ప్రహార్ అవగాహన ర్యాలీ చేశారు. మన పరిసరాలు మనవి అనే భావన ప్రతీ ఒక్కరిలోనూ కలగాలన్నారు. పరిసరాలను శుభ్రంగా ఉంచుతామని ఉద్యోగులు, అధికారులు ప్రతిజ్ఞ చేశారు. ఈసందర్భంగా రైలు నిలయం, రైల్వేకాలనీ, వెంకటేశ్వరకాలనీల మీదుగా అవగాహన ర్యాలీ చేశారు. స్టేషన్ మేనేజర్ ఎల్.కె.బెహరా, లోకోఇన్‌స్పెక్టర్ కె.కిరణ్‌కుమార్, ఐఓడబ్ల్యూయూ కిషోర్‌కుమార్, ఆర్.పి.ఎఫ్.ఓసీ దిలీప్‌కుమార్, పి.డబ్ల్యూయూ లక్ష్మణరావు, రామారావు, ఎస్‌ఎస్‌ఈ సిగ్నల్ కుష్వా, క్రూ కంట్రోలర్ ఎం.వి.రావు, వివిధ విభాగాలకు చెందిన ఉద్యోగులు పాల్గొన్నారు.



పలాస రైలు నిలయం నుంచి ర్యాలీగా వెళుతున్న రైల్వే ఉద్యోగులు, అధికారులు

స్వచ్ఛ రైల్వేస్టేషన్‌గా మారుస్తాం

ఆమదాలవలస గ్రామీణం, న్యూస్‌టుడే: శ్రీకాకుళం రైల్వే నిలయాన్ని స్వచ్ఛ రైల్వే నియంగా మార్చేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని శ్రీకాకుళం రోడ్డు రైల్వే నిలయం ఏఈఎన్ గురునాధరావు అన్నారు. బుధవారం రైల్వేస్టేషన్ మేనేజర్ బి.చంద్రశేఖరరాజు ఆధ్వర్యంలో ఆమదాలవలస శ్రీకాకుళం రైలు నిలయంలో వివిధ శాఖల రైల్వే అధికారులు, సిబ్బంది స్వచ్ఛభారత్‌పై ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైల్వే శాఖ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఈ నెల 16 నుంచి 30వ తేదీ వరకు ప్రత్యేక స్వచ్ఛభారత్ పక్షోత్సవ కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. శ్రీకాకుళం రైలు నిలయాన్ని దేశంలోనే ఆదర్శంగా తీర్చిదిద్దాలనే ఉద్దేశంతో ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. రైల్వే స్టేషన్ పరిసర ప్రాంతాల్లో ఎటువంటి చెత్తాచెదారం వేయకుండా ప్రయాణికులకు అవగాహన కల్పించాలని అన్నారు. ప్రతి ఒక్కరూ స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నిర్వహించాలని రైల్వే కాలనీలో, పరిసర ప్రాంతాల్లో ర్యాలీ నిర్వహించారు. ఎవరి ఇంటి ముందు చెత్త లేకుండా పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రైల్వే అధికారులు సీసీఐ ప్రసాదరావు, వై.వి.రమణరావు, కె.వి.రావు, రత్నకుమార్, ఆలీ, సత్యమూర్తిలతో పాటు రైల్వే అధికారులు, సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



ఆమదాలవలసలోని రైలు నిలయాన్ని స్వచ్ఛ రైల్వేస్టేషన్‌గా మారుస్తామని ప్రతిజ్ఞ చేస్తున్న రైల్వే అధికారులు, సిబ్బంది



బస్సుతాళాలు అందిస్తున్న కేవీఆర్ గ్రూప్ అధినేత కొత్త వెంకటరావు, రత్నకుమారి దంపతులు, చిత్రంలో కేవీఆర్ కుటుంబ సభ్యులు

బదిరుల పాఠశాలకు బస్సు వితరణ

రాజాం, న్యూస్‌టుడే: స్థానిక సారథి రోడ్డులోని మూగ, చెవిటి, మానసిక వికలాంగుల పాఠశాలకు కేవీఆర్ గ్రూప్ అధినేత కొత్తా వెంకటరావు విద్యార్థుల కోసం బస్సును వితరణగా అందించారు. బుధవారం పాఠశాలలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో కొత్తా వెంకటరావు, కొత్తా రత్నకుమారి దంపతులు బస్సు తాళాలను పాఠశాల కరస్పాండెంట్ నాగభూషణరావుకు అందించారు. రోజు రోజుకు ట్రాఫిక్ పెరిగిపోతున్న నేపథ్యంలో విద్యార్థులకు అత్యంత అవసరమన్న ఉద్దేశంతో బస్సును సమకూర్చినట్లు కేవీఆర్ వెల్లడించారు. బస్సును సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈసందర్భంగా విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఇందులో శ్రవంతి, మెట్ట ఆదిష్, ఉమ్మిడి భరత్, రెడ్‌క్రాస్ సంస్థ రాజాం శాఖ అధ్యక్షుడు కొత్తా సాయిప్రశాంత్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

జిల్లా బధిర సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

శ్రీకాకుళం నగరం, న్యూస్‌టుడే: జిల్లా బధిర సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక బుధవారం స్థానిక ఎన్జీవో హోంలో జరిగింది. సంఘ అధ్యక్షునిగా భీమ స్వరాజ్, ప్రధాన కార్యదర్శిగా విద్యాసాగర్, ఉప అధ్యక్షులుగా కె.శ్రీనివాసరావు, జి.శ్రీనివాసరావు, కె.మహేశ్వరి, ఆర్.సంతోష్‌కుమార్, కోశాధికారిగా ఆర్.గిరిబాబు, సంయుక్త కార్యదర్శిగా జి.శేషగిరితో పాటు కార్యవర్గ సభ్యులుగా ఎం.రాజేశ్‌కుమార్, వై.సురేశ్, ఆర్.మల్లేశ్వరరావు, టి.ఉమామహేశ్వరరావు, జె.సంతోష్‌కుమార్, బి.సన్యాసినాయుడు, పి.సంతోష్, పి.పార్వతి, డి.కవితలు ఎన్నికయ్యారు.

నేడు ఫ్యాప్టో ఆధ్వర్యంలో ధర్నా

కలెక్టరేట్(శ్రీకాకుళం),న్యూస్‌టుడే: మున్సిపల్ ఉపాధ్యాయుల సమస్యలపై గురువారం ఫ్యాప్టో ఆధ్వర్యంలో మున్సిపల్ డైరెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహిస్తున్నట్లు ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సామల సింహాచలం బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. కార్పొరేట్ తరహా విద్యా విధానం పేరుతో ప్రయోగాలు చేస్తూ , ఎస్సీ, ఎస్టీ, బీసీ పేద వర్గాల విద్యార్థులకు నష్టం చేకూరుస్తున్నారని విమర్శించారు. రాష్ట్రంలో పూర్తిగా తెలుగు మాధ్యమాన్ని తొలగించి ఆంగ్ల మాధ్యమాన్ని ప్రవేశపెట్టడం ఎంత వరకు సమంజసమని పేర్కొన్నారు. ఆందోళనలో ఉపాధ్యాయులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

18 నుంచి ఆర్ట్ ఆఫ్ లివింగ్ సంస్థ ఆధ్వర్యంలో ఆనందోత్సవం

శ్రీకాకుళం సాంస్కృతికం, న్యూస్‌టుడే: దేశ వ్యాప్తంగా ఆర్ట్ ఆఫ్ లివింగ్ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఆనందోత్సవంలో భాగంగా నగరంలో రెండు కేంద్రాల్లో ఆనందోత్సవం నిర్వహించనున్నట్లు ఆ సంస్థ గురువులు వి.సుధారాణి, సందీప్‌లు ఓ ప్రకటనలో తెలిపారు. జీవితంలో ఉత్సాహంగా, ఉల్లాసంగా, ఆనందంగా ఉండే ఆనంద రహస్యాలను రవిశంకర్ గురూజీ తెలియజేస్తారని వారు పేర్కొన్నారు. దేశంలో 2,100 కేంద్రాల్లో ఒకేసారి లక్ష మందికి ఆనందోత్సవం కార్యక్రమం నిర్వహిస్తున్నారని తెలిపారు. శ్రీకాకుళం నగరంలో ఈ నెల 18 నుంచి 20వ తేదీ వరకు ఆనందోత్సవం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ నెల 18, 19 తేదీల్లో విశాఖ-బి కాలనీలోని కేంద్రంలో సాయంత్రం 5.30 గంటలకు జరుగుతుందని, ఈ నెల 20న ఉదయం 9 గంటల నుంచి రామలక్ష్మణ జంక్షన్‌లోని గ్రాండ్ హోటల్‌లో జరుగుతుందని వారు తెలిపారు. ఈ ఉత్సవంలో పాల్గొనదలచినవారు తమ పేర్లను నమోదు చేసుకోవాలని పేర్కొన్నారు.